ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
నిజామాబాద్ fb.com/vaartha
Published from Nizamabad, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
1-8-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 183 పేజీలు: 10+4 వెల: 6.50

రాష్ట్ర అభ్యున్నతికి పాటు పడతా: గవర్నర్ వర్మ 7లో
ఒలింపిక్స్‌లో భారత్ జోరు ఆటలో


బుధవారం రాజ్‌భవన్‌లో గవర్నర్‌గా ప్రమాణం అనంతరం జిష్ణుదేవ్ వర్మకి శుభాకాంక్షలు తెలుపుతున్న హైకోర్టు సిజె అలోక్ ఆరాధే. చిత్రంలో ముఖ్యమంత్రి రేవంత్


## బాధ్యతలు స్వీకరించిన కొత్త గవర్నర్ వర్మ

### ప్రమాణం చేయించిన హైకోర్టు సిజె అలోక్ అరాధే

### హాజరైన సిఎం రేవంత్, డి.సిఎం భట్టి, పలువురు మంత్రులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై31:** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం నాల్గోవ గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ బుధవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు రాజ్‌భవన్‌లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాధే కొత్త గవర్నర్‌తో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి,,కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి,శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కతో పాటు పలువురు రాష్ట్ర మంత్రులు, సిఎస్ శాంతికుమారి, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, విపక్ష నాయకులు హాజరయ్యారు. ఆ తర్వాత కొత్త గవర్నర్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఆ తర్వాత పోలీసుల నుంచి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గౌరవ వందనం స్వీకరించారు. 1957 ఆగస్టు 15న >>2

## వారిమాట వింటే బస్టాండే గతి



### వారు ఇక్కడ ముంచి అక్కడ తేలిండ్రు: సిఎం
### సీతక్క, కెటిఆర్ మధ్య రగిలిన 'ఫైర్'
### రేవంత్‌రెడ్డికి నాపై ఎందుకు కక్ష: గద్గద స్వరంతో సబిత
### సబిత ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారంటూ డి. సిఎం భట్టి ఆగ్రహం
### అక్కలు అంటూ సబిత, మరికొందరిపై సిఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలతో సభలో గందరగోళం
### సిఎం క్షమాపణ చెప్పాలని విపక్ష సభ్యుల డిమాండ్

**హైదరాబాద్, జులై 31,ప్రభాతవార్త:** "ఎంత సేపు మాట్లాడినా రామారావు మేం కలిసొస్తాం ప్రభుత్వానికి సహకరిస్తాం అని పదేపదే చెబుతారు.. ప్రతిపక్షనాయకుడు సభలకు రాడు వీళ్ళు కలిసొస్తారని చెబితే నమ్మెదెవరు నేను అందుకే వారికి ఒక సూచన చేస్తున్నా వెనుకాలవున్న అక్కలు ఇక్కడ ఉండి చెప్పిచెప్పి ఇక్కడ ముంచి అక్కడ తేలిండ్రు, ఆ అక్కల మాటల విన్నారంటే జూబ్లీ బస్టాండులో కూర్చోవాల్సి వస్తుంది" అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖలు ఉద్రిక్తత పెంచింది. బుధవారం నాటి సభలో ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకొని వచ్చి ముఖ్యమంత్రి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ గొడవకు దిగడంతో అధికార పక్షం ఎమ్మెల్యేలు కూడా ప్రతిపక్షాలకు దీటుగా వారి సీట్లలో నుంచి లేచి గొడవకు దిగడంతో గందరగోళం నెలకొంది. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్లీజ్ కూర్చొండి ప్లీజ్ కూర్చొండని వెల్‌లోకి రాకండి అంటూ ప్రతిపక్ష సభ్యులను అభ్యర్థిస్తూ విన్నపాలు చేశారు.శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ సభలో గందరగోళం సృష్ఠించి రేపు పేపర్లో పడాలని లేని అంశాన్ని సృష్టిస్తున్నారని అన్నారు.అధ్యక్షా ! ముఖ్యమంత్రి మాట్లాడుతున్న సందర్భంలో గౌరవ సభ్యుల పేర్లు ఎవ్వరివి తీసుకోలేదని మీ వెనుకాల వున్న కొంత మంది అని చెప్తే సభ బయట కూడా ఉన్నవారై ఉండొచ్చు, ఒక రాజకీయకి పార్టీ పరంగా చాల మంది వ్యక్తులు వుంటారు వారినందరని నమ్ముకోవద్దని ఒక సూచన ఒక సలహా ఇచ్చారు.వాళ్ళ పేరు ఎత్తలేదు ఎందుకు వాళ్ళను రెచ్చగొట్టి ఈరోజు మంచిగా నడుస్తున్న సభను చెడగొడుతున్నారు అని గొడవ సద్దుమణిగేందుకు శ్రీధర్‌బాబు ప్రయత్నించారు. అయినా సభలో ప్రతిపక్ష బిఆర్‌ఎస్ సభ్యులు పల్లరాజేశ్వర్‌రెడ్డి కె.వివేకానందగౌడ్ కౌశిక్‌రెడ్డి జగదీశ్‌రెడ్డి వెల్‌లోకి వెళ్ళి నిరసన తెలిపారు. సబితా ఇంద్రారెడ్డి స్పీకర్ వద్దకు వెళ్ళే ప్రయత్నం చేయగా మీకు మాట్లాడే అవకాశం ఇస్తానని స్పీకర్ ప్రసాద్ కుమార్ పదేపదే చెప్పారు. మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ "మొన్న మీరు గవర్నర్‌ను కలిసి కాంగ్రెస్‌పార్టీలోకి వచ్చిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాని చెప్పింద్రూ, ఎవరిద్వారా చెప్పించిండ్రు >>2

## హామీలపై మోసం చేస్తే సహించం

### సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించండి: కెటిఆర్

**హైదరాబాద్, జులై 31,ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం ఎన్‌ఆర్ఎహెచ్ పద్దు కింద ఎనిమిది వందల కోట్ల రూపాయలు విడుదల చేసింది మరికొని కేంద్ర ప్రభుత్వ గ్రాంట్లు కూడా వచ్చాయి వెంటనే సర్పంచ్‌లకు సంబంధించిన బిల్లులు చెల్లించండని సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు కోరారు.అసెంబ్లీలో ఆయనద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా మాట్లాడుతూ ఎల్‌ఆర్‌ఎస్ స్కీంకు 25లక్షల దరఖాస్తులు వచ్చాయని వాటని ఎన్నికలలో ఇచ్చిన హామి మేరకు ఉచితంగా క్రమ బద్ధీకరణచేయాలని కోరారు. ఈ ప్రభుత్వం వచ్చినతరువాత 383 మంది రైతులు ఆత్మహత్యచేసుకున్నారని ఆయన తెలిపారు. ఆత్మహత్య చేసుకున్నరైతులకు అదేవిధంగా ఆత్మహత్యచేసుకున్న 59మంది ఆటోడ్రైవర్లకు 15 మంది నేతకార్మికులకు ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. మూసి రివర్ ఫ్రంట్ లక్షా 50వేల కోట్లు అని వార్తలు వస్తున్నాయని దాని కింద ఎంత ఆయకట్టు వస్తది దాని వల్ల కలిగే కాస్ట్‌బెనిఫిట్ రేషియో ఎంతో వివరించాలని కెటిఆర్ కోరగా శ్రీధర్‌బాబు ఇంకా డిపిఆర్ చేయలేదన సమాధానం ఇచ్చారు. డిపిఆర్ చేయకపోతే కేంద్రం నుంచి మూసికి నిధులు రాలేదని ఎలా నిందిస్తారు కొందరు డిపిఆర్ అయిందని మరికొందరు కాలేదని విరుద్ద ప్రకటనలపై అని ఆయన తిరిగి ప్రశ్నించారు. మేం తయారించిన బతుకమ్మ చీరలు బాగాలేకపోతే మంచి నాణ్యతతో తయారించి ఇవ్వాలని కానీ మీరు ఉన్న స్కీమం తొలగించి నేత కార్మికుల పొట్టకొట్టవద్దని ఆయన >>2



## కొందరు ఎమ్మెల్యేల సభ్యత్వాలు రద్దు!

### సూచన ప్రాయంగా చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్
### బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు వచ్చి టీ తాగి వెళ్తే పార్టీలో చేరినట్టా?
### నన్ను కాంగ్రెస్‌లోకి ఆహ్వానించి సబిత బిఆర్‌ఎస్‌లోకి వెళ్లారు
### మీడియాతో సిఎం రేవంత్ చిట్‌చాట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై31:** కొందరు ఎమ్మెల్యేల శాసనసభ సభ్యత్వాలు రద్దు చేసే అవకాశం లేకపోలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,సంపత్‌కుమార్‌ల శాసనసభ సభ్యత్వాలు రద్దు చేయలేదా? అని ప్రశ్నించారు. గతంలో కొన్ని సంప్రదాయాలు నెలకొల్పారు.నన్ను ఏ రోజూ అసెంబ్లీలో కూర్చోనివ్వలేదు. గతంలో నన్ను ఒక సెషన్ మొత్తం సస్పెండ్ చేశారు. నా నియోజకవర్గ ప్రజలకు అన్యాయం జరుగుతుందని నేను హైకోర్టులో పిటీషన్ వేశాను, ఏదైనా సమయం,సందర్భాన్ని బట్టి ఉంటుందన్నారు.తెలంగాణ అసెంబ్లీ గురువారానికి వాయిదా పడిన తర్వాత రేవంత్‌రెడ్డి మీడియాతో ఇష్టాగోష్టిలో మాట్లాడారు. సభలో బహిష్కరణలు, సస్పెన్షన్లు,మార్షల్స్ అవసరం రావద్దని మా ఆలోచన, అలాంటి అవసరం సందర్భం వస్తే స్పీకర్ నిర్ణయం తీసుకుంటారన్నారు. గద్వాల ఎమ్మెల్యే తిరిగి బిఆర్‌ఎస్‌లో చేరారని మీడియా అడిగిన ప్రశ్నకు టీ తాగేందుకు కలుసుకోవటం, రాజకీయాలకు,పార్టీల్లో చేరటానికి సంబంధం లేదన్నారు. ఇటీవల 8,9 మంది బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు వచ్చి కలిసి టీ తాగి వెళ్లారు, అంత మాత్రాన మా పార్టీలో చేరినట్టా అని సిఎం బదులిచ్చారు. సభలో విపక్ష సభ్యులకే ఎక్కువ టైమ్ ఇచ్చినం. చాలా టైం ఇచ్చినా... అవకాశం ఇవ్వలేదని అంటున్నారు.అసెంబ్లీలో ఇంత సుదీర్ఘ చర్చలు ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నడూ జరగలేదన్నారు.. ఒక్కో రోజు 17 గంటల పాటు సభ జరిగిందన్నారు. బిఆర్‌ఎస్ లీడర్లు కెటిఆర్,హరీశ్‌రావు,జగదీష్‌రెడ్డి ముగ్గరే 6 గంటల సేపు మాట్లాడారు.నేను,మా డిప్యూటీ సిఎం భట్టి,అసెంబ్లీ వ్యవహారాల మంత్రి శ్రీదర్‌బాబు... ముగ్గురం కలిసి అంతసేపు మాట్లాడలేదన్నారు. గడిచిన పదేండ్లతో పోలిస్తే...అసెంబ్లీని మేము ప్రజాస్వామికంగా నడుపుతున్నామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా బడ్జెట్‌పై ఇంత చర్చ జరగలేదు. ప్రజాస్వామ్యబద్ధంగా సభ నడుస్తోందన్నారు. నేను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో,తెలంగాణలోనూ ఎమ్మెల్యేగా ఉన్నాను. కానీ ఇప్పుడు జరిగిన అసెంబ్లీ సమావేశాలు పూర్తి ప్రజాస్వామికంగా,బాధ్యతగా జరిగాయన్నారు. చర్చను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించినా మేము బాధ్యతగా వ్యవహరించామన్నారు.ఈసారి బడ్జెట్ సమావేశాలు తక్కువ రోజులేం జరగలేదని, బడ్జెట్‌పైనా పద్దులపైనా ద్రవ్య వినిమయ బిల్లుపైనా అందరికీ మాట్లాడే అవకాశం దొరికిందన్నారు. వీలైనంత చర్చ జరిగిందన్నారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ఉండే కేటాయింపులకు అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్ ఉంటుందన్నారు. కేంద్రం జూలై 23న బడ్జెట్ ప్రవేశపెట్టిందని, అందుకే 25న రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టాల్సి వచ్చిందన్నారు. జులై 31లోపు ద్రవ్య వినిమయ బిల్లు ఆమోదం పొందటం తప్పసరి,అందుకు తక్కువ రోజులు అనిపించిందన్నారు. కానీ ఒక్కో రోజు 17 గంటలు సభ జరిగిందని, ఆ లెక్కన రోజుకు 3 నుంచి 5 గంటలు సభనడిపిస్తే... వారం రోజులు సభ జరిగినట్లే... ఎన్ని రోజుల కంటే ఎంత సమయం చర్చ జరిగిందనేది ముఖ్యమన్నారు. 'మోసం అనే పదానికి పర్యాయపదం సబితా ఇంద్రారెడ్డి అని భట్టి >>2


ఢిల్లీలో బుధవారం ఓ కార్యాలయంలోకి చేరిన వరద

## ఢిల్లీలో రెడ్ అలర్ట్

### రాజధానిని ముంచేస్తున్న వర్షాలు

**న్యూఢిల్లీ,జులై 31:** దేశరాజధాని నగరంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వాతావరణశాఖ రెడ్ అలర్ట్ జారీచేసింది. బుధవారం సాయంత్రం కురిసిన వర్షాలకు పలుప్రాంతాలు జలమయం అయ్యాయి. సెంట్రల్ ఢిల్లీలోని ప్రగతి మైదాన్ అబ్జర్వేటరీలో కేవలం ఒక గంట వ్యవధిలోనే 112.5 మిల్లీమీటర్ల వర్షంపాతం నమోదయినట్లు అధికారులు వెల్లడించారు. పలుచోట్ల నడుములోతు నీరు నిలిచిపోయింది. దీనితో అనేక చోట్ల ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురయ్యాయి. ప్రతికూల వాతావరణపరిస్థితుల కారణంగా ఢిల్లీకి రావాల్సిన పలు విమానాల దారిమళ్లించినట్లు సమాచారం. రోడ్లపైకి మోకాల్లోతు నీళ్లు రావడంతోప్రయాణీకులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మరోవైపు రావూస్ అకాడమీలో ముగ్గురు సివిల్స్ విద్యార్థుల మృతికి నిరసనగా ఓల్డ్‌రాజేందర్‌నగర్‌లో సివిల్స్ అభ్యర్థులు వర్షంలోనూ ఆందోళన కొనసాగిస్తున్నారు. సివిల్స్ అభ్యర్థులుముగ్గురు మరణించిన >>2

## రుణమాఫీపై ఎన్నో అనుమానాలు

### 8 నెలలు గడిచినా అమలు కాని హామీలు

### వాయిదాల పేరుతో కాలయాపన: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్,నజులై 31 ప్రభాతవార్త:** రాష్ట్రంలోరైతు రుణమాఫీపై రైతుల్లో అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత శాసనసభ ఎన్నికల్లోసోనియాగాంధీ, ప్రియాంకగాంధీ, రేవంత్‌రెడ్డితో పాటు ఇతర కాంగ్రెస్ నాయకులు, రైతుల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతుల తీసుకున్న రూ.2లక్షల వరకు రుణాలన్నీ మాఫీ చేస్తామని హామి ఇచ్చారు. రైతులందరినీ ఏకం చేసి రైతు డిక్లరేషన్ పేరుతో తెలంగాణ రైతులను హామీలు గుప్పించారు. డిసెంబరు 9న సోనియమ్మ జన్మదినం సందర్భంగా రైతు రుణమాఫీ చేస్తామని నమ్మించి రైతుల్వెరూ బ్యాంకులకు అప్పులు కట్టవద్దని, ఒకవేళ అప్పులు కడితే మళ్లీ రుణాలు తీసుకోండని రేవంత్‌రెడ్డి రైతులకు వాగ్దానం చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడుస్తోందని, ఇంత వరకు రైతు రుణమాఫీని పూర్తిగా ఎందుకు అమలు చేయలేదన్నారు. ఏ రైతులకు, ఏ ప్రాతిపదికన రుణాలు మాఫీ చేయబోతున్నారో కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలోని అనేక గ్రామాల్లో అనేక మంత్రి రైతులు రుణమాఫీ జరగకపోవడంతో బ్యాంకుల్లో డిఫాల్టర్‌గా మారేలా, దిక్కుతోచని పరిస్థితిలో ఆందోళనలో మునిగారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ విషయంలో వాయిదాల పేరుతో కాలయాపన చేసిందన్నారు. కోట్లాది రూపాయలతో రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ పేరుతో ప్రకటనలు చేయిస్తోందన్నారు.

## ఎటు చూసినా రోదనలే.. బాధితుల వేదనలే

### 200 దాటిన వయనాడ్ మృతులు

### మరో 225 మంది ఆచూకీ గల్లంతు

### సహాయ చర్యల్లో కేంద్ర, రాష్ట్ర బృందాలు

### త్రివిధ దళాల సిబ్బంది కూడా రంగంలోకి



గుండె పగిలే గోడు.. బండల కింద... పగిలిన గూడు!

**వాయనాడు, జులై 31:** కొండచరియలు విరిగిపడిన వాయనాడు జిల్లాలోని మూడు ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఓపక్క మరికొన్ని రోజులపాటు భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ హెచ్చరికలు ఉన్నప్పటికీ ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, వాయుసే, ఆర్మీ, నావికాదళాలకు చెందిన సిబ్బంది రంగంలోకి దిగి సహాయక చర్యలను ముమ్మరంచేసారు. ఇప్పటివరకూ 200 మంది చనిపోయినట్లు ప్రభుత్వం అదికారికంగా ప్రకటించింది. మరో 225 మంది ఆచూకీ తెలియడంలేదని తేల్చింది. ఆర్మీ సిబ్బంది సహాయక చర్యల్లో ఇప్పటివరకూ వెయ్యిమందిని రక్షించి సురక్షిత స్థావరాలకు తరలించారని రాష్ట్రప్రభుత్వం >>2

కేరళను ముందే హెచ్చరించాం: అమిత్‌షా 5లో

## మహేష్ బ్యాంకుపై ఐడి దాడులు

### ఛైర్మన్, ఎండి, డైరెక్టర్ల ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు

### నిబంధనలకు విరుద్ధంగా రూ.300 కోట్ల రుణాలు మంజూరు.. భారీగా నిధుల గోల్‌మాల్




**హైదరాబాద్, జులై 31, ప్రభాతవార్త:** సహకార రంగంలోని బడా బ్యాంకుల్లో ఒకటిగా పేరున్న మహేష్ బ్యాంకు మరోసారి వివాదంలో చిక్కుకుంది. 2022 జనవ రి నెలలో సైబర్ నేరగాళ్లు ఈ బ్యాంకు సర్వర్‌లో చొరబడి ఏకంగా 12 కోట్ల రూపాయలను లూటీ చేయడం తెలిసిందే. ఈ ఘటనలో కొంతమేర మాత్రమే రికవరీ జరగగా 11 కోట్ల రూపాయలకు పైగా బ్యాంకు నష్ట పోయింది. ఈ నేరం జరగడానికి బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం కారణంగా పోలీసులు తేల్చారు. ఈ ఘటనకు సం బంధించి పలువురు సైబర్ నేరగాళ్లు పట్టుబడగా ఈ కేసు విచారణలో వుంది. కాగా తాజా అంశానికి వస్తే ఈ బ్యాంకులో నిబంధనలకు >>2



…బుధవారం రాజ్‌భవన్‌లో కొత్త గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు శుభాకాంక్షలు తెలుపుతున్న డిప్యూటీ సిఎం భట్టి. చిత్రంలో ముఖ్యమంత్రి రేవంత్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

# బాధ్యతలు స్వీకరించిన కొత్త గవర్నర్ వర్మ

>> జన్మించిన జిష్ణుదేవ్ వర్మ, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగానూ గతంలో సేవలందించారు. ఆయన త్రిపుర రాజ కుటుంబానికి చెందిన వ్యక్తి. 1990లో రామజన్మభూమి ఉద్యమ సమయంలో పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో పార్టీలో చేరారు. ఈ క్రమంలోనే 1993లో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కూడా నియమితులయ్యారు. బీజేపీ సీనియర్ నేతగా పార్టీలో పలు పదవుల్లో తనదైన పాత్ర పోషించారు. త్రిపురలో 25 ఏళ్ల సుదీర్ఘ సీపీఎం పాలనను కూల్చివేసిన బీజేపీ నేతృత్వంలోని మొదటి ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా 2018 నుంచి 2023 వరకు పనిచేశారు. ఆయనరచయిత కూడా 'ఫ్యూస్, రిఫ్యూస్ అండ్‌మైపోయెమ్స్' అనేపేరుతో పుస్తకాన్ని ప్రచురించారు.

## కొందరు ఎమ్మెల్యేల సభ్యత్వాలు రద్దు!

>> విక్రమార్క స్పష్టంగా సభలో చెప్పారు. 2018 ఎన్నికల్లో సునీత లక్ష్మారెడ్డికి మద్దతుగా ప్రచారానికి వెళ్తే నాపై రెండు కేసులు పెట్టారు. కొల్లాపూర్, నర్సాపూర్‌లో ఇప్పటికీ కేసులు ఉన్నాయి, బీఆర్ఎస్‌లోకి వెళ్లిన సునీత లక్ష్మారెడ్డి నాపై ఉన్న కేసులు కూడా తీయించలేదు. అక్క అధికార పార్టీలోకి వెళితే... వాళ్ల కోసం ప్రచారం చేసిన తమ్ముడి మీద కేసులు తియ్యాలా? వద్దా? మహిళా కమిషన్ పోస్టు తీసుకుని... తర్వాత ఎమ్మెల్యే అయిపోతే సరిపోతుందా? అని ప్రశ్నించారు. అక్కల మాటలు నమ్మి నేను మోసపోయాను అని కెటిఆర్‌కు చెప్పిన... సభలో నేను వాళ్ల పేర్లు ఎక్కడా ప్రస్తావించలేదు. సబిత ఇంద్రారెడ్డిని సొంత అక్కలా భావించా... నన్ను కాంగ్రెస్‌లోకి రమ్మని చెప్పిన సబిత అక్క నాకు అండగా ఉండాల్సింది పోయి పార్టీ మారింది, మల్కాజ్‌గిరి ఎంపీ టికెట్ తీసుకో నేను పనిచేస్తా అని చెప్పి... టికెట్ రాగానే సబిత బీఆర్ఎస్‌లోకి వెళ్లారు. నా ఎన్నికల బాధ్యత తీసుకుంటామని చెప్పిన అక్క... నేను నామినేషన్ వేసేటప్పటికీ వ్యతిరేక ప్రచారం మొదలు పెట్టారన్నారు. సభలో నేను మాట్లాడిన దాంట్లో ఏదైనా అన్‌పార్లమెంటరీ లేదు. నేను ఒక్క మాట కూడా అసత్యంగా మాట్లాడలేదు. సబితక్కకు కూడా మాట్లాడేందుకు అవకాశం ఇచ్చాం. అక్క వ్యక్తిగత విషయాలను జరిగినందుకే తర్వాత నేను మిగిలింది నేను పూర్తి చేసినా...అని చెప్పారు. సబితక్కకు అవమానం జరిగితే,అన్యాయం జరిగితే సబితక్క ఇంత ఆవేదన చెందితే కెసిఆర్,హరీశ్‌రావు ఎటు పోయారు. అసెంబ్లీకి ఎందుకు దుమ్మ కొట్టారు. సబిత ఇంద్రారెడ్డి ఆవేదన చూసైనా సభలోకి వచ్చి సబితక్కకు కెసిఆర్,హరీశ్‌రావు అండగా నిలవాలిగా కదా అన్నారు. తమ పార్టీ సభ్యులను పట్టించుకోకుండా కెసిఆర్ ఎందుకు పత్తాకు లేకుండా పోయారు? అని ప్రశ్నించారు. సభలో గందరగోళం చేసేందుకు కెటిఆర్ సభకు వస్తున్నారు. సభలో మాట్లాడేందుకు కెసిఆర్, హరీశ్‌రావు చాలు అనుకుంటే, కెసిఆర్‌ను ఎందుకు ఫ్లోర్ లీడర్‌గా ఎన్నుకున్నారు? మేం సరిపోతం అంటే ఫ్లోర్ లీడర్‌గా కెసిఆర్ ఎందుకు? ఫ్లోర్ లీడర్‌గా తొలిగించాలన్నారు. కెటిఆర్ ఉండొచ్చు కదా... అని పేర్కొన్నారు.

# వారిమాట వింటే బస్టాండే గతి!

>> -కాంగ్రెస్‌లో గెలిచి ఎంఎల్‌గా వుంటూ మరి టిఆర్ఎస్‌లో జాయిన్ అయినటు వంటి సోదరి సబిత ద్వారా ఇప్పించినారు. మా ముఖ్యమంత్రికి ఒకరిద్దరు అక్కలు 2018లో రాహుల్ దగ్గర అపాయింట్‌మెంట్ తీసుకున్నాక మేం మీతో వస్తాం తమ్ముడూ అని హామి ఇచ్చి తెల్లారితే ఢిల్లీకి పోయే సమయంలో చేయిచ్చి ఒకరిద్దరు మోసం చేశారు, టిఆర్ఎస్‌లో కలిసింద్రు. సబితమ్మ ఇప్పుడు ఎక్కడ ఉంది అంటూ ఆమె ప్రశ్నించారు. బిఆర్ఎస్ సభ్యులతో నిరసన తెలుపుతున్న కెటిఆర్ మీకు ఏం తెలియదు అంటూ సీతక్కనుద్దేశించి అనడంతో ఆమె స్పందిస్తూ " కెటిఆర్! నీకు, దురహంకారం ఎక్కువ బంద్‌చేసుకో" మీరు ఇరత పార్టీల సభ్యులను జాయిన్ చేసకుంటే గొప్ప మేం చేర్చుకొంటే తప్పా అంటూ నిలదీశారు. కాంగ్రెస్‌లో ఉండి ఎమ్మెల్యే, మంత్రి పదవి అనుభవించిన మీరు కాంగ్రెస్ విధివిధానాలను విమర్శిస్తూ తిడుతుంటే సబితమ్మ బల్లలు చరుస్తూన్నారు అని సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. మంచి కైనా చెడ్డకైనా బాధ్యతగా ఉండాలి అందుకే మేం ఎప్పుడు ఒక దానికి కట్టబడి ఉంటాం అని సీతక్క తెలిపారు.సీతక్క మాట్లాడుతున్నంత సేపు కూడా బిఆర్ఎస్ నేతలు వెల్‌వైపు దూసుకొచ్చి నిరసనలు చేశారు. గౌరవ ముఖ్యమంత్రి ఎవ్వరిని పేరుపెట్టి మాట్లాడలేదు సభా మర్యాదను కాపాడండి అంటూ పలుమార్లు స్పీకర్ విన్నపాలు చేస్తూనే సభ్యురాలు సబితకు మాట్లాడే అవకాశం ఇచ్చారు. "ముఖ్యమంత్రి ఏ పార్టీకి చెందినవాడు ఏ పార్టీలో చేరాడు సభనాయకుడిని అడగండి.. పార్టీల మార్పుపై తప్పకుండా సభలో చర్చపెడుదాం" అంటూ సబిత తన ప్రసంగం మొదలు పెట్టింది. కెసిఆర్ ఇంటిపై వాలిన కాకి తన ఇంటిపై వాలితే గన్నుతో కాల్చిపారేస్తా అంటూ గతంలో రేవంత్ రెడ్డి అని ఇప్పుడు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను పార్టీలోకి తీసుకొని ఎంజాయ్ చేస్తున్నాడని సబిత విమర్శించింది. రేవంత్‌రెడ్డిని కాంగ్రెస్‌లోకి ఆహ్వానించింది నేను కాదా ఆయన గుండెలమీద చేయివేసుకొని చెప్పాలే నీవు కాంగ్రెస్‌కు వస్తే మంచి భవిష్యత్ ఉంటదని నీవు ముఖ్యమంత్రి అవుతాని అక్కగా నా ఆశిస్సులు ఉంటాయని చెప్పలేదా ఎందుకు నాపై కక్షకట్టావు. ఆడబిడ్డలాంటిదాన్ని నన్ను ఎందుకు టార్గెట్ చేస్తున్నావ్, కాంగ్రెస్‌కు ఆశాకిరణం అవుతానవి ఇంటికి వచ్చి బతిమిలాడినాను. ఎలక్షన్‌లో కూడా రేవంత్ నా నియోజకవర్గం వచ్చి సబితక్కది పొద్దుగాళ్ళ ఒక మాట రాత్రి అంటూ ఎవరిని అవమాన పరిచావు ఎందుకు అవమాన పరిచావు ఎందుకు కక్షకట్టి తిడుతున్నావ్ అంటూ గద్గద కంఠంతో ఆమె ఆవేదన వ్యక్తీకరించారు. రేవంత్‌రెడ్డి వెంటనే లేచి ప్రజాజీవితంలో కొన్ని వ్యక్తిగ సంభాషణలు ఉంటాయి వాటిని సభలో చర్చకు సబితక్క పెట్టడంతో వాటిని ఇప్పుడు నేను కూడా బయటపెడుతున్నా నన్ను సబితక్క మోసం చేసింది. కాంగ్రెస్‌కు ఆశాకిరణం నువ్వని అన్నారు అంటూ చర్చమొదలు పెట్టగానే మళ్లీ పెద్ద ఎత్తున సిఎం మహిళా సభ్యులకు క్షమాపణలు చెప్పాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు గొడవ తీవ్ర స్థాయిలో చేయడం మొదలు పెట్టారు. శ్రీధర్‌బాబు కల్పించుకొని సభానాయకుడు మాట్లాడుతున్నప్పుడు సభ ఆర్డర్‌లో ఉండాలని పదేపదే విజ్ఞప్తిచేసినా కెటిఆర్, జగదీశ్‌రెడ్డి, పల్లరాజేశ్వేరావు, శ్రీనివాసయాదవ్, గంగులకమలాకర్ కౌశిక్‌రెడ్డి వెల్‌లోకి దూసుకొచ్చారు. రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ 2018లో కొడంగల్ నుంచి నేను ఓడిపోయాక సబిత ఇంటికి వచ్చి కాంగ్రెస్‌కు ఆహ్వానించారు అండగా ఉంటామని తెలిపి, మల్కాజ్‌గిరి లోక్‌సభ సభ్యుడిగా ప్రకటించిన రోజునే సబిత పార్టీ మారీ టిఆర్ఎస్‌లోకి చేరిందని పదవుల కోసం తమ్ముడికి మోసం చేసిందని దుయ్యబట్టారు. అందుకే కెటిఆర్‌కు చెప్పాను ఇది నిజమాకాదా గుండెమీద చేయివేసుకొని సబితక్క చెప్పమను. ఈరోజు వచ్చి మాకు నీతులు చెపుతుందా అని ఆయన నిలదీశారు. ముఖ్యమంత్రి కొత్త గవర్నర్‌ను రిసీవ్ చేసుకోవడానికి వెళ్ళుతున్నాని సభనుంచి వెళ్ళిపోగానే బిఆర్ఎస్ నేతలు ముఖ్యమంత్రి సభలోకి రావాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. డిప్యూటి ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ అధ్యక్షా సభను ఈ రకంగా కావాలని డిస్టర్బ చేయకండి ఇక్కడ ఏం అన్యాయం లేదు. ఇది కరెక్టు సాంప్రదాయం కాదు తొండిగా అల్లరి చేయడం తగదు. సబిత ఇంద్రారెడ్డి ఆవేదన భరితంగా మాట్లాడింది.2004లోఆమె వేరే పార్టీలో వుంటే తీసుకొచ్చి దశాబ్దకాలం మంత్రిగా కాంగ్రెస్‌చేసింది. 2014 కాంగ్రెస్ మళ్ళీ టికెట్ ఇచ్చింది.

కాంగ్రెస్ బాగా ఆలోచనచేసి ఎల్‌వోపిగా పెద్ద హృదయం తో నన్ను చేసింది.బలహీనవర్గాలకు చెందిన సిఎల్‌పి లీడర్‌గా చేసి కాంగ్రెస్ పార్టీ అయితే నన్ను వెనుకా ఉండి నిలబెట్టాల్సిన సబిత పార్టీ పిరాయించి నాకు ప్రతిపక్ష హోదాలేకుండా చేశారు.వారి ఇంటికి వెళ్ళికూడా అడిగాను. మీ స్టేటస్ పోతంది కాంగ్రెస్ మీకు ఏం తక్కువచేయలేదు మీ అబ్బాయికి పార్లమెంట్ పార్టీ టికెట్ కూడా ఇచ్చిందని తెలిపింది. నీ అధికారం కోసం నీ స్వార్థం కోసం ఇవ్వాల ఆవేదన చెందుతున్నది సబితా .ఇంతకు ఆవేదన చెందాల్సింది ఎవరు అని భట్టి విక్రమార్క ప్రశ్నించారు. ఇంకా ఏ ముఖం పెట్టుకొని ఈ సభనాయకుడిని పట్టుకొని విమర్శిస్తరని సబితను భట్టి విక్రమార్క నిలదీశారు. సబిత రేవంత్,భట్టి వ్యాఖ్యలతో కంటనీరు పెట్టుకొంది. దీనితో సభలో పూర్తిగా గందరగోళ పరిస్థితులు తలెత్తడంతో మధ్యాహ్నం1:15నిమిషాలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వాయిదావేశారు.

### ఏడుపు ఎందుకు చేవెళ్ల చెల్లెమ్మా, సబితమ్మా?: కాంగ్రెస్ ప్రశ్న

**హైదరాబాద్, జులై 31,ప్రభాతవార్త:** నువ్వు ఏడిస్తే సానుభూతిరాదు సబితమ్మా? చెవెళ్ళ చెల్లెమ్మా అని కాంగ్రెస్ పార్టీ ఆదరించినందుకా ఎందుకు ఏడుపు సబితమ్మా? కష్టకాలంలో కాంగ్రెస్‌ను మోసం చేసి బిఆర్ఎస్‌లో చేరినందుకా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హోం మంత్రిగా పనిచేసినందుకా ఎందుకు నీకు ఏడుపు చెల్లెమ్మా అంటూ కాంగ్రెస్‌పార్టీ ఎక్స్‌వేదికపై ట్వీట్ చేసింది. బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూ లోక్‌సభల ఎన్నికలలో బిజెపికి పనిచేసినందుకా ఎందుకు చెవెళ్ళ చెల్లెమ్మా ఏడుపు అని ట్వీట్ చేశారు.

# అసెంబ్లీలో సిఎం వ్యాఖ్యలపై బిఆర్ఎస్ నిరసన

**హైదరాబాద్, జులై 31, ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాడివేడిగా సాగుతున్నాయి. బడ్జెట్ సమావేశాలలో అధికార కాంగ్రెస్ ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు ఒకరిపై మరొకరు ఆరోపణలు ప్రత్యారోపణలకు దిగుతున్నారు. బుధవారం ఉదయం సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ సభ్యురాలు సబితా రెడ్డిని అవమానపరిచే విదంగా వ్యాఖ్యలు చేశారంటూ భోజన విరామం అనంతరం సభ తిరిగి ప్రారంభమైన వెంటనే బీఆర్ఎస్ సభ్యులు స్పీకర్ పోడియాన్ని చుట్టుముట్టి నిరసనకు దిగారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే వివేక్ మాట్లాడుతుండగా ఆయన ప్రసంగానికి అడ్డు తగిలారు. వెల్ లోకి దూసుకెళ్లి సభను అడ్డుకునే ప్రయత్నం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, గంగుల కమలాకర్, మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, సునితా లక్ష్మారెడ్డి చప్పట్లు కొడుతూ ప్రభుత్వ నిరంకుశ వైఖరి నశించాలి, మహిళా శాసనసభ్యురాలిపై చేసిన వ్యాఖ్యలకు సీఎం క్షమాపణ చెప్పాలి అంటూ నినాదాలు చేశారు. ఈ దశలో స్పీకర్ గడ్డం ప్రసాద్ సభను అడ్డుకోవడం మంచి సంప్రదాయం కాదు, వివేక్ మాట్లాడిన తరువాత మీకు కూడా అవకాశంఇస్తా అంటూ విజ్ఞప్తిచేశారు. ఇదే సమయంలో డిప్యూటీ సీఎంభట్టి విక్రమార్క సభా మర్యాదను బీఆర్ఎస్ సభ్యులు మంటగలుపుతున్నారనీ, సభ ఏమైనా బస్టాండ్ అనుకున్నారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ సభ్యుల గందరగోళం మధ్యనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన ద్రవ్య వినిమయ బిల్లు ఆమోదం పొందినట్లు స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రకటించి సభను గురువారానికి వాయిదా వేశారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 31/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 823094
2nd Prize Rs.7000/- 67870
3rd Prize Rs.3500/-
02162 05473 15557 32585 38644
40269 42027 43439 61950 72263
4th Prize Rs.200/-
0567 0947 1570 1694 5653
7777 8185 8936 9459 9581
5th Prize Rs.100/-
2362 2928 4311 4824 6006
6059 7737 7786 8944 9181
6th Prize Rs.50/-
0157 1283 3959 5596 7178 8532
0176 1342 4013 5643 7214 8577
0412 1464 4022 5663 7300 8802
0476 1530 4140 5743 7485 8819
0483 1603 4173 5957 7564 8848
0503 2165 4236 5965 7637 8885
0515 2224 4307 5968 7734 9006
0516 2385 4386 6139 7770 9134
0589 2906 4426 6488 7912 9475
0591 2950 4643 6532 7947 9521
0611 3126 4655 6584 7953 9567
0741 3391 4660 6670 8017 9644
0876 3460 4796 6693 8233 9670
0894 3513 4932 6736 8294 9672
0981 3582 5125 6796 8414 9695
1052 3588 5274 6800 8469
1131 3642 5321 6988 8523

KUIL SERIES Dr No:5
1st Prize Rs.100000/- 080665
2nd Prize Rs.7000/- 96240
3rd Prize Rs.3500/-
08080 16971 37110 50662 67564
71475 75347 76616 84932 85089
4th Prize Rs.200/-
0393 1230 1923 2648 5774
6684 8073 8116 9088 9235
5th Prize Rs.100/-
0025 3237 3825 4804 6496
6646 6796 6829 7201 9132
6th Prize Rs.50/-
0303 2244 3358 5304 7243 8599
0512 2314 3493 5376 7265 8608
0534 2438 3632 5507 7370 8618
0619 2526 3695 5529 7442 8651
0844 2684 3738 5544 7478 8677
0954 2740 4039 5628 7536 8773
1063 2754 4636 5700 7591 9044
1070 2781 4682 5811 7623 9107
1224 2784 4729 5918 7716 9391
1352 3033 4883 5938 8039 9450
1445 3072 4908 6477 8078 9454
1604 3094 4958 6591 8185 9525
1609 3131 5003 6725 8347 9691
1799 3167 5035 6915 8498 9927
1960 3177 5069 6937 8508 9948
2091 3241 5145 7069 8556
2124 3257 5228 7188 8596

ROSA SERIES Dr No:5
1st Prize Rs.100000/- 483422
2nd Prize Rs.7000/- 32757
3rd Prize Rs.3500/-
14489 34079 56152 57971 58306
59885 61655 72910 76636 95270
4th Prize Rs.200/-
0934 1432 1492 2732 3009
5431 6648 7083 8209 8294
5th Prize Rs.100/-
1534 1685 3275 3393 4264
4703 6302 7094 7159 7595
6th Prize Rs.50/-
0208 1538 3640 4926 7291 8720
0378 1576 3672 5254 7469 8797
0459 1788 3681 5494 7535 8906
0547 1945 3966 5773 7577 9198
0620 2025 4054 5835 7660 9324
0688 2355 4188 5878 7880 9327
0708 2375 4194 5986 7915 9521
0743 2455 4272 6104 7994 9658
0983 2954 4318 6201 8106 9694
0998 2968 4327 6335 8182 9742
1017 2995 4549 6365 8271 9795
1037 3035 4573 6509 8410 9827
1127 3251 4625 6813 8491 9854
1186 3270 4701 6866 8561 9877
1255 3392 4793 6978 8573 9881
1368 3447 4815 7088 8631
1448 3503 4890 7178 8638

DEAR SERIES Dr No:5
1st Prize Rs.100000/- 772616
2nd Prize Rs.7000/- 47093
3rd Prize Rs.3500/-
00096 12872 23493 30963 57558
58563 63787 74426 88378 90757
4th Prize Rs.200/-
1223 1808 1847 2901 3441
6768 8689 9158 9683 9798
5th Prize Rs.100/-
0653 2239 3671 3944 4529
6246 6819 6903 7154 7956
6th Prize Rs.50/-
0010 1792 3491 5047 6442 8050
0042 1814 3542 5055 6559 8085
0129 2079 3585 5109 7027 8227
0720 2095 3653 5170 7066 8311
0845 2157 3679 5196 7189 8354
0862 2163 3684 5280 7210 8672
1014 2228 3692 5324 7219 8676
1146 2398 3799 5388 7397 8761
1200 2407 3876 5432 7530 8849
1201 2769 3896 5485 7586 9031
1249 2856 3898 5580 7598 9076
1263 2918 4377 5598 7697 9175
1306 3030 4481 5905 7773 9180
1500 3243 4718 5980 7832 9301
1518 3303 4821 6049 7984 9666
1582 3317 4896 6328 7995
1678 3435 4908 6393 8046

THANGAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 562340
2nd Prize Rs.7000/- 41903
3rd Prize Rs.3500/-
09475 13713 22600 32018 34452
38414 39302 61710 89187 98491
4th Prize Rs.200/-
0410 1246 1318 1412 1882
2402 4090 4556 8477 8795
5th Prize Rs.100/-
0267 0321 2225 4124 4663
5090 7142 8094 8662 9078

NALLANERAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 172918
2nd Prize Rs.7000/- 63358
3rd Prize Rs.3500/-
05856 06927 33264 38965 40089
43399 47526 79325 88353 98060
4th Prize Rs.200/-
0138 1664 2914 3751 3764
5000 5795 8271 8677 9556
5th Prize Rs.100/-
2377 3509 3777 4401 4899
7302 7577 8280 8654 9568

THE GOVERNMENT OF BODOLAND
Results of 31/07/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:5
1st Prize Rs.100000/- 975130
2nd Prize Rs.7000/- 32199
3rd Prize Rs.3500/-
00644 20520 24456 56998 57873
59378 60869 70851 80452 89332
4th Prize Rs.200/-
0710 1502 3273 6099 6356
7051 8278 9269 9445 9640
5th Prize Rs.100/-
0246 0494 0816 1550 2653
2994 5129 5140 5919 6901
6th Prize Rs.50/-
0122 1805 3618 4826 6296 8364
0163 1885 3838 5011 6372 8531
0410 1930 3954 5164 6739 8566
0553 2054 3982 5363 6766 8598
0640 2060 4104 5553 6923 8805
0735 2090 4113 5567 6941 8899
0833 2144 4143 5568 6999 9046
0892 2248 4242 5646 7075 9107
0901 2537 4248 5670 7089 9213
0943 2545 4290 5677 7288 9292
1092 2656 4328 5823 7386 9326
1290 2760 4382 5853 7395 9597
1328 3062 4420 5872 7565 9722
1415 3090 4471 5881 7694 9769
1476 3165 4496 5888 7933 9772
1653 3327 4684 5948 8062
1801 3458 4743 6210 8289

VISHNU SERIES Dr No:5
1st Prize Rs.100000/- 246219
2nd Prize Rs.7000/- 71755
3rd Prize Rs.3500/-
08842 36189 39275 43534 56979
66759 79688 83485 87279 90963
4th Prize Rs.200/-
1213 1232 3129 3286 4579
5707 7227 7520 9181 9759
5th Prize Rs.100/-
0962 2323 2744 4234 4326
5975 7197 7423 8451 9869
6th Prize Rs.50/-
0074 1554 3945 5549 6812 8222
0174 1565 4063 5669 6877 8641
0477 1799 4111 5681 6897 8673
0495 1888 4127 5734 6926 8870
0620 2117 4140 5912 7247 9029
0657 2125 4322 6005 7252 9261
0678 2306 4447 6079 7290 9277
0720 2500 4480 6167 7314 9541
0736 2504 4545 6220 7315 9549
0774 2587 4684 6266 7341 9556
0886 2975 4783 6272 7460 9618
0972 2978 4822 6293 7579 9638
1009 3134 4865 6334 7641 9761
1065 3171 4878 6469 7674 9812
1124 3672 5240 6488 7854 9905
1253 3847 5390 6513 8054
1354 3888 5431 6803 8059

SWARNALAXMI SERIES Dr No:5
1st Prize Rs.100000/- 169603
2nd Prize Rs.7000/- 93546
3rd Prize Rs.3500/-
14269 25118 25328 25553 36876
47362 58302 69177 71699 82819
4th Prize Rs.200/-
2062 2928 3398 4275 5758
6253 6615 6988 8244 9758
5th Prize Rs.100/-
1723 3290 4274 5587 6704
8114 8685 8894 8965 9238
6th Prize Rs.50/-
0048 1768 2775 4458 6242 8047
0174 1773 2803 4613 6279 8191
0323 1814 2867 4946 6330 8421
0374 1930 2968 5007 6382 8440
0418 1957 3049 5029 6418 8452
0450 1998 3107 5095 6502 8637
0643 2122 3176 5105 6554 8874
0687 2142 3185 5219 6579 8987
0708 2243 3194 5244 6680 9182
0710 2268 3218 5260 6685 9438
0725 2271 3234 5262 6820 9557
0795 2336 3749 5335 6925 9784
0881 2517 3920 5432 6950 9864
1415 2543 3957 5490 7466 9928
1493 2553 4092 5540 7637 9930
1579 2719 4215 5835 7786
1736 2760 4251 6019 7842

LION SERIES Dr No:5
1st Prize Rs.100000/- 292570
2nd Prize Rs.7000/- 81383
3rd Prize Rs.3500/-
13176 13930 24126 24610 35492
46321 57371 57851 68583 79697
4th Prize Rs.200/-
1934 3369 3636 4881 5461
5977 7581 8051 9727 9964
5th Prize Rs.100/-
2471 2820 5685 5687 5704
7026 7286 8540 9407 9662
6th Prize Rs.50/-
0167 2420 4187 5787 6749 8248
0408 2566 4194 5856 6838 8312
0451 2617 4202 5888 7034 8402
0603 2771 4470 5966 7308 8548
0835 2794 4495 6075 7386 8641
1331 2889 4675 6134 7450 8710
1394 2967 4685 6136 7488 9025
1473 3008 4777 6172 7571 9045
1522 3081 4785 6293 7599 9191
1553 3396 4827 6388 7749 9208
1556 3464 5064 6391 7791 9241
1688 3539 5082 6393 7903 9335
2064 3698 5084 6423 8022 9465
2157 3716 5340 6625 8061 9934
2222 3941 5444 6628 8094 9982
2307 4025 5485 6664 8108
2331 4082 5713 6686 8113

6th Prize Rs.50/- (THANGAM SERIES / NALLANERAM SERIES)
0039 1437 2581 5602 7268 8919
0102 1453 2745 5784 7281 8975
0170 1556 2864 5913 7486 8982
0294 1580 3041 6025 7620 8985
0407 1703 3070 6162 7660 9211
0454 1716 3312 6220 7876 9215
0505 1754 3619 6232 7967 9223
0618 1798 3636 6424 7983 9335
0711 1861 3691 6751 8047 9387
0746 1913 4196 6892 8086 9523
0756 1990 4971 6909 8309 9560
0910 2056 5013 6923 8316 9673
1071 2084 5111 6925 8342 9678
1100 2354 5191 7028 8584 9737
1209 2371 5319 7083 8608 9901
1243 2534 5426 7225 8816
1435 2556 5454 7234 8880

6th Prize Rs.50/-
0057 2017 3657 5245 7194 8358
0165 2039 3769 5504 7364 8710
0232 2051 3803 5688 7369 8717
0482 2062 3882 5769 7372 8754
0522 2089 3895 5866 7384 8772
0668 2160 3946 5869 7470 8860
0803 2305 4082 6061 7515 9262
0920 2457 4390 6180 7590 9271
1110 2513 4435 6356 7605 9296
1326 2561 4530 6501 7798 9320
1343 2616 4565 6618 8065 9392
1501 2719 4876 6746 8068 9535
1634 2892 4878 6788 8124 9717
1953 3411 4898 6833 8181 9783
1955 3515 5031 6838 8278 9832
1980 3537 5140 6994 8288
1985 3580 5172 7033 8309

# మోసం చేస్తే సహించం

>> కోరారు. మానేరు రివర్ ఫ్రంట్ కూడా వెంటనే చేపట్టాలని కోరారు. బతుకమ్మచీరలు ప్రారంభించిన సంవత్సరం సూరత్ నుంచి తెప్పించామని తరువాత ఇక్కడే తయారు చేశామని కావాలంటే ఐఎఎస్ అధికారిణి శైలజారామయ్యర్‌ను అడగండని అన్నారు. ఐఎఎస్ అధికారి పేరు చట్టసభల్లో కెసిఆర్ఎత్తగానే రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ సర్కార్ బడి ప్రవేట్ బడి చదువపై చర్చతీసుకొచ్చి 610జివో మూల్కి రూల్ వర్తింపు వరకు చర్చతీసుకెళ్ళారు. నేను కొండారెడ్డిపల్లి, తాండ్ర, వనపర్తి, హైదరాబాద్‌లో ప్రభుత్వ విద్య అభ్యసించాను 610, ముల్కీ రూల్ అప్లేచేసినా తెలంగాణలోని ప్రతి ఉద్యోగానికి నాకు అర్హత ఉందని మరి గుంటూరులో చదువుక్కున్న వారికి అర్హత ఉందో లేదో తెలియదని రేవంత్ వ్యాఖ్యానించారు. కెటిఆర్ దానికి సమాధానం ఇస్తూ నేను గుంటూరులో 11,12 విజ్ఞాన్‌లో చదివా ప్రైవేట్‌లో ఉద్యోగం చేశాను నాకు 610జివో వర్తించదు ప్రభుత్వ ఉద్యోగాలకు మాత్రమే అది వర్తిస్తుందని ఆయన చెప్పారు. అసెంబ్లీ ఎన్నికలలో మీరు ఇచ్చిన ప్రతి హామి ఆచరణలోపెట్టాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. మీరు ఎన్నికలలో ఇచ్చిన హామిలలో మోసం జరిగితే మౌనం వహించం మా డిఎన్ఏలో పోరాటం ఉందని మా మీద కోపం ఉంటే మమ్మల్ని తిట్టండి కానీ తెలంగాణ కోసం దయచేసి కలసి నిలబడుదాం అని ఆయన ముఖ్యమంత్రిని వేడుకున్నారు. ప్రాంతంవాడే మోసం చేస్తే ప్రాంతంలోనే పాతిపెడుతాం అంటూ కాళోజి కవితతో ఆయన ద్రవ్యవినిమయ బిల్లు చర్చను ముగించారు.



బుధవారం వయనాడ్‌లో క్షతగాత్రులను తరలిస్తున్న సహాయక బృందాలు

# బాధితుల వేదనలే

>> ప్రకటించింది. 2018 వరదల తర్వాత ఇదే అత్యంత దారుణమైన పరిస్థితి అని భారీ ప్రకృతి విలయం అని తేల్చి చెప్పింది. 2018 వరదల్లో ఆనాడు సుమారు 500 మందికిపైగా మృతిచెందారు. ఇప్పటికీ పలువురు బురదలోను, కూలిపడిన ఇళ్ల శిథిలాలకింద చిక్కుకుని ఉన్నట్లు తేలింది. విలయం జరిగిన రోజు చీకటికారణంగాను, తీవ్రస్థాయి వాతావరణ ప్రతికూలతవల్ల నెమ్మదించినా బుధవారం ముమ్మరంగా గాలింపు చర్యలుచేపట్టారు. అదేవిధంగా కేంద్ర మంత్రికురియన్ దెబ్బతిన్న వాయనాడు జిల్లాలోని మూడు ప్రాంతాల్లోను పర్యటించారు. కూలిపోయిన ఇళ్లలో వివిధ రకాలుగా పడి ఉన్న మృతదేహాలు గాలింపు సిబ్బందిని పలకరిస్తున్నాయి. ముండక్కై శివారు ప్రాంతంలో ఎక్కడ చూసినా ఇవే మృతదేహాల పరిస్థితి. ముండక్కయి, చూరల్‌మల, అత్తమల, నూల్‌పుజా ప్రాంతాల్లో ఇప్పటికీ దెబ్బతిన్న ప్రాంతాల్లోసహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో కొండచరియలు పడుతున్నట్లు అధికారులు చెపుతున్నారు. కూలిపోయిన చెట్లను తొలగిస్తూ పూర్తిగా శిథిలం అయిన గ్రామాల్లోని మృతదేహాలను వెలికితీసే పనిలో సిబ్బంది నిమగ్నం అయ్యారు. బాధితులు, మృతులు చనిపోవడానికి కారణం కొండచరియలు కూలిన సమయంలో ఎక్కువమంది గాఢనిద్రలోనే ఉన్నారు. అందువల్లనే ఎక్కువ మందిమరణానికి కారణం అయింది. చెట్లు కూలి పడ్డాయి. పెద్దపెద్ద బండరాళ్లు కిందికి దొర్లుకుంటూ వచ్చి ఇళ్లపై పడినట్లు ప్రత్యక్ష సాక్షులు చెపుతున్నారు. ఇరువఝింజి నదికి భారీ వరదలు సంభవించాయి. అనేక ఇళ్లల్లోనికి వరదనీరు చేరడం మరోవైపునుంచి చెట్లుకూలి ఇళ్లపై పడటం వంటి సంఘటనలతో ఆప్రాంతం మొత్తం స్మశానంగా మారిపోయింది. దైవమందిరాలు, మసీదులు అన్నీ కూడా నీటమునిగాయి. స్కూలుభవనం తీవ్రంగా దెబ్బతిన్నది.మొత్తం 45 సహాయక శిబిరాలు ఏర్పాటుచేసారు. వాయనాడులో ఉన్న శిబిరంలో 3069 మంది తలదాచుకుంటున్నారు. వాయనాడు, ఇడుక్కి, త్రిశూరు, పాలక్కడ్, మాలప్పురం, కోజికోడ్, కన్నూరు, కాసర్‌గాడ్‌జిల్లాలకు ఒకమోస్తరునుంచి భారీ వర్షాలు కురుస్తాయని ఆరెంజ్ హెచ్చరికలు జారీ అయ్యాయి. ఉత్తర కేరళలోని సతత హరితారణ్యాలతో అలరారే ఈ వాయనాడు జిల్లా ఇపుడు భారీ వర్షాలు వరదలకు అతలాకుతలం అయింది. మొత్తం 8.17 లక్షలమందికిపైగా ఉన్న ప్రజలకు ఇపుడు ఇళ్లులేక నిరాశ్రయులయ్యారు. దేశీయ గిరిజన కులాలకు చెందినప్రజలు ఎక్కువ ఉంటారు. తేయాకు, యాలకులు, రబ్బరుతోటల్లో పనిచేసే దినసర కూలీ కుటుంబాలు ఎక్కువమంది ఉంటారు. చూరల్‌మలలో జరిగిన కొండచరియలు విరిగిపడిన సంఘటనలో ఇపుడు సహాయక కార్యక్రమాలు మరింత మ్మురంచేసారు. బాధితులను కోజికోడ్, తలశ్శేరి ఆసుపత్రులకు తరలించారు.

కేంద్రమంత్రికురియన్‌తోపాటే రెవెన్యూ మంత్రి కె.రాజన్, మంత్రులు మహ్మద్ రియాస్, ఎకెశశీంద్రన్, వి అబ్దుల్‌రహిమాన్, కె.కృష్ణకుట్టి, జిఆర్ అనిల్, రామచంద్రన్ కందనప్పల్లి, ఒఆర్ కెలు, ప్రత్యేక అధికారులు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలకు మార్గనిర్దేశనంచేస్తున్నారు. ఈ మొత్తం పునరావాస సహాయక కార్యక్రమాలకు ప్రత్యేక అధికారిగా శీరం సాంబశివరావు నియమితులయ్యారు. చూరల్‌మల టెలిఫోన్ ఎక్ఛేంజి పరిధిలో నాలుగు కిలోమీటర్ల విద్యుత్ వైర్లు దెబ్బతిన్నట్లు అధికారులుప్రకటించారు. చూరల్‌మల, ముండక్కై ప్రాంతంలోప్రాథమిక అంచనాలకే మూడు కోట్లవిలువైన విద్యుత్‌వైర్లు దెబ్బతిన్నాయి. 3.5 కిలోమీటర్ల హైటెన్షన్ వైర్లు ఎనిమిది కిలోమీటర్లమేర లోటెన్షన్ వైర్లుదెబ్బతిన్నట్లు అధికారులు గుర్తించారు. వెయ్యి కుటుంబాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. మెప్పాడి ప్రభుత్వ ఆసుపత్రికి మాత్రం అత్యవసర విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. పునరావాస శిబిరాల్లో ఇప్పటివరకూ 7093 మంది ఆశ్రయం పొందుతున్నారు. మొత్తం 1726 కుటుంబాలు దెబ్బతిన్నాయి.

## వారం - వర్జ్యం

తేది : 01-08-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
ద్వాదశి మ.3.29
మృగశిర ఉ.10.23
వర్జ్యం రా.6.59-8.38
దు.ఉ.10.12-11.04,
2) మ.3.22-4.14
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** ఆరోగ్యం పట్ల మెలకువ చాలా అవసరం. మాటల చాతుర్యంతో వ్యవహరించి పనులు పూర్తి చేస్తారు.

**వృషభం :** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుండును.దీర్ఘకాలిక సమస్యలు కొంతవరకు తీరుతాయి.

**మిథునం:** భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం లభిస్తుంది

**కర్కాటకం :** సంతానం అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు.

**సింహం :** జీవిత భాగస్వామి నుండి సహాయ సహకారాలు అందిస్తారు. తండ్రి నుండి ఆస్తి లాభం పొందుతారు.

**కన్య :** సన్నిహితుల నుండి ఆహ్వానాలు అందుతాయి. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

**తుల :** చాకచక్యంగా మాట్లాడి ముందుకు సాగుతారు. చేపట్టిన పనులు నిదానంగా పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. పెట్టుబడులకుతగిన లాభాలు పొందుతారు.

**ధనుస్సు:** ఆర్థిక వ్యవహారాలలో లాభాలు పొందుతారు. నూతన పనులకు శ్రీకారం చుడతారు.

**మకరం:** రుణాలు తీరి ఊరట చెందుతారు. భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**కుంభం :** వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి చెందుతారు. ఉద్యోగాలలో ఇంక్రిమెంట్లు పొందుతారు.

**మీనం :** రాజకీయ, కళారంగాల వారికి యోగదాయకం వుంటాయి. బాకీలు వసూలవుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మహేష్ బ్యాంకుపై ఇడి దాడులు

>> విరుద్ధంగా తమకు ఇష్టం వచ్చిన వారికి 300 కోట్ల రూపాయలను రుణాలుగా మంజూరు చేయడంతో పాటు షేర్ హోల్డర్లకు, పాలకవర్గానికి తెలియకుండా ఇష్టానుసారం నిధులను దారిమళ్లిస్తు న్నట్లు బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో దాఖలైన ఫిర్యాదు ఆధారంగా ఈడీ అధికారులు బ్యాంకు ఛైర్మన్ రమేష్ కుమార్ బంగ్, ఎండి ఉమేష్ చంద్ అసావ, వైస్ ఛైర్మన్ పురుషోత్తం దాస్ మందన్నతో పాటు మరో ముగ్గురు డైరెక్టర్ల ఇళ్లు కార్యాలయాలతో పాటు బ్యాంకులోనూ దాడులు నిర్వహించారు. మహేష్ బ్యాంకు కార్యదర్శిగా వున్న శ్యాంసుందర్ బియాని కొన్ని రోజుల క్రితం బంజారాహిల్స్‌లో ఒక ఫిర్యాదు దాఖలు చేస్తూ బ్యాంకులో అనేక అక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. దీనిపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేబట్టారు. కాగా ఇదే ఫిర్యాదు ఆధారంగా ఈడీ అధికారులు మహేష్ బ్యాంకు నిర్వాహకుల ఇళ్లు, కార్యాలయా లపై దాడులు నిర్వహించారు. దీంతో పాటు బ్యాంకు పాలకవర్గంలోని కొందరు తమకు నచ్చిన వారికి నిబంధనలను కాదని 300 కోట్ల రూపాయలు రుణాలుగా ఇచ్చి వాటిని తిరిగి వసూలు చేయడం లేదని, బ్యాంకులోని అనేక బ్రాంచిలలో అనధికారికంగా నిధుల బదలాయింపు జరుగుతోందని అందిన ఫిర్యాదుపైనా ఈడీ అధికారులు విచారణ చేబట్టారు. ఈ సందర్భంగా ఈడీ అధికారులు బ్యాంకుతో పాటు అభియోగాలు వచ్చిన వారి ఇళ్లు, కార్యాలయాలలో పలు పత్రాలను జప్తు చేశారు. మహేష్ బ్యాంకుకు దేశ వ్యాప్తంగా 45 బ్రాంచిలో వుండగా ఇందులో 35 జంట నగరాలు, శివార్లలోనే వున్నాయి.కాగా మహేష్ బ్యాంకు పాలకవర్గంలోని కొందరిపై ఈడీ దాడులు చేసిన విషయం బుధవారం నగరంలో హల్‌చల్ చేసింది. అయితే తమ దాడుల సందర్భంగా బ్యాంకులో రోజువారి కార్యకలాపాలు ఆగకుండా ఈడీ అధి కారులు చూశారు.

# ఢిల్లీలో రెడ్ అలర్ట్

>> ఈప్రాంతం మరోసారి వరదనీటిలో మునిగిపోయింది. అనేక కోచింగ్ సెంటర్లలోకి నీళ్లు వచ్చాయి. స్థానిక ఆప్ ఎమ్మెల్యే దుర్గేశ్‌పాఠక్ క్షేత్రస్థాయిలోపర్యటించారు. అక్కడ మోకాలిలోతు నీరు నిలిచిపోగా అందులో చిక్కుకున్న వాహనాలనున బయటకు తీయడంతో స్థానిక పోలీసులకు కొందరు విద్యార్థులు సహాయం చేసారు. ఇందుకు సంబంధించిన విడియోలను ఆమ్ ఆద్మీపార్టీ ఎక్స్‌లో పోస్టుచేసింది.

# ప్రధాని మోడీపై అభిశంసన నోటీస్



**న్యూఢిల్లీ,జులై 31:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పై బిజెపి ఎంపి అనురాగ్ ఠాకూర్‌చేసిన వ్యాఖ్యలు ముందురోజు సభలో తీవ్ర దుమారం రేపాయి. కాగా ఆతడి మాటలను ప్రధాని నరేంద్రమోడీప్రశంసించారు. దీనితో కాంగ్రెస్ ఎంపి చరణ్‌జీత్‌సింగ్ చన్నీ ప్రధానిపై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టారు. మంగళవారం సభలో కులగణనపై రాహుల్ మాట్లాడుతుండగా అనురాగ్‌ఠాకూర్ అభ్యంతరం వ్యక్తంచేసారు. అనంతరం అనురాగ్‌చేసిన వ్యాఖ్యలను రికార్డు లనుంచి తొలగిస్తున్నట్లు సభాధ్యక్ష స్థానంలో ఉన్న జగదాంబికా పాల్ ప్రకటించారు. కాగా అనురాగ్ ఠాకూర్‌ప్రసంగానికి ప్రధాని కితాబునిచ్చారు. తప్పనిసరిగా వినాల్సిన ప్రసంగం అంటూ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టుచేసారు. ఇండియా కూటమి మురికి రాజకీయాలను బహిర్గతంచేస్తూ వాస్తవాలను కలగలిపి అనురాగ్‌మాట్లాడారని ప్రధానిమోడీ పేర్కొన్నారు. చరణ్‌జీత్ లోక్‌సభ సెక్రటడరీ జనరల్‌కు చేసిన ఫిర్యాదులో లోక్‌సభలో బిజెపి ఎంపిచేసిన వ్యాఖ్యలను అభ్యంతరకరంగా గుర్తించి సభాపతి తొలగిస్తే ప్రధాని ఆప్రసంగాన్ని సోషల్‌మీడియాలోపోస్టుచేసారని పేర్కొన్నారు.

# లిక్కర్ స్కాం..కవిత రిమాండు పొడిగింపు

**హైదరాబాద్, జులై 31, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి తీహాడ్ జైల్లో వున్న బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితకు మరోసారి నిరాశ ఎదురయ్యింది. కవిత రిమాండు గడువు ముగియడంతో బుధవారం జైలు అధికారులు వర్చువల్ ద్వారా సిబిఐ ప్రత్యేక కోర్టులో హాజరు పరిచారు. కవితపై ఈడీ నమోదు చేసిన కేసును విచారించిన న్యాయమూర్తి కావేరి బవేజ జుడిషియల్ రిమాండును ఆగస్టు 13వ తేదీ వరకు పొడిగించారు. కవితను గత మార్చి నెల 15వ తేదీన ఈడీ అధికారులు అరెస్టు చేయడం తెలిసిందే. అనంతరం అదే రోజున ఆమెను ఢిల్లీకి తరలించి మరుసటి రోజున కోర్టులో హాజరు పరిచి నేరుగా తీహాడ్ జైలుకు తరలించడం విదితమే. దీని తరువాత కవిత తీహాడ్ జైల్లో వుండగానే సిబిఐ కూడా అరెస్టు చేసి మళ్లీ రిమాండుకు తరలించింది. ఇలా ఒక కేసులో రిమాండులో వున్న మహిళను మళ్లీ రిమాండుకు తరలించడంపై కవిత తరపు న్యాయవాదులు తప్పుపట్టారు. దీని తరువాత కవిత దాఖలు చేసిన మధ్యం తర బెయిల్ పిటిషన్, రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌లు మొదట సిబిఐ ప్రత్యేక కోర్టు, ఆ తరువాత ఢిల్లీ హై కోర్టు తిరస్కరించింది. అప్పటి నుంచి కవిత తీహాడ్ జైల్లోనే రిమాండులో వున్నారు. కవిత రిమాండును ప్రతి రెండు వా రాలకు ఒకసారి సమీక్షిస్తున్న సిబిఐ ప్రత్యేక కోర్టు ఇందులో భాగంగానే బుధవారం వర్చువల్ ద్వారా సమీక్షించి రిమాండును మరో రెండు వారాలు పొడిగించారు. కవిత రిమాండును పొడి గించాలన్న ఈడీ తరపు న్యాయవాది వినతిని న్యాయమూర్తి కావేరి బవేజ పరిగణలోకి తీసుకున్నారు.

**కేజ్రీవాల్, సిసోడియా రిమాండు కూడా పొడిగింపు**

ఇదిలావుండగా లిక్కర్ స్కాంలోనే అరెస్టయి తీహాడ్ జైల్లోనే వున్న ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్, మరో కీలకనేత మనీష్ సిసోడియాల రిమాండును కూడా సిబిఐ ప్రత్యేక కోర్టు ఆగస్టు తొమ్మిదవ తేదీ వర కు పొడిగించింది. వీరిద్దరి రిమాండు గడువు ముగియడంతో జైలు అధికారులు వర్చువల్ ద్వారా కోర్టులో హాజరు పరిచారు. ఈ కేసును విచారించిన న్యాయమూర్తి కావేరి బవేజ వీరి రిమాండును పొడిగించింది.

# యుపిఎస్సీ చైర్‌పర్సన్‌గా ప్రీతిసుడాన్



**న్యూఢిల్లీ,జులై 31:** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు కొత్త చైర్ పర్సన్ నియమితులయ్యారు. 1983 బ్యాచ్ ఐఎఎస్ అధికారిణి ప్రీతిసుడాన్‌కు ఈ బాధ్యలు అప్పగించారు. ప్రస్తుతం ఆమె యుపిఎస్సీ సభ్యురాలిగా పనిచేస్తున్నారు. తదుపరి ఉత్తర్వులు వచ్చేంతవరకూ ఈ పదవిలో కొనసాగుతారు. ఇటీవలే మనోజ్‌సోని యుపిఎస్సీ ఛైర్మన్‌పదవికి రాజీనామా చేసారు. 2029 మే 15వరకూ పదవీకాలం ఉన్నప్పటికీ ఆయన ఐదేళ్ల ముందుగానే వ్యక్తిగత కారణాలతో వైదొలిగారు.


**తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ**

**స్పెషల్ ఈ-వేలం ప్రకటన**

No.PSO©-II/e-auction/1/2024-25, తేది: 26.07.2024

ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే అనే ప్రాతిపదికన పనికిరాని వాహనాలు/బస్ బాడీలు/టైర్లు/మెటీరియల్ మొదలగు వాటి ఈ-వేలం M/s. NCDEX e-Markets Ltd., Hyd వారిచే నిర్వహించబడును. (Phone No. 8121156977 & 7569819838. 1) కరీంనగర్ (KRMR) 13.08.2024, 2) ఉప్పల్ (HZ/UPL) 20.08.2024. రిజిస్ట్రేషన్, ఇతర వివరములకు www.neml.in మరియు TGSRTC యొక్క https://tgsrtc.telangana.gov.in (Tenders) ను చూడగలరు.

సం/- చీఫ్ కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్

DIPR.No.2322-PP/CL/Advt/1/2024-25, తేది: 31.07.2024


# రాజ్యసభలో ఖర్గే భావోద్వేగం



**న్యూఢిల్లీ, జులై 31:** కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే బుధవారం రాజ్యసభలో భావోద్వేగానికి గురయ్యారు. బిజెపి ఎంపి ఘనశ్యామ్ తివారీ సభలో తన రాజకీయ జీవితం గురించి చేసిన వ్యాఖ్యలను ఆయన వ్యతిరేకించారు. ఘనశ్యామ్ తివారీ మాట్లాడుతూ ఖర్గే కుటుంబం మొత్తం రాజకీయాల్లోనే ఉందని అన్నారని, ఆ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని సభాపతిని కోరారు. తమ కుటుంబంలో తానే మొదటితరం రాజకీయ నాయకుడినని, యువకుడిగా ఉన్నప్పుడే కాంగ్రెస్‌లో చేరడంతో తన రాజకీయ జీవితం ప్రారంభమ యిందన్నారు. తాను చేపట్టిన వివిధ పదవుల గురించి వివరించారు. కాగా,తివారీ చేసిన ప్రసంగంలో ఖర్గేను తప్పు పట్టే విధంగా వ్యాఖ్యలు చేసి నట్లు తనకు అని పిం చలేదని ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ అన్నారు. రికా ర్డు లను సూక్ష్మంగాపరిశీలించి, అటువంటి వ్యాఖ్యలు ఉంటే వాటిని రికార్డుల నుంచి తొలగిస్తామని ఛైర్మన్ హామీ ఇచ్చారు.

# ఐజిఎస్‌టి స్కాంపై సిఐడి విచారణ షురూ

## సోమేష్ కుమార్ సహా ఇతర నిందితులకు త్వరలో తాఖీదులు

**హైదరాబాద్, జులై 31, ప్రభాత వార్త:** రాష్ట్రంలో సంచ లనం రేపిన ఐజిఎస్‌టి స్కాంపై సిఐడి విచారణ మొద లయ్యింది. 1400 కోట్ల రూపాయలకు పైగా నిధుల గోల్ మాల్‌కు సంబంధించిన ఈ స్కాంపై జులై 26వ తేదీన వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిసిఎస్ పోలీసులు మాజీ చీఫ్ సెక్రటరీ సోమేష్ కుమార్‌తో పాటు వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్ విశ్వేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ శివ రాంప్రసాద్, సంగారెడ్డి జిల్లా కందిలో గల హైదరాబాద్ ఐఐటిలో అసిస్టంట్ ప్రొఫెసర్‌గా వున్న శోభన్ బాబు సహా మరికొందరిపై ఐపిసి 406, 409, 120 (బి), ఐటి చట్టం కింద కేసు నమోదు చేయడం తెలిసిందే. వాణిజ్య పన్నుల శాఖలో వెలుగు చూసిన 1400 కోట్ల రూపాయల భారీ కుంభకోణం రాజకీయంగానూ ప్రకంపనలు రేపసాగింది. దీనిపై అసెంబ్లీలో చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధమవు తున్నట్లు వార్తలు వచ్చిన తరుణంలో జులై 29వ తేదీన ఈ కేసును సిసిఎస్ నుంచి సిఐడికి బదలాయించారు. ఆ రోజున సెలవు దినం అవడంతో మంగళవారం నాడు ఈ కేసుకు సంబంధించిన ఫైళ్లను సిఐడి అధికారులు స్వాధీనం చేసుకోగా బుధవారం నాడు విచారణ చేబట్టారు. ఈ కేసులో నిధుల గోల్‌మాల్ ఎలా జరిగింది...? దీ నికి గల కారణాలు ఏమిటీ...? అనే అంశాలపై సిఐడి పోలీసులు ఆరా తీయసాగారు. ఈ కేసు తెలంగాణకే పరిమితం కాకుండా ఎపి, కర్నాటక, మహారాష్ట్ర, గుజరా త్‌లలోనూ విస్తరించడంతో ఆ రాష్ట్రాలలలోనూ సిఐడి పోలీసులు క్షేత్రస్థాయిలో పరిస్థితులనే పరిశీలించే వీలుంది. మరోవైపు ఈ కేసులో నిందితులుగా వున్న వారు సో మేష్ కుమార్ ఆదేశాల మేరకే తాము ఈ గోల్‌మాల్‌కు పాల్పడినట్లు సిటీ పోలీసులకు వెల్లడించడంతో వారిని విచారించేందుకు సిఐడి పోలీసులు రంగం సిద్ధం చేశారు. నిబంధనల మేరకు 75 కంపెనీలు పన్నులు చెల్లించినా దీనికి సంబంధించిన నిధులు సర్కారు ఖజానాకు చేరకుండా పక్కదారి పట్టడం వెనుక సోమేష్ కుమార్ హస్తం వుందని సిటీ పోలీసులకు ఆధారాలు లభించడం తెలిసిందే. దీంతో పాటు రాష్ట్ర బివరేజెస్ కార్పొరేషన్ చెల్లించిన వెయ్యి కోట్ల రూపాయల పన్నులు సైతం ఇతరుల జేబుల్లోకి మళ్లాయని తేలింది. ఇలా జరగడానికి కూడా సోమేష్ కుమార్ కారణం నిందితులు చెబుతున్నారు. ఈ కేసు విచారణలో భాగంగా మొదట మాజీ చీఫ్ సెక్రటరీ సోమేష్ కుమార్‌ను సిఐడి అధికారులు విచారించే వీలుంది. ఆ తరువాత ఇతర నిందితులను విచారించే వీలుంది.

## హత్యాచార ఘటనలో నిందితుడికి ఉరిశిక్ష

**హైదరాబాద్, జులై 31, ప్రభాతవార్త:** నగర శివార్లలోని నార్సింగి పరిధిలో నాలుగన్నరేళ్ల చిన్నారిపై అత్యాచారం జరిపి దారుణంగా హత్యచేసిన నిందితుడికి హైకోర్టు ఉరిశిక్ష ఖరారు చేసింది. ఈ నేరగాడికి రంగారెడ్డి జిల్లా కోర్టు ఇప్పటికే ఉరిశిక్ష విధించగా దీనిని బుధవారం నాడు హైకోర్టు కూడా ఖరారు చేసింది. వివరాలు ఇలావు న్నాయి. ఒడిషాకు చెందిన దినసరి కూలీలైన దంపతులు నార్సింగి పరిధిలో పరిచే సుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరి కుమార్తె నాలుగున్నరేళ్ల చిన్నారిని 2017 డిసెంబర్ 12వ తేదీన అదే ప్రాంతంలో సెంట్రింగ్ కార్మికుడిగా పనిచేసే దినేష్ కుమార్ దార్నె (25) చాక్లెట్ ఆశచూపి సమీపంలోని నిర్జన ప్రదేశానికి తీసుకెళ్లి అత్యాచారం చేసి, ఆనక బండరాయితో తలపై మోది హత్య చేశాడు. అయితే తమ కుమార్తె కనిపించక పోవడంతో బాలిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యా దుపై స్పందించిన పోలీసులు బాలిక కోసం గాలించగా సమీపంలోని నిర్జన ప్రాంతంలో శవమై కనిపించింది. అయితే ఆ బాలిక అంతకు ముందు దినేష్ కుమార్‌తో వెళ్లినట్లు స్థానికులు చెప్పడంతో అతన్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారించగా నిజం బట్టబయలయ్యింది. దీంతో దినేష్ కుమార్‌ను అరెస్టు చేసిన పోలీసులు అతనిపై కోర్టులో బలమైన చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసు నాలుగేళ్ల పాటు రంగారెడ్డి జిల్లా కోర్టులో విచారణ సాగి 2021లో చివరకు నేరగాడికి న్యాయమూర్తి ఉరిశిక్ష వేయడంతో సమాప్తమయ్యింది. అయితే జిల్లా కోర్టు తీర్పును నేరగాడు హైకోర్టులో అప్పీల్ చేయగా విచారణ మూడేళ్లకు పైగా విచారణ జరిగింది. చివరకు హైకోర్టు బుధవారం తీర్పును వెలువరిస్తూ నేరగాడికి రంగారెడ్డి జిల్లా ఇచ్చిన ఉరిశిక్షను ఖరారు చేసింది.

## సిఎం వ్యాఖ్యలకు నిరసగా నేడు జిల్లా కేంద్రాల్లో బిఆర్ఎస్ నిరసనలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై31:** బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి,సునీత లక్ష్మారెడ్డిలపైన ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా గురువారం అన్ని జిల్లా కేంద్రాల్లో సిఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలు దహనం చేయాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ సంస్కృతిలో ఆడబిడ్డలకు ప్రత్యేకగౌరవం,స్థానం ఉందని ఆ కనీససోయి లేకుండా ఆడబిడ్డలను నమ్ముకుంటే ఆగమైతావంటూ ఆడబిడ్డలకు నమ్ముకుంటే ముంచుతారంటూ జీవితం బస్టాండ్ పాలవుతందంటూ అసెంబ్లీ సాక్షిగా సిఎం తన స్థాయి మరిచి చేసిన వ్యాఖ్యలను అందరూ ఖండించాలన్నారు.


**पावरग्रिड POWERGRID**

**ప్రకటన**

1. "పావగడ (తుంకూర్) వద్ద PS 1x500 MVA, 400 KV/220 KV ICT (6వ) మరియు కామన్ సౌకర్య పనులచే దాని ప్రసార సామర్థ్యం యొక్క వృద్ధి" క్రింద ఆస్తి కొరకు టారిఫ్ నిర్ధారణకు పిటిషన్. 2024 సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (టారిఫ్ రెగ్యులేషన్‌ల యొక్క నియమాలు మరియు నిబంధనలు)తో చదువబడు 2023 సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (వ్యాపార నిర్వహణ) రెగ్యులేషన్‌లు యొక్క రెగ్యులేషన్ 23 మరియు రెగ్యులేషన్ 15(1)(a) క్రింద మరియు విద్యుత్ చట్టం 2003 యొక్క సెక్షన్ 79(1) (d) తో చదువబడే సెక్షన్ 62 క్రింద సంబంధితమైనది. దాని ప్రసార సామర్థ్యం యొక్క వృద్ధి పెంపుదలకు ఉద్దేశించబడిన పిటిషన్.
పైన పేర్కొనబడిన ప్రసార పద్ధతి వలన లబ్ధిదారులు వీరు : (a) TANGEDCO (b) TSNPDCL (c) KSEB (d) TSSPDCL (e) గోవా యొక్క విద్యుచ్ఛక్తి విభాగం (f) పుదుచ్చేరి యొక్క విద్యుచ్ఛక్తి విభాగం (g) APEDCL (h) APSPDCL (i) CESC (j) MESCOM (k) BESCOM (l) GESCOM (m) HESCOM (n) APCPDCL మరియు (o) CTUIL.
2. టారిఫ్ వివరాలు :

| అస్సెట్ యొక్క పేరు | (a) పావగడ PS వద్ద బస్ కప్లర్ మరియు ట్రాన్స్‌ఫర్ బస్ కప్లర్‌తో సహా 220KV బస్ సెక్షనలైజర్ అమలు చేయుట మరియు (b) పావగడ (తుంకూర్) PS వద్ద RE జనరేషన్ ప్రాజెక్టుల యొక్క ఇంటిగ్రేషన్ సౌలభ్యానికి అదనపు 220KV బస్ బార్ విస్తరణ పనులు. |
|---|---|
| DOCO (FR) షెడ్యూల్ | 31.12.2023 |
| DOCO (వాస్తవం) | 11.05.2024 |
| FR ఆమోదింపబడిన ధర | 698.28 |
| పూర్తి అవడానికి అంచనా ధర (రూ.లక్షలలో) | 1012.69 |
| సంవత్సరానికి టారిఫ్ (రూ.లక్షలలో) | |
| 2024-25 | 124.46 |
| 2025-26 | 191.52 |
| 2026-27 | 197.91 |
| 2027-28 | 196.79 |
| 2028-29 | 195.80 |

4. టారిఫ్ నిర్ణయ నిర్ధారణ కొరకు తయారు చేయబడిన దరఖాస్తు యొక్క ఒక కాపీ, దరఖాస్తుదారుని వెబ్‌సైట్ పై www.powergrid.in వద్ద ఉంచబడినది.
5. టారిఫ్ నిర్ణయ నిర్ధారణ ప్రతిపాదనలపై దరఖాస్తులోని ఏవైనా సూచనలు మరియు అభ్యంతరాలు వుంటే ఏ వ్యక్తి అయినా లబ్ధిదారుడు అయినా సెక్రటరీ, సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్, 6వ, 7వ, 8వ అంతస్తులు, టవర్ బి, వరల్డ్ ట్రేడ్ సెంటర్, నౌరోజీ నగర్, న్యూఢిల్లీ-110029 (లేదా కమిషన్ యొక్క కార్యాలయము వున్న ఇతర చిరునామాకు) దరఖాస్తుదారునికి ఒక కాపీతో దాని కార్పొరేట్ కార్యాలయం చిరునామా వద్దకు ఈ నోటీస్ ప్రచురణ తేదీ నుండి 30 రోజులలోపుగా పంపవలెను.

ప్రదేశం : గురుగ్రాం సం/-
తేది: 26.07.2024 CGM (కమర్షియల్/RC)

PG/CC/Notice-31/Advt-46/2024-25

**పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్**
(భారత ప్రభుత్వ సంస్థ)
రిజిస్టర్డ్ కార్యాలయం : బి-9, కుతబ్ ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, కట్వారియా సరాయ్, న్యూఢిల్లీ-110016
కార్పొరేట్ కార్యాలయం : "సౌదామిని", ప్లాట్ నం.2, సెక్టార్-29, గురుగ్రాం, హర్యానా-122001
మహారత్న PSU



REOI No: N-11018/05/2023-RL-Proc (386466)

**గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ**
**గ్రామీణ జీవనోపాధి డివిజన్**
**భారత ప్రభుత్వం**
**ఆసక్తి వ్యక్తీకరణ కొరకు అభ్యర్థన (REOI)**

గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ, గ్రామీణ జీవనోపాధి డివిజన్, రెవెన్యూ షేరింగ్ ప్రాతిపదికపై DAY NRLM క్రింద, ఇ కామర్స్ పోర్టల్, eSARAS మరియు SARAS గ్యాలరీ యొక్క ఆపరేషన్‌లు మరియు మేనేజిమెంట్ కొరకు సాంకేతిక సపోర్ట్ ఏజెన్సీ నియమించడానికి ఆసక్తి వ్యక్తీకరణ ఆహ్వానిస్తోంది.
ఆసక్తి వ్యక్తీకరణ (EOI) హార్డ్ కాపీలో ప్యాక్డ్ కవర్‌లో, 21 ఆగస్టు 2024 మ.2.00 గం. వరకు డెడ్‌లైన్‌గా లేదా ముందు, మంత్రిత్వ శాఖకు దాఖలు చేయవలెను. EOIను, గ్రౌండ్ ఫ్లోర్, NDCC II బిల్డింగ్, జైసింగ్ మార్గ్, న్యూఢిల్లీ-110001 వద్ద రిసెప్షన్ వద్ద టెండర్ బాక్స్‌లో వేయవలెను. REOI వివరాలు, టెరమ్స్ ఆఫ్ రిఫరెన్స్ (TOR)తో సహా https://eprocure.gov.in/cppp/, https://rural.nic.in/en/documents/advertisement-tenders, https://nrlm.gov.in, https://aajeevika.gov.in నుండి డౌన్‌లోడెడ్ చేసుకొనవచ్చును.

సం/- జాయింట్ సెక్రటరీ (RL)
గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ, గ్రామీణ జీవనోపాధి డివిజన్,
భారత ప్రభుత్వం

CBC 35101/11/0002/2425



राजीव गाँधी राष्ट्रीय विमानन विश्वविद्यालय

**రాజీవ్ గాంధీ జాతీయ విమానయాన విశ్వవిద్యాలయం**

नागर विमानन मंत्रालय, भारत सरकार के तहत एक केंद्रीय विश्वविद्यालय

(భారత ప్రభుత్వ పౌర విమానయాన మంత్రిత్వ శాఖ అధీనంలోని కేంద్ర విశ్వవిద్యాలయం)

2013 में संसद के एक अधिनियम द्वारा स्थापित

**2013లో పార్లమెంట్ యొక్క చట్టంచే స్థాపించబడింది**

**ప్రవేశ ప్రకటన**

రాజీవ్ గాంధీ నేషనల్ ఏవియేషన్ యూనివర్శిటీ (RGNAU) ఈ దిగువ కోర్స్‌లకు ఆన్‌లైన్ దరఖాస్తులు కోరుతోంది.

I. పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఎయిర్‌పోర్ట్ ఆపరేషన్‌లో (PGDAO)
a) అర్హత: ఏ గ్రాడ్యుయేషన్ అయినా
b) వ్యవధి: RGNAU క్యాంపస్‌లో 01-సంవత్సరం తరగతి గది శిక్షణ, GMR ఎయిర్‌పోర్ట్‌ల వద్ద 06 నెలలు ఇంటర్న్‌షిప్

II. బ్యాచిలర్ ఆఫ్ మేనేజిమెంట్ స్టడీస్ (BMS) ఏవియేషన్ సర్వీస్ మరియు ఎయిర్ కార్గోలో
a) అర్హత: 10+2 ఏ స్ట్రీమ్‌లో అయినా
b) వ్యవధి: RGNAU క్యాంపస్ 02-సంవత్సరం తరగతి గది శిక్షణ, 01 సంవత్సరం పరిశ్రమ ద్వారా పెయిడ్ ఎప్రెంటిస్‌షిప్.

2. RGNAU వెబ్‌సైట్ https://www.rgnau.ac.in ద్వారా CUET UG మరియు PG అభ్యర్థులు వారంతటవారు నమోదు చేసుకొనవలెను.

3. ఇతర వివరాలు RGNAU వెబ్‌సైట్ https://www.rgnau.ac.in వద్ద అందుబాటులో ఉన్నాయి. దీనికి సంబంధించిన ఏ సవరణ RGNAU యొక్క అధికారయుత వెబ్‌సైట్‌లో మాత్రమే ప్రచురింపబడును.

4. నాన్ CUET అభ్యర్థులు కూడా RGNAUచే ఆఫర్ చేయబడిన కోర్స్‌ల కొరకు మామూలు పద్ధతి ద్వారా RGNAU వెబ్‌సైట్ https://www.rgnau.ac.in దర్శించి వారంతటగావారు నమోదు చేసుకొనవచ్చును.

**ముఖ్యమైన తేదీలు**

| | |
|---|---|
| CUET అర్హత గల అభ్యర్థులకు ఆన్‌లైన్ దరఖాస్తుల దాఖలుకు ప్రారంభ తేది | 28 జులై 2024 |
| CUET PG అర్హత గల అభ్యర్థులకు మరియు నాన్ CUET PG అభ్యర్థులకు ఆన్‌లైన్ దరఖాస్తుల దాఖలుకు చివరి తేది | 10 ఆగస్టు 2024 (లింక్, 10 ఆగస్టు 2024న 23:00 గం. వద్ద ముగింపు చేయబడును) |
| CUET PG అర్హత గల అభ్యర్థులకు ఆన్‌లైన్ దరఖాస్తుల దాఖలుకు చివరి తేది | 10 ఆగస్టు 2024 |

సం/-
రిజిస్ట్రార్
రాజీవ్ గాంధీ నేషనల్ ఏవియేషన్ యూనివర్శిటీ

CBC 03110/12/0014/2425



**ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్**
(భారత ప్రభుత్వ చట్టబద్ధమైన సంస్థ)
(విద్యా మంత్రిత్వ శాఖ)
నెల్సన్ మండేలా మార్గ్, వసంత్ కుంజ్, న్యూఢిల్లీ-110070
వెబ్‌సైట్: www.aicte-india.org ఫోన్ నం.011-29581000

**AICTE ఈ క్రింది స్థానాలకు డిప్యూటేషన్ ప్రాతిపదికపై ఆన్‌లైన్ దరఖాస్తులు కోరబడుతున్నవి**

| క్ర సం. | ఉద్యోగం పేరు | పే స్కేల్ & గ్రేడ్ 6వ -CPC ప్రకారం జీతం | పే మేట్రిక్స్ మరియు 7వ CPC ప్రకారం లెవెల్ | ఉద్యోగాల సంఖ్య* |
|---|---|---|---|---|
| 1 | అడ్వైజర్-I (గ్రూప్-A) | PB-4,Rs.37400-67000 G.P. Rs. 10000 | Rs.144200-218200 Level-14 | 01 |
| 2 | అడ్వైజర్-II (గ్రూప్-A) | PB-4,Rs.37400-67000 G.P. Rs. 8900 | Rs.131100-216600 Level-13A | 02 |
| 3 | డైరెక్టర్ (గ్రూప్-A) | PB-4,Rs.37400-67000 G.P. Rs. 8700 | Rs.123100-215900 Level-13 | 02 |
| 4 | అసిస్టెంట్ డైరెక్టర్ (గ్రూప్-A) | PB-3,Rs.15600-39100 G.P. Rs. 6600 | Rs.67700-208700 Level-11 | 03 |

* కౌన్సిల్ ఆవశ్యకతను అనుసరించి ఉద్యోగాల సంఖ్య పెరగవచ్చు లేదా తగ్గవచ్చు.
అర్హతా ప్రమాణం, అర్హతలు, అనుభవం, ఆన్‌లైన్ దాఖలుకు విధానం మరియు నియామకం యొక్క సాధారణ నియమాలు మరియు నిబంధనలు అన్ని ఇతర వివరాలు AICTE యొక్క వెబ్‌సైట్ (https://www.aicte-india.org/bulletins/advertisements) వద్ద 01.08.2024 నుండి అందుబాటులో ఉన్నాయి. ఆసక్తి గల అభ్యర్థులు పైన పేర్కొన్న ఉద్యోగాలకు అవసరమైన సపోర్టింగ్ డాక్యుమెంట్ అప్‌లోడింగ్‌చే 30.08.2024న లేదా ముందు ఆన్‌లైన్ దరఖాస్తు చేయవచ్చును. కౌన్సిల్‌కు ఖాళీల సంఖ్య పెంచడానికి లేదా తగ్గించడానికి లేదా ప్రకటన రద్దు చేయడానికి దానికి ఏకారణం చెప్పవలసిన అవసరం లేకుండా ఉండే హక్కు రిజర్వ్ అయి ఉన్నది.

ప్రొ. రాజీవ్ కుమార్
మెంబర్ సెక్రటరీ, AICTE

Advt. No. Admin (Estt.)/AICTE/07(01)/2024
CBC 21300/12/0006/2425



BAJAJ FINSERV

**బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన**
**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.
(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.
(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(10-08-24) భోంగీర్ - హైదరాబాద్ రోడ్; PCW1SGL7835104, 7954123, 8106662, 8115321. మణుగూరు - అశోక్ నగర్; P21QSGL7178873, 7655390, 7784549, 7802834. మెదక్ - టీఐ బ్రాహ్మణ్ స్ట్రీట్; PCX2SGL7879633, 8076332, 8133240, 8158049, 8168740. నిజామాబాద్ - కపిల హోటల్ రోడ్; PB94SGL7927486, 7927656, 8011837, 8107702, 8137880, 8136639, 8159125. సిరిసిల్ల - మైన్ రోడ్; PB66SGL8036720, 8089364, 8093574, 8108446, 8119134, 8169396. (12-08-24) ఆదిలాబాద్ - ద్వారకా నగర్; PV97SGL7830716, 7844024, 7918636, 8121108, 8143786, 8168857. జగ్‌త్యాల్ - ధర్మపురి రోడ్; PCW6SGL7760044, 7856127, 8006460, 8029460, 8028857, 8035867, 8054537, 8152275. కొత్తగూడెం - మధుర బస్తి; P7B6SGL7019689, 7720544, 7784931, 7875000, 7892407. నాగర్‌కర్నూల్; P21DGOL7843629, 7977530, 8082449, 8093020, 8167735, 8168971. సిద్ధిపేట్ - మెదక్ రోడ్; PU57SGL7829646, 7858674, 7913829, 8022593, 8048970. (13-08-24) ఆర్మూర్ - అంబేడ్కర్ చౌరాస్తా; PB56SGL7789017, 7818362, 7819194, 7879902, 7880300, 7899944, 7904213, 7930362, 8104513, 8133302. గజ్వేల్ - పీడ్చేడ్; PEJ6SGL7789804, 7817440, 7876034, 7969653, 7966059, 7966346, 8001016, 8000941, 8011098, 8028205, 8021061, 8025939, 8039321. హాలియా - దేవరకొండ మైన్ రోడ్; P96USGL7807254, 7807904, 7978217, 8052736, 8132492, 8130902, 8135408, 8135845, 8150533, 8169088. ఇబ్రాహింపట్నం; P19WSGL7634325, 7756901, 7833607, 7832832, 7832203, 7880884, 7879435, 7965885, 7968800, 8000492, 8017339, 8144784. కాగజ్‌నగర్ - పటేల్ రోడ్; P71MSGL7757864, 7879937, 7892848, 7928719, 7925397, 7954221, 8030542, 8120373, 8120142, 8138788, 8132646. మంచిర్యాల - హైదరాబాద్ రోడ్; P544SGL7829081, 7958900, 7991419, 7989833, 8029678, 8107578, 8157254, 8156245, 8173703. వనపర్తి - రాజీవ్ చౌక్; PU55SGL7790214, 7784497, 7793626, 7872088, 7887324, 7969545, 8028932, 8069018, 8103450, 8117578, 8133790. వరంగల్ - సూబేదారీ; PB55SGL7830379, 7844661, 7926557, 7938475, 7953340, 7977433, 7981959, 8014079, 8014519, 8050924. యెల్లందు - బుగ్గవాగు; P20QSGL7768517, 7807711, 7874399, 8100734, 8102292, 8167620. (14-08-24) బాన్స్‌వాడా - బస్ స్టాండ్; PCV9SGL7791917, 7814660, 7872033, 7966836, 8004169, 8012373, 8051918, 8091622, 8088366, 8093491. భోధన్ - నాందేడ్ మైన్ రోడ్; PEJ7SGL7818648, 7832213, 7860188, 7904086, 7927217, 7936586, 7969344, 8022124, 8068623, 8077733, 8078023, 8107129, 8131550, 8151538. భూపాలపల్లి - మైన్ రోడ్; PZ34SGL7799420, 7830670, 7828540, 7880649, 7893633, 7913019, 7994033, 7989961, 8056910, 8091147, 8133612, 8145430, 8167915. హుంస్నాబాద్ - అక్కన్నపేట్ చౌరాస్తా; P59MSGL7819943, 7996197, 7991932, 8003161, 8025232, 8039945, 8039608, 8079564, 8091906, 8108017, 8121326, 8115717, 8133505, 8144655, 8159003. ఖమ్మం - గాంధి చౌక్; PB54SGL7454818, 7730073, 7764396, 7836612, 7829201, 7842993, 7879311, 7952629, 8042341, 8042605, 8145201. కోరుట్ల; PV44SGL7830604, 7860980, 7858376, 7954527, 7959859, 7971382, 8068546, 8082340, 8089818, 8136457, 8175394. వరంగల్ - కేయూ క్రాస్ రోడ్; P592SGL7386276, 7627902, 7728444, 7875105, 7888726, 7957534, 7956787, 7980232, 8070185, 8104591, 8118793, 8130782, 8164641, 8170487. (16-08-24) గోదావరిఖని - కళ్యాణ్ నగర్; P6W4SGL7754413, 7828142, 7849431, 7890797, 7892001, 7901718, 7902029, 7918132, 8001639, 8093701, 8108068, 8143416, 8156477. నిజామాబాద్ - వినాయక్ నగర్; P561SGL7790744, 7799424, 7804547, 7799895, 7877572, 7914335, 7928575, 7943043, 7980519, 7977830, 8024378, 8030986, 8037449, 8096042, 8104226, 8130759, 8172494, 8168452, 8168718. పెద్దపల్లి - సుభాష్ నగర్; PZ33SGL7771312, 7801211, 7803713, 7814839, 7862151, 7899733, 7938729, 7977839, 7977592, 8027090, 8087953, 8118293, 8171303. సతుపల్లి - సూపర్ మార్కెట్; P94HSGL7776395, 7771433, 7777030, 7776070, 7777515, 7775785, 7914499, 7914682, 7980999, 8012771, 8012512, 8104047, 8172925. (17-08-24) గద్వాల్ - రాజీవ్ మార్గ్; P4J7SGL7464924, 7540154, 7626975, 7659936, 7731185, 7794375, 7862791, 7969240, 8022736, 8055454, 8103368, 8105516, 8158862, 8174848. కరీంనగర్ - సీవీఆర్ఎస్ రోడ్; P565SGL7789178, 7794330, 7878331, 7880587, 7937235, 7969366, 8010188, 8010639, 8010283, 8035119, 8055331, 8082121, 8119693. మిర్యాలగూడ; P7B7SGL7643994, 7772667, 7798953, 7916768, 7919121, 7938653, 7967624, 8015988, 8011278, 8024693, 8024527, 8051112, 8101264, 8158431, 8158580, 8169972. (20-08-24) ఖమ్మం - జమ్మిబండ రోడ్; P546SGL6155840, 7789210, 7815280, 7857033, 7857280, 7860620, 7899125, 7925467, 7940575, 7960961, 7958172, 7990195, 8035214, 8094040, 8129035, 8142917, 8150583, 8149998, 8160722, 8167487, 8168437. (21-08-24) కామారెడ్డి - నిజామ్‌సాగర్ రోడ్; P86QSGL7758658, 7760655, 7757271, 7803716, 7806220, 7798244, 7815924, 7813889, 7836364, 7835621, 7832938, 7860884, 7860327, 7856252, 7881760, 7872904, 7874934, 7876943, 7905476, 7901484, 7901171, 7914243, 7926710, 7926984, 7927115, 7927113, 7927269, 7943099, 7957452, 7958160, 7953738, 7977522, 7979728, 7983165, 7980024, 7994897, 7993294, 7994584, 8000906, 8004692, 8009675, 8028799, 8025009, 8028386, 8027777, 8040188, 8036530, 8037388, 8071396, 8063171, 8082506, 8075971, 8096445, 8095388, 8095024, 8092521, 8095190, 8095005, 8094823, 8095468, 8106991, 8124086, 8124110, 8118194, 8117551, 8122678, 8131873, 8135307, 8135484, 8135986, 8130358, 8148361, 8149540, 8147276, 8151301, 8147687, 8147939, 8161844, 8161411, 8175826. నర్సంపేట్ - జయ్ శ్రీ థియేటర్; P23DSGL7864235, 8057014, 8156410. పట్టన్‌చెరు; PY29SGL7813602, 7902693, 7966269. తాండూర్ - ఇందిరా చౌక్; PDA6SGL8089813. (22-08-24) జనగాం - బాలాజీ నగర్; PZ29SGL7758464, 7775218, 7771483, 7786115, 7829631, 7844158, 7903867, 7970356, 8078390, 8081287, 8135241. నల్గొండ; P558SGL7754923, 7848728, 8078902. సదాశివపేట్ - రాచయ్య నగర్; P91HSGL7784039, 7799337, 7820096, 7829129, 7872964, 7888320, 7958793, 7952365, 8043012, 8080720. శంషాబాద్; PY30GOL7850875, 7978084, 8091654, 8147947. (23 08-24) భద్రాచలం - ఆర్‌టీసీ బస్ స్టాండ్; PEK5SGL7769546, 7829476, 7836994, 7846752, 7863003, 7918404, 7927091, 7981577, 7990570, 8030695, 8027209, 8030883, 8068124, 8091029, 8120995, 8138422, 8148220, 8175892. నిర్మల్ - గంగా కాంప్లెక్; PU60SGL7756052, 7760590, 7761054, 7836087, 7842309, 7849803, 7908046, 7905000, 7967904, 7994628, 8002435, 8015465, 8027491, 8078423, 8091705, 8124139, 8116138, 8157895, 8156411, 8167678. సహద్‌నగర్ - వెంకటేశ్వర కాలోనీ; P22DGOL5973848, 7772248, 7770803, 7794617, 7792703, 7806925, 7798099, 7805921, 7800774, 7815458, 7855633, 7902064, 8000048, 8015135, 8028159, 8040362, 8053572, 8052906, 8081880, 8092536, 8109420, 8131750, 8134584. సంగారెడ్డి; P4D3SGL7757177, 7775907, 7832404, 7915210, 7926923, 7938771, 7939334, 7954068, 7976988, 7991338, 8010286, 8021622, 8025088, 8067429, 8062278, 8074940, 8091104, 8130277, 8143258, 8168454. వరంగల్ - స్టేషన్ రోడ్; P04ISGL7831740, 7829994, 7855845, 7855436, 7855975, 7855673, 7874929, 7899576, 7929539, 7937883, 7936780, 7968134, 7995857, 8011428, 8021532, 8146769, 8148276, 8146139, 8173765, 8173583, 8173193, 8174062.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

మహత్తర కార్యాలను సాధించలేనివారు, వాటి మంచిచెడులను గురించి చర్చించరాదు.

-ఫిలిప్ మాసింగర్

# ఉన్మాదానికి అంతమెప్పుడు?

భారతదేశం సంస్కృతీ సంప్రదాయాలకు పుట్టినిల్లుగా పదేపదే ఎంతో గొప్పగా చెప్పుకుంటూనే ఉంటాం. కానీ సమాజంలో పూజ్యనీయులైన మహిళల రక్షణవిషయంలో చెప్పుకోదగ్గ గౌరవ మర్యాదలతో ప్రవర్తించలేకపోతున్నాం. చట్టం తన పని తాను చేసుకుపోతుందని పాలకులు ఎంతగా చెప్తున్నా చట్టాలు కానీ, అధికారులు కానీ తమను ఏమీ చేయలేవనే ధీమాతో మహిళలపై నేరాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. వాస్తవంగా చదువు సంధ్యలు పెరిగేకొద్దీ విజ్ఞానం ఆర్జించే కొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పు రావాలి. సభ్యతా సంస్కారం మరింత పెరగాలి. దురదృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా తిరోగమిస్తున్నామేమోననిపిస్తున్నది. ఈరాష్ట్రం,ఆరాష్ట్రమని కాదు దేశవ్యాప్తంగా మహిళలపై అఘాయిత్యాలు, హత్యలు, వేధింపులు నిరాటంకంగా కొనసాగుతున్నాయి. మొన్న మహారాష్ట్రలో జరిగిన సంఘటన పరిశీలిస్తే హృదయం ద్రవించకమానదు. మహారాష్ట్రలోని సింధుదుర్గ్ జిల్లాలో అమెరికాకు చెందిన యాభైయేళ్ల మహిళను గుర్తుతెలియని వ్యక్తులు నిర్మానుష అటవీ ప్రాంతంలో చెట్టుకు ఇనుప గొలుసుతో కట్టివేసివెళ్లిపోయిన సంఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపింది. ఆమె ఎన్నో రోజులు తిండి, నీరు లేక నీరసించి ప్రాణం పోయే చివరి దశలో ఉండగా పశువుల కాపరులు చూడడంతో వారు పోలీసులకు సమాచారంఇచ్చారు. పోలీసులు రంగంలోకి దిగి మృత్యువుతో పోరాడుతున్న ఆమెను హుటావుటిగా గోవా వైద్యకళాశాల ఆస్పత్రికి తరలించి చికిత్సకు ఏర్పాట్లు చేశారు.రెండు రోజులైనా ఇంకా ఆమె మాట్లాడే పరిస్థితిలో లేదు. అయితే తన పేరు లలితా కయీకుమారి అని తనను తన మాజీ భర్తే ఇలా అడవిలోకి తీసుకొచ్చి చెట్టుకు కట్టివేసి వెళ్లాడని గత నలభైరోజులుగా ఆహారం తీసుకోలేదని,ఒక కాగితంపై రాసి చూపించినట్లు పోలీసులు పేర్కొన్నారు. మహిళ రాసిన నోట్ ఆధారంగా పోలీసులు ఆమె మాజీ భర్తపై కేసు నమోదు చేశారు. ఆమె బాగా నీరసించి ఉండడంతో వాగ్మూలం ఇచ్చే పరిస్థితిలో లేదని, ఆరోగ్యం మెరుగుపడిన తర్వాత వాగ్మూలాన్ని అధికారికంగా నమోదు చేస్తామని పోలీసులు చెప్పారు. ఏదిఏమైనా మరో, ఒకటి రెండు రోజులు ఆ పశువుల కాపరులకు ఆమె కన్పించకపోతే ఆమెప్రాణం అనంతవాయువుల్లో కలిసిపోయి ఉండేది. ఏవైన జంతువులు ఆమె శరీరాన్ని భక్షించి ఉంటే ఆధారాలు కూడా లేకుండాపోయేవి. అదృష్టవశాత్తు ఆ పశువుల కాపరులు అటు వెళ్లి చూడడంతో ఈసంఘటన వెలుగులోకి వచ్చింది. ఇక తెలంగాణలో మొన్న ఢిల్లీ నిర్భయ ఘటన తలపించేలా దారుణం జరిగింది. కదులుతున్న ఒకప్రైవేట్ బస్సులో మహిళపై ఆ వాహన డ్రైవర్లలో ఒకడు అత్యాచారానికి పాల్పడ్డాడు. సోమవారం రాత్రి ముప్పైఐదు మంది ప్రయాణికులతో ఆదిలాబాద్ జిల్లా నిర్మల్ నుంచి హైదరాబాద్ మీదుగా ప్రకాశం జిల్లా పామూరుకు బయల్దేరిన బస్సులో తొమ్మిదేళ్ల కూతురు తోసహా ఇరవైఏడేళ్ల మహిళ బస్సుఎక్కింది. అర్ధరాత్రి పన్నెండు గంటల ప్రాంతంలో ప్రయాణికులంతా గాఢనిద్రలో ఉన్న సమయంలో బాలికతో కలిసి నిద్రిస్తున్న మహిళపై డ్రైవర్ అత్యాచారానికి యత్నించాడు. నిద్రలో నుంచి లేచిన ఆమె షాక్‌లో నుంచి తేరుకునేలోపే నోట్లో బెడ్‌షీట్లు కుక్కి అరవకుండా చేసి అత్యాచారానికి పాల్పడ్డాడు. తనకు జరిగిన ఘోరాన్ని తోటి ప్రయాణికులతో చెప్పుకుని వారి సహాయంతో డైల్ 100కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇచ్చింది. అప్రమత్తమైన పోలీ సులు ఆ బస్సును చేజ్ చేసి హైదరాబాద్‌లోని తార్నాక మెట్రో స్టేషన్ వద్ద పట్టుకున్నారు. కానీ అప్పటికే నిందితుడు మెట్టుగూడ చౌరస్తాలో బస్సులో నుంచి దూకి పారిపోయినట్లు ప్రయాణికులు చెప్పారు. బస్సును సీజ్ చేశారు. వైద్యపరీక్షల నిమిత్తం బాధితురాలిని గాంధీ ఆస్పత్రికి తరలించారు. నిందితుడిని మంగళవారం అదుపు లోకి తీసుకున్నట్లు తెలుస్తున్నది. ఇక హైదరాబాద్‌లోని ఒక సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని సామూహిక అత్యాచారానికి గురైంది. బాల్యస్నేహితుడని నమ్మి వచ్చిన ఆమెను బలవంతంగా మద్యం తాగించి అపస్మారక స్థితిలో ఉండగా ఆ స్నేహితుడితోపాటు మరొకరిని పిలిపించి అత్యాచారం చేయించినట్లు ఆమె పోలీసు స్టేషన్‌లో సోమవారం రాత్రి ఫిర్యాదు చేసింది. ఇక నల్గొండ జిల్లాలో శాలిగౌరారం మండలం శాలి లింగోటం గ్రామంలో సోమవారం మానసిక దివ్యాంగురాలిపై ఒక దుండగుడు లైంగిక దాడికి పాల్పడిన సంఘటన చోటుచేసుకున్నది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో తెలిసిన యువకుడే ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు ఆ యువతి తల్లిదండ్రులతో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఇక ఒక యువతిని నమ్మించి లైంగిక దాడికి పాల్పడి విదేశాలకుపారిపోతున్న నిందితుడిని హైదరాబాద్ మహంకాళి పోలీసులు అరెస్టు చేసి మంగళవారం రిమాండ్‌కు తరలించారు. ఇలాంటి సంఘటనలు ఎన్నో చోటుచేసుకుంటున్నాయి. కులాంతర ప్రేమ పెళ్లిళ్లపై జరుగుతున్న అమానుషత్వంలో ఎందరో యువతీ యువకులు తమకు తాముగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అలాగే ప్రేమ వివాహాల పేరుతో జరుగుతున్న మోసాలు అన్నీఇన్నీ కావు. వేధింపుల గూర్చి చెప్పక్కర్లేదు. ఈ విషసంస్కృతి పెరిగిపోతుందనేందుకు పోలీసుల రికార్డులే అద్దంపడుతున్నాయి. నిర్భయ చట్టం కూడా ఏమీ చేయలేకపోతున్నది. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర పాలకులు చట్టాలు చేసి చేతులు దులుపుకోకుండా ఆచరణకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయాలి.

అధికారం నిలుపుకోలేనివారు వేరొకరిపై అధికారం చూపడం భావ్యంకాదు.



ఆస్కార్‌వైల్డ్

ఓ మర్రిగింజ మహావృక్షమైనట్టే, చిత్తశుద్ధితో చేసే చిన్న సత్కార్యం మహా ఫలితాలను ఇస్తుంది.



కె. స్టాన్లీ

# ప్రమాదం అంచున సింగరేణి!

**రాష్ట్రంలో సింగరేణి ప్రధానమైన ప్రభుత్వరంగ సంస్థ, ఇది లక్షలాది కార్మికులతో లాభాలు ఆర్జిస్తూ ముందు కు నడుస్తుంది. ఈ సింగరేణి సమస్య కేవలం ఆ ప్రాంత ప్రజల అభివృద్ధితో మాత్రమే ముడిపడి లేదు. దానితోపాటు కొనుగోలు శక్తి పెంచేందుకు ఇది ఉపయోగకరంగా ఉంది. విద్య, ఉపాధి సంస్కృతిపరంగా పెనవేసుకొని అభివృద్ధికి దోహదపడే సంస్థ. ఇంత ప్రాముఖ్యత కలిగిన సింగరేణి సంస్థను వేలం పాటలను నిర్వహించడం ద్వారా ప్రైవేటీక రించడం ఎంత మాత్రం తగదు. ప్రైవేటీకరణ వల్ల ఆ సంస్థతోపాటు లక్షలాది కార్మిక కుటుంబాల మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుంది. వాస్తవంగా ప్రభుత్వమే పూను కొని సింగరేణి బొగ్గుతవ్వకాలు జరిపితే ఉత్పత్తి కారుచౌకగా లభిస్తుంది. విద్యుత్ ఉత్పత్తి కూడా ధారాళంగా, చౌవకగా లభిస్తుంది. దానితో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు అదనపు ఆదాయం మెండుగా సమకూరుతుంది.**

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్

ఇప్పుడు కేంద్రంలో బిజెపి, తెలంగాణ రాష్ట్రంలో మొన్నటి దాకా బిఆర్ఎస్, నేడు కాంగ్రెస్ పార్టీల పేరు మాత్రమే వేరు. కానీ వారి లక్ష్యం కార్యాచరణ మాత్రం ఒకటే. ఇక్కడ అన్నిపార్టీల లక్ష్యం ప్రభుత్వరంగ సంస్థలను తెగనమ్మడం, కార్పొరేట్ సెక్టార్‌కు ఊడిగం చేసి వారికి లాభాలు సమకూర్చి తరించటం. గతంలో కార్మికుల సంక్షేమం, వారి భద్రత కోసం పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ప్రభుత్వరంగ సంస్థలకు కొన్ని ఉత్పత్తులను రిజర్వు చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక ఉపయోగకరమైన చట్టాలు చేసింది. కానీ 1990 తర్వాత ప్రభుత్వ విధానాల్లో మౌలికంగా మార్పు వచ్చింది. సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ, ఆర్థిక విధానాలతో, మార్కెట్ల అన్వేషణతో మొదలైంది. గాట్ ఒప్పంద నియమాలు, వరల్డ్ బ్యాంక్ ఆర్థిక నియమాల నియంత్రణ, ఇంటర్ నేషనల్ మానిటరీ ఫండ్ రుణాలు, వాటి అనువర్తిత నియమాలు, పివి నరసింహారావు, మన్మోహన్‌సింగ్ అమలు చేసిన ఆర్థికనియమ, నిబంధనలే ఆ తరువాత బిజెపి ప్రభుత్వం కూడా అనుసరిస్తూ వస్తుంది. పార్టీలు, సిద్ధాంతాలు, పార్టీ గుర్తులు మాత్రం వేరు. అనుసరించే ఆర్థిక విధానం ఒక్కటే. చంద్రబాబు ఈ ఆర్థిక విధానాలను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత వేగంగా అమలు చేశారు. వరల్డ్ బ్యాంకు, ఐఎంఎఫ్ సంస్థలకు దేశంలో బ్రాండ్ ఎంబాసిడర్‌గా సిఇఓ పేరు పొందారు. వీరి జెండాలు కేంద్రంలో కానీ, రాష్ట్రాలలో కానీ వేర్వేరు. కానీ అజెండా మాత్రం ఒక్కటే. ఈ నేపథ్యంలోనే సింగరేణి ప్రైవేటీకరణ సమస్యను చూడాలి. మొదటి కాప్టివ్ మైనింగ్ పేరుతో కోల్ ఇండియా, సింగరేణి నుంచి కోల్ కొనకుండా తానే ఉత్పత్తి చేసుకొనేందుకు అవకాశం కల్పించింది. ఆ తర్వాత నెమ్మదిగా సాధారణ బొగ్గు తవ్వకాల్లో కూడా ప్రైవేట్ సంస్థలకు చొరబాటుకు దారి చూపి ఆపై వెసులుబాటు కల్పించింది. లీజ్ ఒప్పంద విధానాల్లో సులభతరంగా మార్పులు చేసింది. కేంద్రంలో మోడీ ప్రభుత్వం గత పదేళ్లుగా దూకుడుగా ప్రైవేటీకరణ విధానాలను అమలు చేస్తుంది. అందులో భాగంగా సింగరేణిలో 2021లో మరో దుర్మార్గ చట్టాన్ని తీసుకొచ్చింది. బొగ్గువేలం పాటలో నెగ్గిన వారికి ఎలాంటి కండిషన్లు లేకుండా ఆ చట్టం పూర్తి స్వేచ్ఛను ఇచ్చింది. కార్మికుల భద్రత, సంక్షేమం, పర్యావరణ సంరక్షణ మొదలైన సమస్యను ఏమైనప్పటికీ ఇవేవీ ముఖ్యంకాదు. వారికి కేవలం లాభాలు దండుకోవటమే లక్ష్యం. రాష్ట్రంలో సింగరేణి ప్రధానమైన ప్రభుత్వరంగ సంస్థ, ఇది లక్షలాది కార్మికులతో లాభాలు ఆర్జిస్తూ ముందుకు నడుస్తుంది. ఈ సింగరేణి సమస్య కేవలం ఆ ప్రాంత ప్రజల అభివృద్ధితో మాత్రమే ముడిపడి లేదు. దానితోపాటు కొనుగోలు శక్తి పెంచేందుకు ఇది ఉపయోగకరంగా ఉంది. విద్య, ఉపాధి సంస్కృతిపరంగా పెనవేసుకొని అభివృద్ధికి దోహదపడే సంస్థ. ఇంత ప్రాముఖ్యత కలిగిన సింగరేణి సంస్థను వేలం పాటలను నిర్వహించడం ద్వారా ప్రైవేటీక



రించడం ఎంత మాత్రం తగదు. ప్రైవేటీకరణ వల్ల ఆ సంస్థతోపాటు లక్షలాది కార్మిక కుటుంబాల మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుంది. వాస్తవంగా ప్రభుత్వమే పూనుకొని సింగరేణి బొగ్గుతవ్వకాలు జరిపితే ఉత్పత్తి కారుచౌకగా లభిస్తుంది. విద్యుత్ ఉత్పత్తి కూడా ధారాళంగా, చౌవకగా లభిస్తుంది. దానితో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు అదనపు ఆదాయం మెండుగా సమకూరుతుంది. కార్మికుల, ప్రజల ప్రాధాన్యతను పక్కనపెట్టి బొగ్గుబ్లాకును వేలం వేయడం దారుణం. ఒకరి వ్యాపార ప్రయోజనాల కోసం, బడా కార్పొరేట్ల లాభాల కోసం లక్షలాది కార్మికుల, వారిపై ఆధారపడ్డ ఇతర ప్రజల పొట్టలు కొట్టడం దారుణం. ఈ దురాగతాన్ని వామపక్షాలతోపాటు ఇతర విపక్షాలు కూడా ఉమ్మడిగా అడ్డుకోవాలి. పాలకుల విధానాల వల్ల కోల్ ఇండియా, సింగరేణికి ఎలాంటి హక్కులు లేకుండా మిగతా వాటి లాగానే వేలం పాటలో పాల్గొనాలి. యూపిఎ ప్రభుత్వ కాలంలో కోల్ ఇండియా 10 శాతం వాటాలు అమ్మితే, కేంద్రప్రభుత్వం మరో 29 శాతం వాటాలను అమ్మిది. క్రమంగా వాటికున్న హక్కులను నిర్వీర్యం చేయడం, తెలంగాణ వరప్రదాయని సింగరేణిని కార్పొరేట్ల చేతుల్లో పెట్టడం దాని లక్ష్యంగా ఉంది. ఆ విధానాలకు వ్యతిరేకంగా 2003 లో సింగరేణి 15 రోజులపాటు సమ్మె చేసింది. ఆ తర్వాత అనేక పోరాటాలు జరిగాయి. అయినా పాలకులు పెడచెవిన పెడుతున్నారు.మోడీ ప్రభుత్వం నగరీకరణ పేరుతో, ప్రైవేట్ వాళ్లకు విపరీత రాయితీలు ఇచ్చింది. బొగ్గు దిగుమతుల మీద సుంకం రద్దు చేసింది. వీటితోపాటు దేశంలో బొగ్గు వినియోగించే సంస్థలన్నీ 10 శాతం దిగుమతి చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిబంధనలు కూడా విధించింది. ఆ విధంగా దిగుమతుల రూపంలో బొగ్గు కొనేందుకు అవకాశం కల్పించింది. దీంతో టన్ను బొగ్గు రూ. 3,500 నుంచి రూ.4000కి ఇచ్చే సింగరేణి బొగ్గును కాదని అనివార్యంగా ఎపి ప్రభుత్వం గతంలో టన్నుకు రూ.18వేల రూపాయలు చొప్పున ఏడు లక్షల టన్నుల బొగ్గు దిగుమతి ఒప్పందం చేసుకుంది. అలాగే సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం జెన్‌కో, ఎన్‌టిపిసి, రూ.30వేల కోట్ల బకాయిపడ్డాయి. అయినా సింగరేణి లాభాల్లోనే ఉన్నదన్న విషయాన్ని మర్చిపోవద్దు. విద్యుత్ ఉత్పత్తిలోనూ ప్రైవేట్ శక్తుల ప్రయోజనాలనే ప్రభుత్వం చూస్తుంది. తద్వారా ఛార్జీలు పెరుగుతాయి. ప్రభుత్వ ఖజానా మీద కూడా ప్రభావం ఉంటుంది. గోదావరి నదీ పరివాహక ప్రాంతంలో సింగరేణి సంస్థ సొంత ఖర్చులతో అనేక ప్రాంతాల్లో సర్వే చేసి బొగ్గు బ్లాక్‌లను గుర్తించింది. ఆపై బొగ్గు ఉత్పత్తిని కూడా చేపట్టింది. 'శ్రావణ పల్లి'లో కూడా ఆ రకంగానే బొగ్గు తవ్వకాలు చేపట్టాలి. కానీ వేలం పాటల ద్వారా దక్కించుకోవాలని ప్రభుత్వం నిర్దేశిస్తుంది. గత ప్రభుత్వం కూడా ఇదే బాటలో నడిచి వేలం పాట ద్వారానే ప్రైవేట్ వారికి ఇచ్చేశారు. దీనివల్ల సింగరేణికి పని లేకుండాపోతుంది. క్రమంగా సింగరేణి నష్టాల్లోకి జారుకుంటుంది. వేలాన్ని రద్దు చేయాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. సింగరేణిని ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటీకరించబోమని ఒకవైపు కేంద్ర మంత్రి చెపుతూనే మరోపక్క వేలం పాటలు పెట్టడం ఎందుకు? ఇది ప్రజలను పక్కదారి పట్టించడం కాదా! రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి పరిరక్షణ కోసం కేంద్రప్రభుత్వంపై తీవ్రంగా ఒత్తిడి తేవాలి. ప్రస్తుత రాష్ట్ర శాసనసభ సమావేశాల్లో ఏకగ్రీవ తీర్మానం చేయాలి. ●

# వానకాలం వ్యాధుల పట్ల జర జాగ్రత్త!

మోటె చిరంజీవి

ఎంతోకాలంగా ఎదురు చూసిన రుతుపవనాలు వచ్చాయి. వేసవితాపం నుండి ఉపశమనం పొందినప్పటికీ కురిసే వర్షం ఆహ్లాదకరంగా ఉన్నప్పటికీ రుతుపవనాల నుండి మనల్ని మనం జాగ్రత్తగా రక్షించుకోవడం చాలా ముఖ్యం. వర్షం మీకు మీ కుటుంబానికి తీవ్రమైన ఆరోగ్య ప్రమాదాలను కలిగించే వైరస్‌లు, అంటువ్యాధులను కూడా పుష్కలంగా తీసుకువస్తుంది. తేమతో కూడిన వాతావరణం, భారీవర్షాలు, గాలులతో కూడిన వాతావరణం అనేక అంటువ్యాధులను వ్యాప్తి చేస్తాయి. వర్షాకాలంలో మన రోగనిరోధక వ్యవస్థలు బలహీనపడతాయి. ఇది నీటి ద్వారా సంక్రమించే వ్యాధులు పెరగడానికి దారితీస్తుంది. వర్షాకాలంలో అనేక వైరస్‌లు,బ్యాక్టీరియా, ఇతర వ్యాధులు వచ్చే ప్రమాదం ఇతర సీజన్‌లతో పోలిస్తే రెట్టింపు అవుతుంది. పెరిగిన గాలితేమ, తేమబూజు, శిలీంధ్రాలు, బ్యాక్టీరియాతో సహా సూక్ష్మజీవుల పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. అలాగే ప్రమాదకరమైన సూక్ష్మక్రిములు, అనేక రకాల వ్యాధుల వ్యాప్తికి దారితీస్తుంది. అనేక రుతుపవన వ్యాధులు ఆరోగ్యంపై గణనీయమైన ప్రతికూల ప్రభావాన్ని చూపే వరకు నిర్ధారణ చేయలేరు. ముందస్తుగా గుర్తించడం, కొన్ని ప్రాథమిక నివారణ, పరిశుభ్రత విధానాలు ఈకాలంలో సురక్షితంగా ఉంచుతాయి. కానీ ఈ సీజన్లో వ్యాధుల ప్రమాదం ఎక్కువ. వాస్తవానికి వర్షాకాలంలో తేమ చాలా ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల బ్యాక్టీరియా, వైరస్‌లు వేగంగా పెరగడం ప్రారంభిస్తాయి. అటువంటి పరిస్థితిలో నీరు, ఆహారం, దోమల నుండి వ్యాధుల సంక్రమణ పెరుగుతుంది. వర్షాకాలంలో వేగంగా వ్యాప్తిచెందే వ్యాధులు కొన్ని ఉన్నాయి. ముఖ్యంగా పిల్లలే కొన్ని ఇన్ఫెక్షన్ల బారిన త్వరగా పడుతుంటారు.



అందుకే పిల్లలను వానాకాలంలో చాలా జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం ఉంది. వర్షాకాలంలో నీరు పేరుకుపోయి దోమలు ఎక్కువగా పెరుగుతాయి. దీనివల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది. ఇవి దోమకాటు ద్వారా వ్యాపించే ప్రమాదకరమైన వ్యాధులు. వైరస్ ఇన్ఫెక్షన్లు, ఫంగల్ ఇన్ఫెక్షన్లు, బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు, పొట్ట ఇన్ఫెక్షన్లు, పాదాల ఇన్ఫెక్షన్లు వంటి వ్యాధులు కూడా ఈ కాలంలో చాలా సాధారణం. ఇవన్నీ వైరస్ సోకిన వ్యక్తి నుంచి మరొకరికి సులభంగా చేరే వైరల్ ఇన్ఫెక్షన్లు. ముఖ్యంగా పిల్లలకు ఇవి త్వరగా సోకుతాయి. జలుబు, ఫ్లూ, ఇన్ఫ్లుయేంజా, జ్వరం,గొంతునొప్పి, ఇతర గాలి ద్వారా వచ్చే ఇన్ఫెక్షన్లు కూడా వానాకాలంలో సీజన్లో పెరుగుతాయి. ఇవన్నీ అంటువ్యాధులు. నీటి ద్వారా వ్యాపించే వ్యాధులు వర్షాకాలంలో డయేరియా, కామెర్లు, హైపటైటిస్ ఎ, టైఫాయిడ్, కలరా, పొట్ట సంబంధిత ఇన్ఫెక్షన్లు నీటి ద్వారా వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. మురికినీటి వల్ల పైన చెప్పిన వ్యాధులు త్వరగా వస్తాయి. వానాకాలంలో న్యూమోనియా వంటి వ్యాధులు వేగంగా పెరుగుతాయి. వాస్తవానికి న్యూమోనియా ఉన్న బ్యాక్టీరియా, వైరస్‌లు గాలిలో ఉంటాయి. ఇది శ్వాస సమయంలో శరీరంలోకి చేరిపోతాయి. అలా పిల్లలకు త్వరగా సోకుతుంది. దీనివల్ల ఊపిరితిత్తులు గాలితో నిండిపోయి వాపు సమస్య కూడా వస్తుంది. డెంగ్యూ తదితర వ్యాధులు సోకినప్పుడు ఈ సీజన్లో పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఇవ్వాలి. వర్షాకాలంలో వచ్చే జబ్బుల బారినపడి ఆస్పత్రుల చుట్టూ తిరగడం కంటే ముందే మేలుకొని జాగ్రత్తలు తీసుకోవడం మేలు. అన్ని విధాలుగా జాగ్రత్తలు పాటించినట్లయితే వివిధ వ్యాధుల నుండి మనల్ని మనం రక్షించుకోవచ్చు.

# ఇన్సూరెన్స్ ప్రీమియంకు పన్నురాయితీ అవసరం

జి.కిషోర్‌కుమార్

కేంద్ర ఆర్థిక మంత్రి బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన సందర్భంలో బీమా పరిశ్రమకు సంబంధించిన కీలకమైన వివిధ అంశాలను ప్రస్తావించడం గమనార్హం. అంతర్జాతీయ బీమా మార్కెట్ పోకడలు, రాబోయే దశాబ్ద కాలంలో భారతదేశ ఇన్సూరెన్స్ మార్కెట్ వేగవంతంగా వృద్ధి చెందేందుకు ఉన్న అవకాశాలు, సాధారణ బీమా, వ్యవసాయ బీమా, ఇన్సూరెన్స్ పరిశ్రమ నియంత్రణా సంస్థగా ఉన్న 'ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ' బీమారంగానికి సంబంధించి తీసుకువస్తున్న అనేక నియంత్రణా మార్పుల గురించి ఆర్థిక సర్వేలో నివేదించారు. అంతర్జాతీయంగా ఆర్థిక వృద్ధిరేటు మందగమనంలో ఉండటం, ప్రస్తుతం నెలకొని ఉన్న ద్రవ్యోల్బణ పరిస్థితులు బీమా రంగానికి పలు సవాళ్లుగా నిలిచాయి. అధిక ద్రవ్యోల్బణం, కొవిడ్ విపత్తు వంటికారణాలు అంతర్జాతీయంగా పలు ఇన్సూరెన్స్ కంపెనీలరిజర్వ్ నిధులపై ప్రతికూల ప్రభావాన్ని చూపాయి. వస్తు ఉత్పత్తుల ద్రవ్యోల్బణం సేవల రంగానికి విస్తరించడంతో పరిస్థితి మరింత జటిలమైంది. ప్రపంచ బీమా మార్కెట్‌కు సంబంధించి, స్విస్‌రీ సంస్థ నివేదిక 2023 ప్రకారం ప్రీమియం ఆదాయం వృద్ధిరేటు 2021లో3.4శాతం ఉండగా,2022లో 1.1 శాతంగా ఉంది.సాధారణ బీమా పరిశ్రమ మాత్రం ప్రీమియం ఆదాయంలో 0.5 శాతం వృద్ధి నమోదు చేసింది. 2023వ సంవత్సరంలో ఆర్థిక వృద్ధిరేటు,పెరుగుతున్న మధ్యతరగతి, నూతన ఆవిష్కరణలు, నియంత్రణా వ్యవస్థల మద్దతు వంటి కారణాలతో భారతదేశ బీమా మార్కెట్ వృద్ధిని నమోదు చేసిందని ఆర్థిక సర్వే పేర్కొంది. 2023 ఆర్థిక సంవత్సరంలో జీవిత బీమా వ్యాప్తి మూడు శాతంగా, సాధారణ బీమా వ్యాప్తి ఒకశాతానికి పరిమితమైనది. బీమా సాంద్రతకు సంబంధించి జీవిత బీమా రంగంలో 2023 నాటికి 92యూఎస్ డాలర్స్‌గా సాధారణ బీమాకు సంబంధించి 70 యూఎస్ డాలర్స్‌గా ఉంది. కొవిడ్ అనంతరం కొంతమేరకు స్థిమితపడిన సాధారణ బీమాపరిశ్రమ 2023 ఆర్థికసంవత్సరానికి 7.7శాతం వృద్ధిరేటుకు పరిమితమైంది. తక్కువ ఆదాయం ఉన్నవారు ఆదాయఖర్చులలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ పెరుగుతున్న మధ్యతరగతి, అవసరాలనుగుణంగా ఖర్చుపెట్టే పద్ధతులలో వస్తున్నమార్పులు, ఆయుష్మాన్ భారత్ వంటి ప్రభుత్వ పథకాల ద్వారా 34.2 కోట్ల మంది ప్రజానీకానికి హెల్త్‌కార్డులు జారీచేయడం వంటి వాటి వలన ఆరోగ్యబీమా ప్రీమియం వృద్ధిరేటు సాధ్యపడింది. సాధారణ బీమా మార్కెట్‌లో 12శాతం మేరకు ప్రీమియం ఆదాయం వ్యవసాయ బీమా మార్కెట్‌దే. 2024 నుండి సరాసరి 2.5శాతం మేరకు పెరుగుదల ఉంటుందని అంచనా. పంటల బీమాకు సంబంధించి వివిధరకాల పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, శాటిలైట్ ఆధారిత సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి పంటల బీమాను విస్తృతంగా వర్తింపచేస్తామని కూడా ఆర్థిక సర్వేలో ప్రతిపాదించారు. 2047 నాటికి అందరికీ బీమా సౌకర్యం అనే నినాదంతో ప్రభుత్వం, ఐఆర్‌డిఎఐ అందరికీ బీమాసౌకర్యాన్ని వర్తింపచేసేందుకు అనేక చర్యలు తీసుకుంటోందని నివేదికలో ఉటంకించారు. దీనిలో భాగంగానే బీమా సుగమ్, బీమా వాహక్, బీమా విస్తార్ వంటి వివిధ పథకాలను గ్రామీణ,



పట్టణ ప్రజానీకానికి ఇన్సూరెన్స్‌సౌకర్యాన్ని అందించేందుకు ప్రత్యేకంగా రూపొందించామని పేర్కొన్నారు.అయితే పడిపోతున్న ప్రజల నిజఆదాయస్థాయి,క్షీణిస్తున్న ప్రజలకొనుగోలు శక్తి వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోలేదు. భారతదేశ బీమా వ్యాపారాన్ని అంతర్జాతీయ విపణిలో విస్తరించేందుకు రీ ఇన్సూరెన్స్ రంగంలో అనేకమార్పులు చేపట్టారు. విదేశీ రీ ఇన్సూరెన్స్ బ్రాంచ్‌ల పెట్టుబడి మొత్తాన్ని 12.2 మిలియన్ డాలర్ల నుంచి 6.1మిలియన్ డాలర్లకు కుదించామని, అంతర్జాతీయ విపణిలో పోటీకితట్టుకుని నిలబడేలా అంతర్జాతీయ ఆర్థిక సేవలను అందించే ఇన్సూరెన్స్ కార్యాలయాల విధి విధానాలను సులభతరం చేశామని, దీనిలో భాగంగా 167 సర్క్యులర్‌లను రూపొందించడంతోపాటుగా 78నిబంధనలలో మార్పులుచేసి 28గా ఏకీకృతం చేశామని పేర్కొన్నారు. వివిధ ఇన్సూరెన్స్ కంపెనీలకు నిబంధనలను సులభతరం చేయడంలో భాగంగా నూతన పథకాలను ప్రవేశపెట్టేటప్పుడు ముందు అనుమతులు తీసుకుని తర్వాత ప్రవేశపెట్టే పద్ధతి నుండి ముందు ప్రవేశపెట్టి తర్వాత అనుమతులు తీసుకునే విధంగా మార్పులు చేశారు. ఫలితంగా మార్కెట్‌లో వస్తున్న మార్పులకనుగుణంగా వివిధ ఇన్సూరెన్స్ కంపెనీలు తమ పథకాలను త్వరితగతిన ప్రవేశపెట్టడానికి అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు.బీమా నియంత్రణా సంస్థ చేస్తున్న అనేక మార్పులు ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అనుకూలంగా ఉన్నాయనే విమర్శను తోసిపుచ్చలేం. ఆరోగ్యబీమా వంటి పథకాలలో ఉన్న కఠిన నిబంధనలను తొలగించి పాలసీదారులు తమ ప్రయోజనాలకి అనుగుణంగా పథకాలను ఎంపిక చేసుకునే విధంగా సులభతరం చేయడం జరిగిందని పేర్కొన్నప్పటికీ ఆరోగ్యబీమా ప్రీమియంపై 18శాతం జిఎస్టీని విధించడం ప్రభుత్వ బాధ్యతారాహిత్యం. పట్టాదారుడు తాను చేసిన ఇన్సూరెన్స్ పాలసీ కవరేజికిసంబంధించిన వివరాలను తెలుసుకునేందుకు వీలుగా ఖాతాదారుల సమాచారపత్రం ఇచ్చేలా నూతన నిబంధనలు రూపొందించడమైనది. 2024 స్విస్‌రీ సంస్థ నివేదిక ప్రకారం 2024-2028 రాబోయే ఐదు సంవత్సరాలలో భారతదేశం మొత్తం ఇన్సూరెన్స్ ప్రీమియం ఆదాయం 7.1 శాతానికి పెరుగుతుందని, ఇది అంతర్జాతీయంగా చూసినప్పుడు 2.4శాతంగా ఉంటుందని ఆర్థికసర్వేలో పేర్కొన్నారు. జి-20 దేశాలుగా చూసినప్పుడు భారతదేశ బీమా పరిశ్రమ అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతున్నది. 2023 సంవత్సరం నాటికి భారతదేశ జిడిపిలో 3.8 శాతంగా ఉన్న బీమా వ్యాప్తి 2035 నాటికి 4.3 శాతానికి చేరుతుందని నివేదికలో పొందుపరిచారు. లైఫ్ ఇన్సూరెన్స్ వ్యాపార అభివృద్ధికి పెరుగుతున్న మధ్యతరగతి, యువతరం వారుతీసుకుంటున్న టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీలవంటివి ప్రధాన కారణంగా భావించవచ్చు.సాధారణ బీమాప్రీమియం ఆదాయం 2024-25 సంవత్సరాల మధ్యకాలంలో సరాసరి 8.3 శాతంగా పెరుగుతుందని,ఆర్థిక వృద్ధిరేటు, బీమా ఉత్పత్తులపంపిణీ విధానాలలో వచ్చినమెరుగుదలలు నియంత్రణా వ్యవస్థల అనుకూల ధోరణులు, ఇస్తున్న మద్దతు దీనికి దోహదం చేస్తుందని సర్వేపేర్కొంది.రాబోయే దశాబ్దానికి ప్రీమియం ఆదాయం రెట్టింపు అవుతుందని బీమా వ్యాప్తి 4.5 శాతానికి చేరుతుందని అంచనా. ఈ విధంగా ఇన్సూరెన్స్‌వ్యాప్తిలో మెరుగుదల జరగాలంటే బీమా పాలసీదారునికి అనువుగా, స్నేహపూర్వకంగా సేవలందించాలి. 2023లో ఐఆర్‌డిఎఐకు రెండులక్షల కంప్లయింట్స్‌చేరాయి. వీటిలో 50శాతం మేర ఫిర్యాదులు పాలసీదారుల అవసరాలకు అనువైన పాలసీలను అమ్మకపోవడం, అనైతికవ్యాపార పద్ధతులకు సంబంధించినవే. సాధారణ బీమా రంగానికి సంబంధించి వచ్చిన ఫిర్యాదులలో 66 శాతం క్లయిమ్‌లు పరిష్కారానికి సంబంధించి జరుగుతున్న జాప్యం, క్లయిమ్స్‌ను నిరాకరించడం వంటివి. పాలసీదారుల ప్రయోజనాలకి భంగం కలిగిస్తున్న ఇన్సూరెన్స్ ప్రీమియంపై జిఎస్టీను రద్దు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఎంతైనా ఉంది. ఇన్సూ రెన్స్ పాలసీల ప్రీమియంకు ఇన్‌కమ్‌టాక్స్ రాయితీ ఇచ్చేలా ప్రత్యేక చట్టం చేయాలి. ●

# ప్రజావాక్కు



## కులగణన చేపట్టాలి

ఫిబ్రవరి 16 తారీఖునాడు అసెంబ్లీ సమావేశంలో బిసి కులగణనపై బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించిన తీరు ఆయన మాటల్లోనే, పాలితులను పాలకులను చేయడమే మా ధ్యేయం, రాష్ట్రవ్యాప్తంగా సామాజిక ఆర్థిక,విద్యా,ఉపాధి రాజకీయ అవకాశాల కల్పన కోసం ఇంటింటి సర్వే నిర్వహిస్తామని, బిసి కులగణనకు అసెంబ్లీలో ప్రత్యేక బిల్లు అవసరం లేదని, గతంలోనూ ప్రత్యేకబిల్లు లేకుండానే కులగణన చేశారని ముఖ్యమంత్రి చెప్పారు. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రతి పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలో బిసిలకు రెండు చొప్పున 34 స్థానాలు కల్పిస్తామని పిసిసి అధ్యక్షుని హోదాలో ప్రగల్భాలు పలికి కేవలం 22 సీట్లు కేటాయించి ఆయనకు బిసిలపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు.

-బూర్గుపల్లి కృష్ణయాదవ్, హైదరాబాద్

## ఆక్సిడెండ్స్‌ను నివారించాలి

ఇటీవలకాలంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడిపే వారివల్ల ఈఆక్సిడెంట్స్ జరుగుతున్నాయి. అలాగే మైనర్స్ వాహనాలు నడిపే తరుణంలో కూడా ఈ ఆక్సిడెంట్లు అధికంగా జరుగుతున్నాయి. వీటి నివారణకు ప్రభుత్వం ఎన్ని చర్యలుతీసుకున్నా ఫలితం కనిపించడం లేదు. మరిన్ని సిసి కెమరాలు ఏర్పాటు చేయాలి. ఉన్న వాటిని ఎప్పటికప్పుడు పరిశీలించాలి.ట్రాఫిక్ పోలీసుల ఉద్యోగాలు పెంచాలి. రాత్రి పగలు నిఘాపెట్టాలి. మరిన్ని నూతన చట్టాల్ని కూడా ప్రవేశపెట్టాలి.భారీజరిమానాలు విధించాలి.అప్పుడు ప్రమాదాల తీవ్ర తగ్గుతుంది. ప్రజల ప్రాణాలకు భద్రత కలుగుతుంది.

-శిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## ఓటర్ల జాబితా సక్రమంగా ఉండాలి

ఒకే కుటుంబంలోని ఓట్లన్నీ ఒకేరాజీవ్ గృహకల్ప కాలనీలోని ఇంటి నెంబర్ క్రమసంఖ్య ఆధారంగా ఒకే వార్డులో ఓట్లు ఉండేలా చర్యలు తీసుకొని ఓటర్ల జాబితా సవరణ చేసి స్థానిక సంస్థలైన చింతకుంట పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలనిగతంలో వినతిపత్రంఅందించారు.ఈసారి జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో ఒకే ఇంటి నెంబర్ ఒకే భూత్‌లోఒకే వార్డులో వచ్చేలా చర్యలు తీసుకోవాలి.

-సింగు. లక్ష్మీనారాయణ, కొత్తపల్లి, కరీంనగర్‌జిల్లా

## క్షేత్రస్థాయి తనిఖీ తప్పనిసరి

ఒక శాసనసభ్యుని ఆకస్మిక తనిఖీలో ఓ ఉద్యోగి విధి నిర్వహణను పక్కన పెట్టి సెల్‌ఫోన్‌లో పబ్జి ఆడుకుంటూ దొరికిపోయాడు. అలాగే హంద్రీ నివా ప్రాజెక్టు అధికారులను నీటిని విడుదల చేయమని వారం రోజుల క్రితం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినాస్పందించలేని జలవనరుల శాఖమంత్రి వాపోతున్నారు. ఇక పోలీసులైతే యధావిధిగా నేరగాళ్లకు, అరాచక శక్తులకు సహాయసహకారాలుఅందిస్తున్న వార్తలుపత్రికల్లో వస్తున్నాయి. కాలుష్య నియంత్రణ మండలి, గనుల శాఖ రెవెన్యూ కార్యాలయాల్లో ఫైళ్లు దగ్ధం వార్తలు విస్తు గొలుపుతున్నాయి. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ప్రభుత్వ యంత్రాంగంలో మార్పు కానరావడం లేదు. ప్రభుత్వ ఉద్యోగుల్లో అన్ని స్థాయిల్లో జవాబుదారీతనం లోపించింది. ఈ నేపథ్యంలో మంత్రులు, ప్రజాప్రతినిధులు ఆదేశాలతో సరిపెట్టక, ప్రభుత్వ కార్యాలయాలను తరచూ తనిఖీ చేయాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## వ్యవసాయ శాఖ అప్రమత్తం కావాలి

ఎగువ రాష్ట్రాల్లో ,రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలతో రాష్ట్రంలోవ్యవసాయకార్యకలాపాలు ఊపందుకున్నాయి. అయితే వ్యవసాయశాఖ రైతులకు విత్తనాలు, ఎరువులు సరఫరాలో ఎటువంటి లోపాలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా రాయలసీమ, ఉత్తరాంధ్ర, నాగార్జున సాగర్ ఆయకట్టులోరైతులకు విత్తనాలు,ఎరువులతోపాటు సాగునీటి సరఫరా,పంటల ఎంపికలో ప్రత్యేక శ్రద్ధ అవసరం. అదునులో విత్తనం,నీరు,ఎరువుపడకుంటే రైతుపడినకష్టం వృదా అవుతుంది.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## క్రమశిక్షణ అవసరం

తరగతి నాలుగు గోడల మధ్య దేశ భవిష్యత్తు నిర్మాణం జరుగుతుంది అని అంటారు. ఇటీవల సస్పెన్షన్‌కు గురైన ఇంగ్లీష్ టీచర్ చర్య సరియైనదే అయినప్పటికీ ఒకరు చేయాల్సిన పని వేరేవాళ్లు చేసినట్లు ఉంది. చిత్రవిచిత్ర వేషధారణలతో ప్రభుత్వ పాఠశాలలకు నేటితరం విద్యార్థిని విద్యార్థులు వస్తూ ఉన్నారు. ఈ విద్యార్థి విద్యార్థులే పాఠశాలలకు లేదా కార్పొరేట్ పాఠశాలలకు వెళ్లేటప్పుడు ఆ పాఠశాలల నిబంధనలకు అనుగుణంగా దుస్తులు వేషభాషలు మార్చుకుంటూ క్రమశిక్షణతో మెలుగుతూ ఉన్నారు. లోపం ఎక్కడుందో ఇప్పటికైనా అర్థం చేసుకోవాలి..

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# అసెంబ్లీ ఎన్నికల్లోను మనదే విజయం



## అతివిశ్వాసానికి పోవద్దు.. ఎన్డీయే వైఫల్యాలు ఎండగడదాం
## పార్లమెంటరీ పార్టీ సమావేశంలో సోనియాగాంధీ

**న్యూఢిల్లీ,జులై 31:** ప్రధానమైన రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలు వస్తున్నందునపార్టీ కేడర్‌ను క్షేత్రస్థాయినుంచి చైతన్యం చేసేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు అవసరమని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీచైర్‌పర్సన్‌సోనియా గాంధీ అభిప్రాయపడ్డారు. ప్రజల మద్దతు మనవైపే ఉందని, మనకు వాతావరణం సానుకూలంగా ఉందని అలా అని మితిమీరిన విశ్వాసం వద్దని ఆమె నాయకులకు సూచించారు. లోక్‌సభ ఎన్నికల్లోనే మనపట్ల ప్రజలకు ఉన్న అభిమానం ద్యోతమకమయందని అలాగని అతివిశ్వాసంతో వెళ్లవద్దన్నారు. క్షేత్రస్థాయినుంచి మళ్లీ పార్టీని బలోపేతం చేసుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెపుతూ అధికార పార్టీ వైఫల్యాలను కూడా ఆయా రాష్ట్రాల్లో ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. మనం కష్టపడి పనిచేస్తే అసెంబ్లీ ఎన్నికల్లో కూడా విజయం మనదేనని ఆమె ధృఢంగా పలికారు. పార్టీఅనేక స్థానాల్లో ఓటమి చెందినప్పటికీ నరేంద్రమోడీ ప్రభుత్వం, ఆపార్టీ ఇప్పటికీ పాఠాలు నేర్చుకోలేదని లోక్‌సభ ఎన్నికల్లో వారి క్షీణత ఇందుకు నిదర్శనమని సోనియా అన్నారు. మతాలను విభజించి విద్వేషాలను రెచ్చగొట్టడం, విభిన్న మతాలను వేరుచేసి విద్వేషాలు రగిలించడం ఆపార్టీప్రధాన లక్ష్యం అన్నారు.

అదృష్టం కొద్దీ సుప్రీంకోర్టు సరైన సమయంలో జోక్యంచేసుకుందని ఆమె అన్నారు. ఉత్తరప్రదేశ్; ఉత్తరాఖండ్‌ప్రభుత్వాలు కన్వర్ యాత్రపరంగా జారీచేసి ఉత్తర్వులను సుప్రీం అడ్డుకోవడం కొంత ఊరటనిచ్చిందని అన్నారు. అయితే ఇది కేవలం తాత్కాలికం మాత్రమేనని ఇపుడు నిబంధనలు ఎలా ఆకస్మికంగా మారాయో చూడాలని ఆమె సూచించారు. ప్రభుత్వంలో పనిచేస్తున్న ఉద్యోగులుసైతం ఆర్‌ఎస్‌ఎస్ కార్యకలాపాల్లో పాల్గొనవచ్చన్న సరళీకృత ఉత్తర్వులు జారీ చేయడం వెనుక మతపరమైన ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడమే లక్ష్యంగా ఉందన్నారు. నాలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నాయని పార్టీ నాయకులు లోక్‌సభ ఎన్నికల్లో పార్టీకి లభించిన ప్రతిష్టను మరింత ఇనుమడింపచేస్తే కచ్చితంగా గెలుపు మనదేనన్నారు.

హర్యానా, మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీలతో పాటు జమ్ముకాశ్మీర్‌లకు కూడా ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందున రాష్ట్ర పార్టీ యూనిట్‌లను మరింతగా పటిష్టంచేయాలన్నారు. కేంద్ర బడ్జెట్‌ను ఆమె నిశితంగా విమర్శించారు. రైతులు, యువత డిమాండ్లను నిర్లక్ష్యంచేసిందని, వారి ఆశలనుపూర్తిగా నిరాశపరిచిందన్నారు. దేశం మొత్తం లక్షలాది మంది ప్రజలు నిరుద్యోగం,ధరల పెరుగుదలతో సతమతం అవుతుంటే ప్రధానిమోడీ, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌లు మాత్రం బడ్జెట్ భేషుగ్గా ఉందని, అన్నివర్గాలప్రజల సంక్షేమానికి రూపొందించామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటుగా ఉందన్నారు.



## కేరళకు కొండచరియల ముప్పు
# ముందే హెచ్చరించాం
## రాజ్యసభలో హోంశాఖ వివరణ

**న్యూఢిల్లీ,జులై 31:** భారీ వర్షాలు వరదల కారణంగా కేరళలో కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని ఈనెల 23వ తేదీనే కేరళ ప్రభుత్వాన్ని హెచ్చరించామని రాజ్యసభలో కేంద్ర హోంశాఖమంత్రి అమిత్‌షా వెల్లడించారు. కేరళ ప్రభుత్వాన్ని వారం క్రితమే కేంద్రం హెచ్చరించిందని వాయనాడు వంటిప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ ముందస్తుహెచ్చరికలతోనే కేంద్రం ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలను కేరళకు పంపించిందని దక్షిణాది రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందన్న వాతావరణ హెచ్చరికలు కూడా తెలియజేసినట్లు తెలిపారు. కేరళకు ముందుగానే తొమ్మిది ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలను పంపించినట్లు తెలిపారు. కేరళ ప్రభుత్వం సకాలంలో అక్కడి జనావాసాలనుంచి ప్రజలను ఖాళీ చేయించడంలో విఫలం అయిందని అమిత్‌షా రాజ్యసభలో తెలిపారు. ప్రపంచంలో నాలుగు దేశాల్లోనే ఎప్పటికప్పుడు ప్రకృతి వైపరీత్యాల ముప్పును ముందుగానే గుర్తించే వ్యవస్థలున్నాయని, కనీసం వారం రోజులు ముందుగానే సమాచారం తెలుసుకునే వ్యవస్థలు మనకు ఉన్నాయని, ఆ నాలుగుదేశాల్లో భారత్‌కూడా ఒకటని కేంద్రమంత్రి వివరించారు. ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలు వచ్చిన వెంటనే కేరళప్రభుత్వం ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుని ఉండి ఉంటే భారీస్థాయి ప్రాణాపాయంనుంచి తప్పుకునే అవకాశం ఉండదని అమిత్‌షా వివరించారు. కేరళ ప్రభుత్వానికి నరేంద్రమోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని, వయనాడు ప్రమాదంనుంచి బయటపడేందుకు అన్ని విధాలుగా సహకరిస్తామని సాయం అందిస్తామని తెలిపారు. కేంద్ర మంత్రి జార్జికురియన్ ఇప్పటికే వాయనాడును సందర్శించారని, ప్రధానిమోడీ వాయనాడు పరిస్థితిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని హోంమంత్రి తెలిపారు.

ఉన్నతస్థాయిలో కేంద్ర ప్రభుత్వం పర్యవేక్షణ చేస్తోందని, ప్రధానిమోడీ స్వయంగా సమీక్షిస్తున్నారని, అంతేకాకుండా ముప్పు, ముంపు ప్రాంతాలకువెళ్లాలని ఆదేశం చారని హోంశాఖలో రెండు కంట్రోల్‌రూమ్‌లు కూడా ఏర్పాటు చేసామని, నిరంతరం పనిచేస్తుం టాయని ఆయన అన్నారు. ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్ సహాయక చర్యల్లో నిమగ్నంఅయ్యాయని, ఆర్మీ సిబ్బంది ఎక్కువ సంఖ్యలోపంపించారని, రెండు ఎయిర్‌ఫోర్స్ హెలికాప్టర్లు కూడా అక్కడకు చేరుకుని సహాయ చర్యల్లో పాల్గొన్నట్లు తెలిపారు.



## వీధికుక్కల ఏరివేతకోసం
# టర్కీలో కొత్త చట్టం
### ప్రతిపక్షాలు, జంతుప్రేమికుల నిరసన

**అంకారా, జులై 31:** టర్కీ వీధుల్లో మిలియన్ల కొద్దీపెరిగిపోతున్న వీధి కుక్కలను తొలగించేందుకు టర్కీ ప్రభుత్వం కొత్త చట్టం అమలుకు తెచ్చింది. టర్కిష్ గ్రాండ్ నేషనల్ అసెంబ్లీ ఈ చట్టాన్ని యుద్ధప్రాతిపదికన ఆమోదించింది. వచ్చే వేసవిలోపే ఈ చట్టం అమలుకు తీసుకు వచ్చే లక్ష్యంతో టర్కీ అధికార ప్రభుత్వం ఈ జాగిలాల తొలగింపు చట్టాన్ని ఆమోదించింది. దీనిపై జంతుప్రేమికులు, హక్కుల కార్యకర్తలు భారీ ఎత్తున నిరసన ప్రకటించారు. ఈ చట్టం అమలుకువస్తే వీధి శునకాలను తొలగించడం లేదా చంపడం నిర్మూలించడం వంటిపనులు విధిగాచేస్తారని అందుకు ప్రభుత్వం మూల్యం చెల్లించాల్సి ఉంటుందంటూ నిరసన తెలిపారు. ఈచట్టాన్ని వెంటనే రద్దుచేయాలని లేనిపక్షంలో ప్రభుత్వం అందుకు మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరించారు.అధ్యక్షుడు ఎర్డొగాన్ మాట్లాడుతూ దేశంలో పెచ్చుమీరుతున్న వీధి కుక్కల బెడదను నివారించేందుకు ఈ కొత్తచట్టం అనివార్యం అవుతున్నదని పేర్కొన్నారు. అయితే వీధి కుక్కల పెరుగుదల అంశం మాత్రం ఈ బిల్లులోప్రస్తావన చేయలేదు. ఇస్తాంబుల్‌లోని ఇసషేన్ స్క్వేర్‌లో వందలాదిమంది గుమికూడి ప్రభుత్వానికి నిరసన తెలిపారు. ఈ చట్టాన్ని మేం వీధుల్లో రాస్తామని, వీధి జాగిలాలపట్ల సానుభూతి ప్రజల్లో పెంచుతామని అన్నారు. అలాగే రాజధాని అంకారా నగరంలో జంతుప్రేమికులు మున్సిపల్ కార్యాలయాల ఎదుట భారీ స్థాయిలో నిరసన ప్రదర్శించారు.

# విషాదం జరిగిన తర్వాతనే రెడ్‌అలర్ట్



## అమిత్‌షా వ్యాఖ్యలపై కేరళ సిఎం విజయన్ కౌంటర్

**తిరువనంతపురం, జులై 31:** కేరళలో భారీ వర్షాలు కొండచరియలు విరిగిపడటం గురించి ముందుగానే రెడ్ అలర్ట్ పంపించామని ఆరాష్ట్రం పట్టించుకోలేదని కేంద్రహోంమంత్రి అమిత్‌షా ప్రకటించడంపై కేరళముఖ్యమంత్రి పినరయి విజయన్ ఖండించారు. వయనాడు దుర్ఘటన జరిగిన కొన్ని గంటల తర్వాత రెడ్ అలర్ట్‌లు వచ్చాయని తెలిపారు. అయితే రెస్క్యూవర్క్ కొనసాగుతున్న తరుణంలో ఇది నిందించుకునే సమయం కాదని ఆయన హితవు పలికారు. వయనాడులో 115 నుంచి 204 మిల్లీమీటర్ల వర్షాలు కురుస్తాయని కేంద్ర ప్రభుత్వ వాతావరణ శాఖ హెచ్చరిక జారీచేసిందని విజయన్ తెలిపారు.

తర్వాత 48 గంటల్లో 572 మిల్లీమీటర్ల వర్షం కురిసిందన్నారు. కొండచరి యలు విరిగిపడిన రోజు కేవలం ఆరెంజ్ అలర్ట్ మాత్రమే జారీచేసారన్నారు.విషాదం సంభవించే ముందు ఆప్రాంతంలో ఒక్కసారి కూడా రెడ్ అలర్ట్ ప్రకటించలేదని, కొండచరియలు విరిగి పడిన తర్వాత మాత్రమే ఉదయం ఆరు గంట లకు వారు రెడ్ అలర్ట్‌ప్రకటించారన్నారు. ఈనెల 30,31 తేదీల్లోనే గ్రీన్‌అలర్ట్‌ను జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఈనెల 29న జారీ చేసిందన్నారు. చిన్నపాటి కొండచరియలు విరిగిపడటం రాళ్లపేలుళ్లు సంభవించే అవకాశం ఉందని చెప్పిందన్నారు.

అయితే అప్పటికే భారీ వర్షం కురిసిందని, కొండచరియలు విరిగిపడ్డాయన్నారు. 23నుంచి 29వరకూ వరద హెచ్చరికలు జారీచేసే బాధ్యత ఉన్న కేంద్ర జలసంఘం, ఎలాంటి హెచ్చరికలు జారీచేయలేదని ఈ వాస్తవాలకు విరుద్ధంగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పార్లమెంటుకు సమాచారం ఇచ్చారని విజయన్ విమర్శించారు. కాగా ఈప్రమాదంలో ఇప్పటివరకూ 144 మందిమృతదేహాలు వెలికితీసామని, 191 మంది ఆచూకీ లభించలేదని అన్నారు. 5500 మందిని రక్షించామన్నారు 8వేలమందికిపైగా బాధితులను 82 శిబిరాలకు తరలించినట్లు వెల్లడించారు.

# ఇరాన్‌లో హమాస్ ఛీఫ్ హనియా హత్య!



**టెహ్రాన్, జులై 31 :** హమాస్‌కు భారీ ఎదురు దెబ్బ తలిగింది. ఆ సంస్థ ఇస్మాయిల్ హనియా ఇరాన్ టెహ్రాన్‌లో జరిగిన దాడిలో మరణించాడు. గత కొన్ని నెలలుగా ఇజ్రాయెల్‌తో పోరాటం చేస్తున్న హమాస్‌కు భారీ ఎదురు దెబ్బ తగిలింది. ఈ సంస్థ చీఫ్ ఇస్మాయిల్ హనియా ఇరాన్‌లో హత్యకు గురయ్యాడు. ఈ విషయాన్ని ఇరాన్ ప్రభుత్వం మీడియా సంస్థ ప్రెస్ టీవీ బుధవారం ప్రకటించింది. ఇస్లామిక్ కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించింది. దీనిని ఇజ్రాయెల్ దాడిగా అభివర్ణించింది. టెహ్రాన్‌లోని ఇంటి వద్ద జరిగిన దాడిలో హనియా, ఆయన బాడీగార్డ్ మృతి చెందినట్లు పేర్కొంది. ఆయన ఇరాన్ నూతన అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ప్రమాన స్వీకార కార్యక్రమానికి హాజరై ఇంటికి వచ్చిన తర్వాత దాడి జరిగినట్లు చెబుతున్నారు. ఈ ఘటనపై దర్యాప్తు మొదలైంది. హనియా మరణంపై హమాస్ పొలిటికల్ బ్యూరో సభ్యుడు మూసా అబు మర్జుక్ ఓ ప్రకటన విడుదల చేశారు. 'ఇది కుట్రపూరితమైన చర్య. దీనికి బదులు తప్పదు' అంటూ ఇజ్రాయెల్‌పై ప్రతీకార హెచ్చరికలు చేశాడు.

ఇజ్రాయెల్ వైమానిక దాడిలో తమ చీఫ్ మృతి చెందాడని హమాస్ ఆరోపించింది. అటు ఈ హత్య ఘటనను పాలస్తీనా అధ్యక్షుడు అబ్బాస్ తీవ్రంగా ఖండించారు. హనియా మృతి వార్తల కథనాలను అమెరికా అధ్యక్ష భవనం వైట్ హౌస్ తెలుసుకుంది. అయితే వాటిపై స్పందించేందుకు మాత్రం శ్వేతసౌధం అధికారి ప్రతినిధి నిరాకరించారు. మరోవైపు ఇజ్రాయెల్ మాత్రం ఈ ఘటనపై ఎటువంటి ప్రకటన చేయలేదు. హనియా 1963లో గాజా సిటీకి సమీపంలో ఓ శరణార్థి శిబిరంలో జన్మించాడు.1980ల చివర్లో తొలి ఇంతిఫాదా సమయంలో హమాస్‌లో చేరాడు. 1990 తొలిసారి హనియా పేరు వెలుగులోకి వచ్చింది. హమాస్ వ్యవస్థాపకుడు అహ్మద్ యాసిన్‌కు ఇతడు అత్యంత సన్నిహితుడు. రాజకీయ పరమైన సలహాలిస్తూ ఆయనకు కుడిభుజంగా మారాడు. అంచెలంచెలుగా ఎదుగుతూ సంస్థలో అనేక ర్యాంక్‌లు చేపట్టాడు. 2004లో ఇజ్రాయెల్ దాడుల్లో అహ్మద్ యాసిన్ హతమైన తర్వాత హమాస్‌లో కీలక పాత్ర పోషించాడు.2006లో పాలస్తీనాస్టేట్ ప్రధానిగా ఎంపికైన గాజా పట్టిని పాలించాడు. అయితే, 2007 జూన్ పాలస్తీనా నేషనల్ అథారిటీ అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్ అతడిని పదవి నుంచి తొలగించారు.

## వయనాడులో పోర్టబుల్ వంతెనలు
### రెండో ప్రపంచ యుద్ధంలో వాడిన బెల్లీ బ్రిడ్జిలు



**న్యూఢిల్లీ, జులై 31:** భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడి భీభత్సం సృష్టించడంతో కేరళలోని వయనాడు అతలాకుతలం అయింది. కొండ చరియలు విరిగిపడిన ప్రాంతాలనుంచి ప్రజలను రక్షించేందుకు సహాయక బృందం తాత్కాలిక వంతెనలను ఉపయోగిస్తోంది. రోడ్డు మార్గాలు ధ్వంసమై రాకపోకలకు వీలులేని ప్రాంతాల నుంచి వీటిద్వారా ప్రజలను తరలిస్తున్నారు. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో ఉపయోగించిన వీటిని బేలీ వంతెనలు అని పిలిచేవారు. వయనాడులోని ప్రభావితప్రాంతాలకు ఈపోర్టబుల్ వంతెన నిర్మాణానికి కావాల్సిన పరికరాలను ఢిల్లీ, బెంగళూరులనుంచి రప్పించారు. ఆర్మీబృందం బ్రిడ్జల నిర్మాణంచయేపట్టిందని కేరళ మంత్రి కె రాజన్‌మీడియాకు తెలిపారు. సహాయక చర్యలకు ఇవి ఎంతో కీలకమన్నారు. కొండచరియలు విరిగిపడటంతో రోడ్డుమార్గాలు ధ్వంసమైన ప్రాంతాల్లో చిక్కుకున్న ప్రజలను తరలించేందుకు పోర్టబుల్‌బ్రిడ్జలను వాడిన దృశ్యాలు కూడా ఆర్మీ ఇపుడు సోషల్ మీడియాలో పోస్టుచేసింది. రెండోప్రపంచ యుద్ధంలో బ్రిటిషన్లు ఈ పోర్టబుల్ వంతెనలను అభివృద్ధిచేసారు. వీటిలో ఉపయోగించే పరికరాలను ఒక ప్రాంతంనుంచి మరొక ప్రాంతానికి సులువగా సరఫరాచేయవచ్చు. వాటిని అసెంబుల్‌చేసేందుకు ప్రత్యేక టూల్స్ అవసరం ఉండదు. ప్రకృతి విపత్తు సమయంలో తాత్కాలిక నడక మార్గాలుగా ఉపయోగిస్తున్నారు. యుద్ధం సమయంలో ఈ వంతెనలను రూపొందించడంలో కీలకంగా వ్యవహరించిన బ్రిటిష్ వార్ ఆఫీస్‌లోని సివిల్ షర్వెంట్ డొనాల్డ్ బెలీపేరుమీదుగా వాటిని అలా పిలుస్తున్నారు. అప్పుడు నిర్మించిన ఈ వంతెనలు ట్యాంకుల బరువును కూడా మోయగలిగే సామర్థ్యంతో ఉన్నాయని అవిలేకపోతే మనంయుద్ధం గెలిచేవారమే కాదని బ్రిటన్ ఫీల్డ్ మార్షల్ విస్కౌంట్ బెర్నార్డ్ మోంటహ్‌గొమెరీ అభిప్రాయం వ్యక్తంచేసారు.



## బీరుట్‌పై ఇజ్రాయెల్ దాడి!

**టెల్‌అవీవ్, జులై 31 :** హెచ్‌బొల్లాపై ప్రతీకార దాడులు తప్పవని మూడురోజులుగా హెచ్చరిస్తున్న ఇజ్రాయెల్ లెబనాన్ రాజధాని బీరుట్‌పై క్షిపణులు ప్రయోగించింది. తమ దేశంపై ఇటీవల రాకెట్ దాడికి పాల్పడి 12 మంది చిన్నారులు, యువత మృతికి కారణమైన హెజ్‌బొల్లా ఉగ్రవాద సంస్థ కమాండర్ ఫాద్ షుక్ర్ లక్ష్యంగా ఈ దాడి జరిపింది. ఈ దాడిలో పలు భవనాలు ధ్వంసమయ్యాయి.

ఓ గుర్తు తెలియని వ్యక్తి మరణించారని, షుక్ర్‌కు ఎలాంటి ప్రాణహాని జరగలేదని హెజ్‌బొల్లా వర్గాలు పేర్కొన్నట్లు సమాచారం. ఫాద్‌ను అంతమొందించడానికి ఇజ్రాయెల్ చేసిన ప్రయత్నం విఫలమైందని అతడు ప్రాణాలతో బయటపడ్డాని లెబనాన్ పలు వార్తసంస్థలు పేర్కొంటున్నాయి. ఓ డ్రోన్ ద్వారా ఇజ్రాయెల్ లక్ష మూడు మిస్సైళ్లను ప్రయోగించిందని లెబనాన్ ఆధ్వర్యంలోని వార్తా సంస్థ ఎన్‌ఎన్‌ఏ వెల్లడించింది. రాజధాని దక్షిణ ప్రాంతంలో శక్తిమంతమైన పేలుడు శబ్దాలు వినిపించాయంది.

ఇరాన్ మద్దతుగల ఉగ్రవాదులకు అది గట్టి పట్టున్న ప్రదేశం. అయితే ఇజ్రాయెల్ ఆక్రమిత గోలన్ హైట్స్‌లో దాడితో తమకు ఎటువంటి సంబంధం లేదని లెబనాన్ హెజ్‌బొల్లా ఉగ్రవాద సంస్థలో దీర్ఘకాలికంగా ఫాద్ షుక్ర్ పనిచేస్తున్నాడు. సంస్థ ప్రధాన కార్యదర్శి హసన్ నస్రల్లాకు సలహాదారుగా వ్యవహరిస్తున్నాడు. 1983లో బీరుట్‌లోని అమెరికా మైరైన్ కార్ప్స్ బ్యారక్స్‌పై దాడిలో కీలక పాత్ర పోషించాడు. అనాటి ఘటనలో 24 మంది అమెరికా సైనిక సిబ్బంది మృతి చెందారు. షుక్ర్ గురించి సమాచారం అందించిన వారికి అయిదు మిలియన్ల రివార్డు అందిస్తామని అమెరికా ప్రకటించింది.

# పూజా ఖేద్కర్‌పై యుపిఎస్‌సి వేటు



## పరీక్షలకు హాజరుకాకుండా జీవితకాలం నిషేధం

**న్యూఢిల్లీ,జులై 31:** మహారాష్ట్ర పూణెకు చెందిన పూజా ఖేద్కర్‌ను ఐఎఎస్‌గా ఎంపికచేయడాన్ని కేంద్రయూనియన్ పబ్లిక్‌సర్వీస్ కమిషన్ రద్దుచేసింది. అంతేకాకుండా జీవిత కాలం పాటు ఆమె యుపిఎస్‌సి పరీక్షలు రాయకుండా నిషేధం విధించింది. ఇప్పటికే ఆమె అనేకసార్లు బోగస్ గుర్తింపుతో పరీక్షలురాయడంతో యుపిఎస్‌సి తీవ్రంగా పరిగణించింది. యుపిఎస్‌సి ఇందుకు సంబంధించి ఒక ప్రకటన విడుదలచేసింది. సివిల్ సర్వీస్ పరీక్షల నియమనిబంధనలను పూజా ఉల్లంఘించిందని ఇందుకు సంబంధించి షోకాజ్ నోటీసును కూడా జారీచేసామని యుపిఎస్‌సి వెల్లడించింది. పూజా మనోరమా, దిలీప్ ఖేద్కర్‌లు సివిల్‌సర్వీస్‌పరీక్షలు 2022లో ఈ అభ్యర్థిని సిఫారసుచేసారని ఇందుకు సంబంధించి ఆమె అక్రమమార్గాల్లోనే లబ్దిపొందినట్లు విచారణలో రుజువయిందని అన్నారు. బోగస్ గుర్తింపు ధృవీకరణను జతచేసినట్లు విచారణలో తేలిందని యుపిఎస్‌సి వెల్లడించింది. 34 ఏళ్ల పూజాఖేద్కర్ ఈనెల 25వ తేదీ నోటీసుకు వివరణ పంపించారని అయితే ఆగస్టు 4వ తేదీవరకూ తనకు గడువు కోరారని యుపిఎస్‌సి ఇందుకు సంబంధించి ఆమెకు ఈనెల 30వ తేదీవరకూ మాత్రమే గడువు ఇచ్చినట్లు కూడా వెల్లడించింది. ఇదే చివరి అవకాశమని,ఎలాంటి గడువు పొడిగింపు ఉండదని కూడా స్పష్టంచేసినట్లు తెలిపారు. గడువులోపు స్పందన రానిపక్షంలో యుపిఎస్‌సి చర్యలు తీసుకుంటుందని కూడా తెలిపింది. గడువులోపు ఆమె తన సంజాయిషీ ఇవ్వడంలో విఫలం అయ్యారని ఇందుకు సంబంధించి నియమించిన ప్యానెల్ వివరించింది. యుపిఎస్‌సి వద్ద అందుబాటులో ఉన్న రికార్డులను జాగ్రత్తగా పరీక్షించిందని, సిఎస్ఇ 2022 నిబంధనలు పూర్తిగా ఉల్లంఘించారని యుపిఎస్‌సి వెల్లడించింది. అన్ని అంశాలను పరిశీలించిన తర్వాత సిఎస్ఇ2022లో ఆమె అభ్యర్థిత్వాన్ని రద్దుచేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే యుపిఎస్‌సి పరీక్షలకు హాజరుకాకుండా ఆమెను శాశ్వతంగా డీబార్‌చేసినట్లు ప్రకటించింది.

పూజాఖేద్కర్ వ్యవహారంతో మొత్తం 15వేల మంది అభ్యర్థుల డేటాను పరిశలించింది. 2009 నుంచి 2023వరకూ ఎంపికయిన ఐఎఎస్ అభ్యర్థుల డేటాను మొత్తం పరిశీలించారు. పూజా మనోరమ దిలీప్ ఖేద్కర్ తప్ప మరే ఇతర అభ్యర్థులు కూడా సిఎస్ఇ నిబంధనలప్రకారం అనేకసార్లు పరీక్షలకు హాజరు కాలేదని అన్నారు. పూజా మనోరమ దిలీప్ ఖేద్కర్ వ్యవహారంలో యుపిఎస్‌సి వద్ద ఉన్న ప్రామాణిక విధానం ప్రకారం ఆమె అనేకసార్లు పరీక్షలకు వచ్చినట్లు గుర్తించలేక పోయిందని ఆమె పేరును మార్చుకోవడమే కాకుండా ఆమె తల్లితండ్రుల పేర్లుకూడా మార్చివేసిందని యుపిఎస్‌సి గుర్తించింది. ఈ ప్రామాణిక స్క్రీనింగ్ వ్యవస్థను పరీక్షించేందుకు మరింత కట్టుదిట్టం చేసినట్లు తేలింది. ప్రతి ఏటా అభ్యర్థులు సమర్పించే వేలాది సర్టిఫికేట్లు సమగ్ర తనిఖీ చేయడం కూడా కష్టమేనని వాటి సహేతుకతను నిర్ధారించడం కూడా సంక్లిష్ట వ్యవహారమని వెల్లడించింది.

# హారిస్‌తో చర్చిస్తానో.. లేదో



## అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్


**న్యూయార్క్, జులై 31:** అధ్యక్ష ఎన్నికల బరిలో ప్రత్యర్థి కమలా హారిస్‌తో చర్చిస్తానో లేనో చెప్పలేనని రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒక వార్త ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఈ భేటీకి ఉన్న విలువెంత అని ఆయన ప్రశ్నించారు. 'చర్చిస్తే చర్చిస్తాను. లేదంటే అలా చేయకుండా ఉండటానికి కారణాన్ని చెబుతాను' అని అన్నారు. విలేకరి పదే పదే నొక్కి అడిగినప్పుడు ఆయన ఈ మేరకు స్పందించారు. తానెవరో, హారిస్ ఏమిటో అందరికీ తెలుసునన్నారు. రాష్ట్రాల్లో ఓటింగ్ మొదలయ్యేందుకు ముందే ఎలాంటి ముఖాముఖి అయినా జరగాల్సిన అవసరం ఉందని చెప్పారు. కమలా ముఖాముఖి చర్చకు ట్రంప్ భయపడుతున్నారని ఆమె ఎద్దేవా చేస్తోంది. ఈ సారి తాను ఎన్నికైన తర్వాత క్రైస్తవులు ఇకపై ఎంతమాత్రం ఓటు వేయడానికి వెళ్లాల్సిన అవసరం ఉండదని ఒక కార్యక్రమంలో చేసిన వ్యాఖ్యలపై ట్రంప్ సమాధానం చెప్పాల్సి రావడం కూడా మరో కారణమని పేర్కొంటోంది. తనపై జరిగిన హత్యాయత్నాన్ని టీవీలో ప్రత్యక్ష ప్రసారంలోచూపితన సతీమణి మెలనియా ఆందోళనక గురయ్యారని, కాసేపు ఏమీ మాట్లాడలేకపోయారని ట్రంప్ చెప్పారు. ఆ ఘటన తర్వాత కూడా తాను బహిరంగ ర్యాలీల విషయంలో వెనకడుగు వేయనని స్పష్టం చేశారు.పౌరహక్కుల కోసం ఉద్యమించడంలో అగ్రగణ్యురాలైన ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ స్ఫూర్తిదాయక నేత అని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పేర్కొన్నారు.

# కేరళ సిఎం సహాయ నిధికి అదానీ, విక్రమ్ భారీ విరాళాలు

**తిరువనంతపురం, జులై 31:** వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన ఘటనలో దాదాపు 180 మందికిపైగా మృతిచెందినఘటన యావత్ దేశాన్ని కలిచి వేస్తోంది. ఈ క్రమంలో బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వంతో పాటు దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు ముందుకు వస్తున్నారు. వయనాడ్ విషాదంపై అదానీ గ్రూప్ తీవ్ర విచారం వ్యక్తం చేసింది. ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ప్రముఖ పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీ ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఇలాంటి సమయంలో కేరళ ప్రజలకు అదానీ గ్రూప్ అండగా నిలబడుతుందని అన్నారు. బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు రూ.5 కోట్ల విరాళం ప్రకటించారు. అదానీ గ్రూప్‌తో పాటు, ఆర్పీ గ్రూప్ రవి పిళ్లై, లూలు గ్రూప్ ఇంటర్నేషనల్ ఛైర్మన్ ఎంఎయూసఫ్, అలీ, కల్యాణ్ జువెలర్స్ ఛైర్మన్ ఎండి టిఎస్ కల్యాణరామన్‌లు కూడా ఒక్కొక్కరూ రూ.5 కోట్ల విరాళాన్ని సిఎం సహాయనిధికి అందిస్తున్నట్లు ప్రకటించారు. వయనాడ్ ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను ఆదుకునేందుకు సిఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.20లక్షలు విరాళంగా ఇస్తున్నట్లు నటుడు విక్రమ్ ప్రకటించారు.

# పాలస్తీనాను పోలియో మహమ్మారి ప్రాంతంగా ప్రకటించిన గాజా!

**గాజా, జులై31:** పాలస్తీనా ప్రాంతలో పోలియో మహమ్మారి కలకలం రేపుతోంది. పాలస్తీనా ప్రాంతాన్ని పోలియో మహమ్మారి ప్రాంతంగా గాజా ఆరోగ్యశాఖ ప్రకటించింది. ఇజ్రాయెల్ సైనిక చర్య వల్ల ఇక్కడ ఆరోగ్య మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయని.. ఈ పరిస్థితులు వైరస్ పునరుజ్జీవానికి దారి తీశాయిని ఆరోపించింది. దక్షిణ ఖాన్ యూనిస్ ప్రాంతంలో సేకరించిన మురుగు నీటి నమూనాల్లో సిపివి2 రకం కనిపించిందని ఆరోగ్యశాఖ ప్రకటించింది. ఏవైనా పోలియో కేసులు నమోదయ్యాయా అనే వివరాలను వెల్లడించలేదు. అయితే వైరస్ ఉనికి, గాజా స్ట్రిప్ సహా పొరుగు దేశాల్లోని నివాసితులకు ఆరోగ్యముప్పు. ప్రపంచ పోలియో నిర్మూలన కార్యక్రమానికి ఎదురుదెబ్బ అని పేర్కొంది.



## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ఎయిర్ పోర్టులో ఘనస్వాగతం

### స్వాగతం పలికిన రేవంత్‌రెడ్డి, సిఎస్ శాంతికుమారి

**శంషాబాద్,జూలై 31, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్‌గా నియమితులైన జిష్ణు దేవ్ వర్మ బుధవారం నగరానికి చేరుకు న్నారు. గవర్నర్‌గా నియమితులైన తర్వాత మొట్టమొదటి సారిగా హైదరాబాద్ విచ్చేసిన ఆయనకు శంషాబాద్ విమా నాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి డిజిపి జితేందర్ త్రివిధ దళాలల అధికారులు రా ష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్ రావు ఇతర ఉన్నతాధికారులు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం పలికారు.

## ఎప్ సెట్-2024 ఇంజనీరింగ్ రెండో విడతలో 81,490 సీట్ల కేటాయింపు

**మరో 5019 సీట్లు ఖాళీ, 87 కాలేజీల్లో 100 శాతం సీట్ల కేటాయింపు**

**ఆప్షన్లు ఇచ్చిన వారిలో సీటు రానివారు 9,084 మంది**

**కంప్యూటర్ సైన్స్ కోర్సుల్లో 98 శాతం సీట్ల కేటాయింపు**

**మొత్తం సీట్లలో 94 శాతం సీట్ల కేటాయింపు**

**సీటు పొందిన వారు 2 లోపు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి**

**సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన**

**హైదరాబాద్, జులై 31, ప్రభాతవార్త:** తెంగాణ ఎప్ సెట్-2024 కౌన్సెలింగ్‌లో భాగంగా రెండో విడ త సీట్ల కేటాయింపును బుధవారం చేపట్టారు. మొత్తం కన్వీనర్ కోటా సీట్లలో 94.20 శాతం సీట్లను రెండో విడతలో కేటాయించారు. రాష్ట్రం లోని 7 యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీల తోపాటు, 80 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 100 శాతం సీట్ల కేటాయింపు చేశారు. రాష్ట్రం లో 175 ఇంజనీరింగ్ కాలేజీల్లో 86,509 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉండగా.. వాటిలో 81,490 సీట్లను రెండో విడతలో కేటాయించినట్లు సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన ఒక ప్రకటనలో తెలిపారు. మరో 5019 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. మొత్తం సీట్లలో 94.20 శాతం సీట్లను రెండు విడతల్లో కేటాయించినట్లు తెలిపారు. రాష్ట్రంలో 98,435 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజర య్యారు. వారిలో రెండో విడతలో 70,129 మంది వెబ్ ఆప్షన్లనుఇచ్చారు. మొత్తం 81,490 మందికి సీట్ల కేటాయింపుచేశారు. రెండో విడతలో 2788 మందికి సీట్ల కేటాయింపు చేయగా.. 22,848 మందికి స్లైడింగ్‌కి అనుమతించారు. రాష్ట్రంలో 18 యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలే జీలు ఉండగా వాటిలో 5907 సీట్లకు గానూ 5014సీట్లనుకేటాయించారు. మరో 893 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లలో 84.88 శాతం సీట్లు కేటాయించారు. కోస్గిలో కొత్తగా ప్రారంభించిన ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీలో 197 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 129 సీట్లను కేటాయించారు. మరో 68 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్త సీట్లలో 65.48 శాతం సీట్లను కేటాయించారు. 2 ప్రైవేటు యూని వర్సిటీల్లో 1380 సీట్లు అందుబాటులో ఉం డగా.. వాటిలో 1365 సీట్లను కేటాయించారు. మరో 15 సీట్లు మాత్రమే ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లలో 98.91 శాతం సీట్లను కేటా యించారు. ఇక రాష్ట్రంలో ఉన్న 154 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో కన్వీనర్ కోటాలో 79,025 సీట్లకు గానూ 74,982 సీట్లను కేటాయించారు. మరో 4043 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లలో 94.88 సీట్లను కేటాయించారు. మొత్తంగా రాష్ట్రంలో ఉన్న 175 ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 86,509 కన్వీనర్ కోటా సీట్లకు గానూ.. 81,490 సీట్లను కేటాయించారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారిలో 9084 మందికి సీట్ల కేటాయింపు చేయలేదు. రెండో విడత సీట్ల కేటాయింపులో 6476 సీట్లు ఈడబ్ల్యూఎస్ కోటా సీట్లు ఉన్నాయి. సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 2 లోపుగా ఫీజు చెల్లించి ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని సూచించారు. సీటు పొందిన విద్యా ర్థులు ఫైనల్ ఫేజ్ సీట్ల కేటాయింపు పూర్తయ్యే లోపు ఆగస్టు 16, 17 తేదిల్లోపు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కాలేజీల్లో చేరకపోతే సీటునరద్దు అవుతుందని ప్రకటించారు.

### కోర్సుల వారీగా సీట్ల కేటాయింపులు..

కంప్యూటర్ సైన్స్ విభాగంలో మొత్తం 61,329 సీట్లు ఉండగా వాటిలో రెండు విడతల్లో 60,173 సీట్ల కేటాయింపు చేశారు. మరో 1156 సీట్లు మాత్రమే ఖాళీగా ఉన్నాయి. మొత్తం కంప్యూటర్ సైన్స్‌లో 98.12 శాతం సీట్లు కేటాయించారు. ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్స్‌లో 16,573 సీట్లు ఉండగా.. వాటిలో 14,895 సీట్లు కేటాయించారు. మరో 1678 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లలో 89.88 శాతం సీట్లను కేటాయించారు. ఇక కోర్ కోర్సులైన సివిల్, మెకానికల్ ఇంజనీరింగ్‌కు సంబంధించి 7429 సీట్లు ఉండగా.. వాటిలో 5591 సీట్లను కేటాయించారు. మరో 1838 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఈ కోర్సుల్లో 75.26 శాతం సీట్లను కేటాయించారు. ఇతర ఇంజనీరింగ్ కోర్సుల్లో 1178 సీట్లు ఉండగా.. వాటిలో 831 సీట్లను కేటాయించారు. మరో 347 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లలో 70.54 శాతం సీట్లను కేటాయించారు. ఓవరాల్‌గా రాష్ట్రంలో కన్వీనర్ కోటాలో 86,509 సీట్లకు గానూ 81,490 సీట్లను కేటాయించారు. మొత్తం సీట్లలో 94.20 శాతం సీట్లను కేటాయించారు.

## ఇంటర్ రెండో విడత అడ్మిషన్ల గడువు 20 వరకు పెంపు

### రెండోసారి గడువు పొడిగించిన ఇంటర్ బోర్డు

### ప్రభుత్వ కాలేజీల్లో ఇప్పటి వరకు 78వేలు చేరిక

**హైదరాబాద్, జులై 31, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ జూని యర్ కాలేజీల్లో మొదటి విడత అడ్మిషన్ల ప్రక్రియ జూన్ 30తో ముగిసింది. దాంతో రెం డో విడత అడ్మిషన్ల ప్రక్రియను జులై 31 కొన సాగిస్తూ ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకుంది. ఇప్పుడు మరోసారి రెండో విడత అడ్మిషన్ల ప్రక్రియను పొడిగిస్తూ ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకుంది. ఆగస్టు 20వరకు 2024-25 విద్యా సంవత్సరపు ఇంటర్ మొదటి సంవత్స రంలో అడ్మిషన్లు తీసుకోవడానికి గడువును పెంచినట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్ప టికే రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్లు పూర్తయి జూన్ 1 నుంచే క్లాసులను కూడా ప్రారంభించాయి. రాష్ట్రంలోని జూనియర్ కాలేజీల్లో2024-25 విద్యా సంవత్స రంలో మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం మే 8న ఇంటర్ బోర్డు అడ్మిషన్ల షెడ్యూల్‌ను జారీ చేసింది. మే 9 నుంచి జూన్ 30 వరకు మొదటి విడత అడ్మిషన్ల ప్రక్రియను నిర్వహిం చారు. కానీ రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఇప్పటివరకు సుమారు 78వేల మంది విద్యార్థులు మాత్రమే చేరినట్టు తెలుస్తోంది. కేవలం ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్ల కోసమే గడువును పొడిగించినట్టు తెలుస్తోంది.

### అనుమతి లేకుండా మద్యం పార్టీ నిర్వహిస్తున్న రిసార్ట్స్‌పై

## ఎక్సైజ్ పోలీసుల దాడి, 37 మద్యం బాటిళ్లు స్వాధీనం, ఇద్దరిపై కేసు నమోదు



ఎక్సైజ్ పోలీసుల దాడిలో పట్టుబడిన మద్యం బాటిళ్లు

**ఘట్‌కేసర్ రూరల్, జూలై 31, ప్రభాత వార్త:** ఎక్సైజ్ పోలీసుల అనుమతి లేకుండా మద్యం పార్టీ నిర్వ హిస్తున్న బుల్లి తెర నటీనటుల బర్త్ డే పార్టీని ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీసులు దాడి చేసి భగ్నం చేశారు. ఈ సంఘటనలో మద్యాన్ని స్వాధీనం చేసుకుని పార్టీ నిర్వాహకులు ఇద్దరిపై కేసు నమోదు చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఘట్‌కేసర్ మండలం అంకుశాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో వరంగల్ జాతీయ రహదారికి దగ్గరలో గల ది కాంటినెంటల్ రిసార్ట్స్‌లో సోమవారం రాత్రి అనుమతి లేకుండా బుల్లితెర నటుడు బిగ్‌బాస్ ఫేమ్ మహబూబ్ బర్త్‌డే పార్టీ నిర్వహిస్తున్నారని పోలీసులకు విశ్వస నీయ సమాచారం అందింది. ఈ మేరకు మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ పోలీ సులు, స్థానిక ఎక్సైజ్ పోలీసులతో కలిసి సం యుక్తంగా రిసార్ట్స్‌పై దాడి చేసినట్లు తెలిపారు. బర్త్ డే పార్టీకి 20 మందికిపైగా బుల్లి తెర నటినటులు మరి కొందరు వీఐపీలు హాజరు కాగా పోలీసుల దాడిలోదాడిలో 37 మద్యం బాటిళ్లు లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. ఈ సంఘ టనకు బాధ్యులైన రిసార్టు యాజమాని కోలా సుధీర్ కుమార్, పార్టీ నిర్వాహకుడు షేక్ సుబా నీపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. పట్టుబడిన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీసులు తెలిపారు.



బుధవారం హిమాయత్‌నగర్‌లో మధ్యాహ్న భోజన పథకం కార్మికులను అడ్డుకుంటున్న పోలీసులు

## మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటీకరించొద్దు

### చలో అసెంబ్లీ ప్రదర్శనకు వచ్చిన కార్మికుల అరెస్టు

**హైదరాబాద్ (సైఫాబాద్), జులై 31 ప్రభాతవార్త:** మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు పరం చేయ రాదని, కార్మికుల డిమాండ్లను అమలు చేయా లని కోరుతూ బుధవారం 'చలో అసెంబ్లీ ప్రద ర్శన'కు బయలుదేరిన వందలాది మంది కార్మికు లను బుధవారం పోలీసులు అడ్డుకుని హిమా యత్‌నగర్‌లో అరెస్టుచేశారు. తెలంగాణ మధ్యా హ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఇచ్చిన పిలుపు మేరకు వివిధజిల్లాల నుంచి వచ్చిన కార్మి కులు హిమాయత్‌నగర్‌లోని ఎఐటియుసి కార్యాల యంకు చేరుకుని ప్రదర్శన ప్రారంభించారు. దీం తో పోలీసులు అడ్డుకుని బలవంతంగా వందలాది మందిని అరెస్టు చేయగా వారి మధ్య వాగ్వివా దం, తోక్కిసలాట జరిగింది. అంతకు ముందు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, ఈ పథకాన్ని ప్రైవేటు పరం చేయరాదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు వంటలు చేసి పెడుతున్న కార్మికులకు బిల్లులు చెల్లించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నా యని విమర్శించారు. అఖిల భారత మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు డా.బి.వి.విజయలక్ష్మి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం కార్మికులను వివిధ ప్రాంతాలలో అరెస్టులు చేయడం దారుణమన్నారు. దీనిని తక్ష ణమే విరమించుకుని కార్మికుల డిమాండ్లను అమ లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐట ియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్, గౌరవఅధ్యక్షురాలు డి.కమలారెడ్డి, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.ప్రేమ్‌పావని, జంపాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.




బుధవారం జరిగిన ధర్నాలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

## ఆటోడ్రైవర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

### రవాణా కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయాలి: ఎమ్మెల్యే కూనంనేని

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జూలై 31,ప్రభాతవార్త:** ఆటో డ్రైవర్ల సమస్యలు తక్షణమే పరిష్కరిం చాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఆటో రిక్షా డ్రైవర్స్ మరియు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరై కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందక రవాణా రంగంలో ఉన్న ఆటో, క్యాబ్, డిసిఎం, లారీ, బస్సు డ్రైవర్ల జీవితాలు దుర్భరంగా గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2014 నుండి ఆటో మీటర్ చార్జీలు పెంచకుండా, ఆటో డ్రైవర్ల న్యాయమైన సమస్యలు పరిష్కరించకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ద్రోహం చేసిందని ఆరోపించారు. పెరిగిన నిత్యావసరాలకు అనుగుణంగా ఆటో మీటర్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. రవాణారంగంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై అసెంబ్లీలో లేవనెత్తి, పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

యూనియన్ అధ్యక్షులు కే.జములయ్య, ప్రధాన కార్యదర్శి బి. వెంకటేశం మాట్లాడుతూ రవాణా కార్మికుల సంక్షేమానికై సంక్షేమ బోర్డును తక్షణమే ఏర్పా టుచేయాలని, అక్రమంగా తిరుగుతున్న ఓలా, ఊబర్, ర్యాపిడోలను నిషేధించాలని, 2019 మోటర్ వాహన చట్టాన్ని రద్దు చేయాలని, ప్రమా దబీమా 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో యూనియన్ నాయ కులు మోహన్ రావు, సామల భాస్కర్, శోభన్, సాయిలు, హరిసింగ్‌నాయక్, క్యాబ్స్ యూని యన్ అధ్యక్షులు బైరగోని రాజుగౌడ్, తిరుమ లేష్‌గౌడ్, ఏఐటియూసీ నాయకులు ఎండి ఇమ్రాన్, కమతం యాదగిరి, మల్లేష్, మోహన రావు తదితరులు పాల్గొన్నారు.

## భూ వినియోగ పాలసీ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి

### కేంద్రాన్ని డిమాండ్ చేసిన సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ

**హైదరాబాద్, జులై 31, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభు త్వం తీసుకొచ్చిన భూ వినియోగ పాలసీ చట్టా న్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ చట్టంతో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆందోళన వ్యక్తం చేశారు. భూ వినియోగ పాలసీ చట్టాన్ని సవరణ చేస్తూ కేంద్ర ప్రభుత్వం చట్టం చేయ డాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. ఈ సవరణ ద్వారా ప్రభుత్వ భూములు, ప్రభుత్వ రంగ సంస్థల భూములను కేంద్ర బొగ్గు గనుల శాఖ ద్వారా ప్రైవేటు సంస్థలకి లీజుకి ఇచ్చి ఆ భూమిలో మైనింగ్ చేసేందుకు చట్టంలో అవకా శం కల్పించిందని మండిపడ్డారు. ఈ చట్టం తెలంగాణ రాష్ట్రంలో సింగరేణికి, రాష్ట్ర ప్రజానీ కానికి ద్రోహం చేస్తున్నందున తక్షణం ఈ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ఉపసంహారిం చుకోవాలని తమ్మినేని వీరభద్రం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సత్తుపల్లి, కోయ గూడెం బ్లాకులను ప్రైవేటు సంస్థలకి ఇప్పటికే కేటాయించినప్పటికీ పాలసీ ఆటంకాల వల్ల తవ్వకాలు నిలిచిపోయాయని తెలిపారు. ఆ రెండు బ్లాకులు కూడా సింగరేణికి కేటాయిం చాలని తమ్మినేని డిమాండ్ చేశారు. శ్రావణపల్లి బ్లాకును వేలంపాట పెట్టకుండా సింగరేణికే ఇవ్వాలన్నారు.తెలంగాణ బిడ్డ కిషన్ రెడ్డి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కావడంతో సింగరేణికి భద్రత ఏర్పడుతుందని తెలంగాణ ప్రజలు, సిం గరేణి కార్మికులు ఆశించారన్నారు. కానీ బీజేపీ నాయకత్వం మోసం చేసిందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంశాసనసభలో తక్షణమే తీర్మా నం చేయాలని తమ్మినేని డిమాండ్ చేశారు.

## శాసనమండలిలోనూ ఆమోదం పొందిన ద్రవ్య వినిమయ బిల్లు

### బిల్లును ప్రవేశ పెట్టిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

### ఉదయం పిటిషన్లు, స్పెషల్ మెన్షన్లతో కొనసాగిన సభ



**హైదరాబాద్, జులై 31, ప్రభాతవార్త:** తెలంగాణ శాసనమండలిలోనూ ద్రవ్య వినిమయ బిల్లు ఆమోదం పొందింది. ఉదయం 10 గంటలకు శాసనమండలి సమావేశాలు ప్రారంభం కాగానే.. స్పెషల్ మెన్షన్స్, పిటిషన్లను స్వీకరించనున్నట్టు మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రక టించారు. దీంతో మండలిలో ఉన్న శాసనమండలి సభ్యులు పలువురు తమ పిటిషన్లను, స్పెషలన మెన్షన్లను సభ ముందుంచారు. ఇందుకు సంబం ధించిన పిటిషన్లు, స్పెషల్ మెన్షన్లను నోట్ చేసుకున్నట్టు మంత్రులు తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పిటషన్‌తోపాటు, స్పెషల్ మెన్షన్‌ను సభ ముందుంచారు. బీజేపీ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, కాంగ్రెస్ సభ్యుడు టి జీవన్ రెడ్డి, బల్మూరి వెంకట్, తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు వాణి దేవి, ఎంఎస్ ప్రభాకర్, రాజేశ్వరరావు, తాతా మధు, షేర్ సుభాష్ రెడ్డి, సత్యవతి రాథోడ్, మహమూద్ అలీ, ఎల్ రమణ, ఎంఐఎం మీర్జా తదితరులు తమ పిటి షన్లు, స్పెషల్ మెన్షన్లను సభ ముందుంచారు. పిటిషన్లు, స్పెషల్ మెన్షన్లు ముగిసిన అనం తరం ఉదయం 11.20 నిమిషాలకు సభను వాయిదా వేస్తున్నట్టు ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రకటించారు. అనంతరం అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లు ఆమోదం పొందిన తరువాత ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సాయంత్రం శాసనమండలిలో ద్రవ్య వినిమయ బిల్లును ప్రవేశ పెట్టారు. అనం తరం ద్రవ్యవినిమయ బిల్లు ఆమోదం పొందింది.




బుధవారం వివరాలు వెల్లడిస్తున్న డిసీపీ బాలస్వామి చిత్రంలో ఏసీపి జగన్, ఇన్స్‌పెక్టర్ రాజేందర్

## అత్యాచారఘటనలో డ్రైవర్ అరెస్టు

### గంటల వ్యవధిలోనే నిందితుని అరెస్టు చేసిన పోలీసులు

**హైదరాబాద్ (తార్నాక), జులై 31 ప్రభాతవార్త:** రన్నింగ్ బస్సులో మహిళపై అత్యాచారం చేసి పారిపోయిన నిందితుడిని అరెస్టు చేసినట్లు ఈస్ట్‌జోన్ డీసీపీ బాలస్వామి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఒ.యూ ఏసీపీ కార్యాల యంలో ఏసీపి జగన్, ఇన్స్‌పెక్టర్ రాజేందర్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. నిందితుడిపై 64(1) బిఎన్ఎస్ యాక్ట్‌కింద కేసు నమోదు చేసినట్లు చెప్పారు. హరికృష్ణ ట్రావెల్స్‌కు చెందిన స్లీపర్ బస్సు నిర్మల్ నుంచి పామూరుకు సోమవారం సాయంత్రం ఆరుగంటలకు డ్రైవర్లు ఈర్ల కృష్ణ బాబు(31), రామగిరి సిద్దయ్య (32)లతో బయలు దేరింది. బస్సులో 36 మం ది ప్రయాణికులతో పాటు బాధితురాలు(25) తన తొమ్మిదేళ్ల కుమార్తెతో కలిసి బెర్త్ నెం.1లో కూర్చుంది. రాత్రి పదిన్నర సమయంలో మెదక్ జిల్లా చేగుంట సమీపంలో డిన్నర్ కోసం బస్సును ఆపారు. తిరిగి బస్సు ప్రారంభయయ్యే సవయాల్లో బస్సు డ్రైవర్ కృష్ణ బాబు ఆమెను బెర్త్ నెం.5,6లో నెంబర్లలోకి వెళ్లాలని చెప్పాడు. దీంతో ఆమె కూతురుతో కలిసి వెళ్లి నిద్రిస్తున్నారు.ప్రయాణికులందరు ఘాడ నిద్రలో ఉండగా బస్సును మరో డ్రైవర్ సిద్దయ్యకు ఇచ్చాడు, ఘాడనిద్రలో ఉన్న ఆమెను చూసి అకస్మాత్తుగా బెడ్ షీట్‌ను ఆమె నోట్లో కుక్కి అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధితురాలి కేకలు వేయడంతో మెట్టుగూడ వద్ద డ్రైవర్ సహా యంతో కృష్ణ బస్సు దిగి పారిపోయాడు. తోటి ప్రయాణికుల సహాయంతో బాదితురాలు డయల్ 100కు ఫోన్ చేసింది.దీంతో ఒ.యూ పోలీసులు తార్నాక ప్రధాన రోడ్డులో బస్సును ఆపారు. బస్సులో ఉన్న ప్రయాణికులను ఇతర బస్సులో పంపించారు. బాధితురాలిని వైద్యపరీక్షల కోసం హాస్పిటల్‌కు తరలిం చారు. సిద్దయ్యను అదుపులోకి తీసుకున్నారు. పారిపోయిన నింది తుడు కృష్ణను యాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో అరెస్టు చేశారు. ఇద్దరిని బుధవారం రిమాండ్ కు తరలిస్తున్నట్లు చెప్పారు. నేరం జరిగిన 20 గంటలలోపే పోలీసులు కేసును ఛేదించారు.

## పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం నాశనమైంది

### రూ.7లక్షల కోట్ల అప్పును ఎక్కడ ఖర్చు చేశారో చెప్పాలి: అసెంబ్లీలో కాంగ్రెస్ ఎమ్మెల్యే వివేక్



**హైదరాబాద్, జులై 31, ప్రభాతవార్త :** బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో తెలంగాణను నాశనం చేసిందని కాంగ్రెస్ ఎమ్మెల్యే జి.వివేక్ విమర్శిం చారు. రాష్ట్ర అభివృద్ధికి రూ.లక్షల కోట్లు అప్పు చేశామంటున్న ఆ పార్టీ నేతలు ఎక్కడ ఖర్చు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. బుధవారం అసెంబ్లీలో ద్రవ్యవినిమయ బిల్లుపై ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమ యంలో హామీ ఇచ్చిన విధంగా రెండు విడుతల్లో రుణమాఫీ చేశామనీ, ఆగస్టు 15 వరకు రూ.2 లక్షల రుణమాఫీ చేశామనీ, ఆగస్టు 15 వరకు రూ.2 లక్షల రుణమాఫీ చేసి తీరుతామని స్పష్టం చేశారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేసిన సంస్కరణలే దేశాభివృద్ధికి తోడ్పడు తున్నా యన్నారు. సోనియా గాంధీ ఇచ్చిన మాట ప్రకారం 2014లో తెలంగాణ ఇచ్చారనీ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం సందర్భంగా రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేశామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఐదేళ్లలో రుణమాఫీ అంటూ రైతులను అంటూ రైతులను ఇబ్బంది పెట్టిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన రుణమాఫీ వడ్డీకే సరిపోలే దన్నారు. తెలంగాణ రైతులను ఆదుకోవడానికి రైతు భరోసా కార్యక్రమం ఇంప్లిమెంట్ కోసం రైతుల నుంచి సలహాలు స్వీకరిస్తుందన్నారు. రైతుల అభిప్రా యం మేరకే రైతు భరోసా అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వ అడుగులు వేస్తోందన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం కౌలు రైతులను పట్టించుకోలేదనీ, కౌలు రైతులను ఆదుకునేందుకు రూ.12 వేలు, కౌలు రైతులకు రూ.15 వేలు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొ న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వైద్యం కోసం భార్యల మీద పుస్తెలు అమ్ముకోవాల్సి వచ్చిందని ఈ సందర్భంగా వివేక్ విమర్శించారు.

## రవాణా శాఖలో ప్రజలకు పారదర్శక సేవలు

**వాహనదారులు నేరుగా రాకుండా 3.22 లక్షల ఆన్‌లైన్ కార్యకలాపాలు**

**ఎం గవర్నెన్స్ ద్వారా ఎక్కడి నుంచైనా ఆర్‌టిఏ సర్వీసులు**

**మార్చి నాటికి రవాణా శాఖకు రూ.6990.28 కోట్ల ఆదాయం**

**కాలుష్య నియంత్రణకు ఎలక్ట్రిక్ వాహనాల వినియోగానికి ప్రోత్సాహం**

**అసెంబ్లీలో రవాణా ఫలితాల బడ్జెట్**

**హైదరాబాద్, జులై 31, ప్రభాతవార్త:** రవాణా శాఖలో ఎలాంటి ఆస్కారం లేకుండా ప్రజలకు పారద ర్శకంగా సేవలు అందిస్తున్నామని తెలంగాణ ప్రభుత్వం పేర్కొంది. వాహనదారులు నేరుగా కార్యాలయాలకు రాకుండా 3.22 లక్షల కార్యక లాపాలు నిర్వహించినట్లు వెల్లడించింది. 2024 25 వార్షిక బడ్జెట్ సందర్భంగా శాసనసభ ముం దు ఉంచిన ఫలితాల బడ్జెట్‌లో రవాణా శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలను విశదీకరించారు. ఆర్‌టిఎ సర్వీసులను వినియోగించుకోవాలని అనుకునే పౌరుడికి రవాణా శాఖలో ఎక్కడైనా ఎప్పుడైనఆ ఆన్‌లైన్ సర్వీసుగా పిలువబడే ఒక ప్రాజెక్టు ద్వారా రవాణా శాఖ ఎం.గవర్నెన్స్‌పై ఎక్కువగా ఆధారపడాలని నిర్ణయించింది. 2020 ఆగస్టులో ప్రారంభించిన ఈ ప్రాజెక్టు ద్వారా లైసెన్సులు, రిజిస్ట్రేషన్లు, పర్మిట్లకు సంబంధించిన మొత్తం 18 సేవలు ఈ ప్రాజెక్టులో లభ్యమ వుతున్నాయని వివరించింది. ద్విచక్ర, భారీ వాహనాలు, కార్ల డ్రైవర్లకు లైసెన్సులను జారీ చేయడం, వాహనాల రిజిస్ట్రేషన్లు, పర్మిట్లు జారీ, పన్నువసూలు చేయడం, వాహనాల ఉల్లంఘనలు నియంత్రించడంలో రవాణా శాఖ కీలక పాత్రను పోషిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణలో రిజిస్టర్డ్ అయిన మొత్తం 1.66 కోట్ల వాహనాల ద్వారా 2023 24 ఆర్థిక సంవత్సరానికి, 2024 మార్చి నెలవరకు రవాణాశాఖకు మొత్తంగా రూ. 6990.28కోట్ల మేర ఆదాయాన్ని సముపార్జిం చడం జరిగింది. కాగా, రాష్ట్రంలో వాహన కాలుష్యాన్ని నియంత్రించడంలో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు గాను రవాణా శాఖ వివిధ కేటగిరీలలోని ఎలక్ట్రిక్ వాహనాలపై రిజిస్ట్రేషన్ రుసుము, రోడ్డు టాక్స్‌ను నూటికి నూరు శాతం మినహాయిం చడమైంది. వీటిలో ద్విచక్ర వాహనాలు 1,70,000, నాలుగు చక్రాల ప్రైవేటు కార్లు 8000, నాలుగు చక్రాల కమర్షియల్ ప్యాసింజర్ వాహనాలు 2000, జీహెచ్ఎంసి ప్రాంతంలో ఆటో రిక్షాలు 3,500, జీహెచ్ఎంసి వెలువల ఆటో రిక్షాలు 16,500, లైట్ గూడ్స్ వెహికిల్స్ 10,000, బస్సులు 500 ఉన్నట్లు రవాణా శాఖ బడ్జెట్‌లో పేర్కొంది. ఇక వాహనదారులు ట్రాఫిక్ ఉల్లంఘనలకు సంబంధించి మెరుగైన ఆమలు కోసం రవాణా శాఖ పోలీస్ శాఖతో ఆన్‌లైన్‌లో సమచారాన్ని పంచుకోవడం జరుగుతోందని ప్రభుత్వం పేర్కొంది. వాహన బీమా వివరాలకు సంబంధించి ఇన్సూరెన్స్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఆఫ్ ఇండియాతో ఏకీకరణ సాధించిందనీ, పౌరులకు వారి యొక్క ఆర్థిక లావాదేవీల స్థితిని తెలపడానికి, డ్రైవింగ్ లైసెన్సుల స్థిరీకరణకు, పన్ను చెల్లింపులు, ఇతర వాహనదారులకు సం బంధించి లావాదేవీలు పునరుద్ధరణను గుర్తు చేయడం జరిగిందని పేర్కొంది.

# ద్రవ్య వినిమయ బిల్లు సవరించండి

## శుష్క హామీలు, శూన్య హస్తాల బడ్జెట్

### ఆరు గ్యారంటీలకు నిధులు కేటాయించాలి

### కొత్త ఉద్యోగం ఒక్కటి ఇచ్చినా రాజకీయ సన్యాసం

### ప్రభుత్వానికి బిఆర్ఎస్ సభ్యుడు కెటిఆర్ సవాల్



**హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త:** రాష్ట్ర ద్రవ్య వినిమయ బిల్లును సవరించాలని బిఆర్ఎస్ సభ్యులు కల్వకుంట్ల తారక రామారావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, వాగ్దానాలు, ఆరు గ్యారంటీ పథకాల అమలుకు వార్షిక అంచనా బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడంతో వీటన్నింటిని సవరించాలన్నారు. శాసనసభలో బుధవారం ద్రవ్య వినిమయ బిల్లుపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ అనవసర వ్యయాలు, దుబారా ఖర్చులు తగ్గించుకుని హామీలు, వాగ్దానాలకు అనుగుణంగా నిధులు కేటాయించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫేస్టోలో అరచేతిలో వైకుంఠం చూపించిందని విమర్శించి, బడ్జెట్‌లో మాత్రం మోచేతికి బెల్లం పెట్టిందని ఎద్దేవా చేశారు. బడ్జెట్ అంతా శుష్క ప్రయియాలు, శూన్య హస్తాలుగా ఉందని వ్యాఖ్యా నించారు. మూడు తిట్లు, ఆరు అబద్ధాలతో పొద్దున లేస్తే బట్ట కాల్చి మీద వేసే పనులు మాత్రమే ఇందులో కనపడుతున్నాయని తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అభినందించడం కాదని అభిశంసించాలని మండిపడ్డారు. ఏం చూసి, ఏం చేశారని ప్రభుత్వాన్ని అభినందించాలని నిలదీశారు. ఆరు నూరైనా ఆరు గ్యారెంటీ పథకాలను వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి, మాట తప్పినందుకా, డిక్లరేషన్‌కు దిక్కు మొక్కు లేకుండా చేసినందుకా, 420 హామీలను తుంగలో తొక్కినందుకు అభినందించాలా అని ప్రశ్నించారు. రుణ మాఫీ, రైతు భరో సాలో కోతలు పెడుతున్నారని, మహిళలకు తులం బంగారం ఇస్తామని దానికి అతీగతీ లేదని, యువతులకు స్కూటీల ప్రస్తావనే పక్కన పెట్టారన్నారు. ఎన్నికలకు ముందు రజనీకాంత్‌లని, ఎన్నికల తర్వాత గజనీకాం త్‌లు అయిపోయారని ఎద్దేవా చేశారు. ప్రజల పక్షాన కొట్లాడతామని స్పష్టం చేశారు. దేశంలోనే తెలంగాణ 74 శాతం అభివృద్ధి వ్యయంతో అగ్రభాగాన ఉందన్నారు. రూపాయిలో 47 పైసలు వేతనాలు, పెన్షన్లు, వడ్డీ చెల్లింపులు, సబ్సిడీల వ్యయం కింద పోను (కమిటెడ్ ఎక్స్‌పెండిచర్) 53 పైసలు అదనంగా ఉన్నాయని తెలిపారు. 2014లో రెవెన్యూ సర్ ప్లస్ 369 కోట్ల రూపాయలు ఉండగా, 2022-23లో ఇది 5,944 కోట్లకు పెంచి కాంగ్రెస్ ప్రభుత్వానికి అప్పగించామని వివరించారు. ఈ ఎన్నిమిది నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఒక్క ఉద్యోగం ఇవ్వలేదన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రతీ ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, ఏడాది లోపే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని, అది ఎక్కడకు పోయిందని ప్రశ్నిం చారు. మరోపక్క బడ్జెట్‌లో 30 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు బడ్జెట్‌లో పేర్కొన్నారని, ఇవి తమ హయంలో నోటిఫికేషన్లు ఇచ్చిన పరీక్షలు తదితర వాటిని నిర్వహించామని, వాటిని తాము ఇచ్చినట్లు చెప్పుకోడం సరికాదని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇప్పుడు మీరు వాటికి నియామక పత్రాలు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను, నిరుద్యోగులను తప్పుదోవ పట్టించిన మీ మీద ఛార్జిషీటు వేయాలని అన్నారు.

## పదేళ్లలో 30 వేల ఉద్యోగాలు ఎందుకివ్వలేదు

### అసెంబ్లీలో తారకరామారావుకు మంత్రి అనసూయ కౌంటర్



**హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త:** ఉద్యోగాల విషయంలో బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతను మోసం చేసిందని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ విమర్శిం చారు. శాసనసభలో బుధవారం ద్రవ్య వినియమయ బిల్లుపై జరిగిన చర్చలో బిఆర్ఎస్ సభ్యులు కల్వకుంట్ల తారకరామారావు చేసిన విమర్శలకు మంత్రి కౌంటర్ ఇచ్చారు. అహనా పెళ్లంటా అనే సినిమా అందరికీ గుర్తు ఉంటుందని, అందులో నటుడు కోటా శ్రీనివాసరావు కోడి కథ గుర్తుకు వస్తోందని తెలిపారు. ఈ విధంగానే ఎన్నికల సమయంలో ఉద్యోగాలు అంటూ ఆశపెట్టారని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎన్నికలు అయిపోగానే మళ్లీ దాని గురించి మాట్లాడరని ఎద్దేవా చేశారు. మళ్లీ ఎన్నికలు అనగానే నోటిఫికేషన్లు అంటూ ఊరించి ఉసూరుమనిపించారని మండిపడ్డారు తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగులను బిఆర్ఎస్ మోసం చేసిందన్నారు. ఉద్యమ సమయంలో కేసీఆర్ ఇంటికో ఉద్యోగం అన్నారని గుర్తు చేశారు. దీని ప్రకారం పదేళ్లలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలని నిలదీశారు. ఉద్యోగాలు ఇవ్వక పోగా బిఆర్ఎస్ నేతలు ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్లేందుకు కూడా భయపడ్డారని వ్యాఖ్యానించారు. నోటిఫికేషన్లు ఇచ్చామంటున్న మీ ప్రభుత్వ 10 ఏళ్ల మయంలో 30 వేల ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేకపోయారని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ఎన్నో పరీక్షలకు సంబంధించిన ప్రశ్నా పత్రాలు లీకయ్యాయని ఆరోపించారు. పేపరు లీకేజీలతో నిరుద్యోగులకు తీవ్ర నష్టం జరిగిందని తెలిపారు. మేము అధికారంలోకి వచ్చి స్వల్ప కాలం మాత్రమే అయిందని, తప్పనిసరిగా నిరుద్యోగులకు న్యాయం చేస్తామని స్పష్టం చేశారు.

## సిఎం రేవంత్‌రెడ్డితో కలిసి రాష్ట్ర అభ్యున్నతికి పాటు పడుతా

### తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సందేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై31:** తెలంగాణ గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన జిష్ణుదేవ్ వర్మ, రాష్ట్ర ప్రజానీకానికి తన సందేశాన్ని అందించారు. తనకు రాష్ట్ర గవర్నర్‌గా అవకాశం కల్పించిన భారత రాష్ట్రపతికి,ప్రధానికి ధన్యవాదాలు తెలియజేశారు. త్రిపుర నుంచి వచ్చిన తాను గొప్ప సంస్కృతి,సుసంపన్నమైన వారసత్వ సంపద,సారవంతమైన నేలలతో దేశ నడిబొడ్డున ఉన్న తెలంగాణకు సేవ చేయడం గర్వంగా ఉందన్నారు.తెలంగాణ చైతన్యవంతమైన ప్రాంతమంటూ వ్యాపారాలకు సైతం కేంద్ర బిందువుగా మారిందన్నారు. రాష్ట్రంలో యువకుడు ముఖ్యమంత్రిగా ఉన్నారని, మంచి మంత్రివర్గ ఉందని, వారితో కలిసి రాష్ట్ర అభ్యున్నతికి పాటు పడుతానని తెలిపారు. సుస్థిర ఆర్థికాభివృద్ధితో పాటు సామాజిక అంశాల్లో తెలంగాణను అగ్రగామిగా ఉంచేందుకు అందరితో కలిసి పనిచేస్తానన్నారు. యువతకు మంచి విద్య,ఉద్యోగావకాశాలు కల్పించేలా కృషి చేసి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రైతు రుణమాఫీ గురించి ప్రస్తావించిన ఆయన, రాష్ట్ర ప్రభుత్వం రైతులను రుణ విముక్తులను చేసిందన్నారు. సామాజిక న్యాయం చివరి వ్యక్తికి సైతం అందాలని గవర్నర్ పేర్కొన్నారు.ఐక్యతతో ఉంటూ సుస్థిరాభివృద్ధి సాధించే దిశగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాలని తెలంగాణ సమాజానికి తన పిలుపునిచ్చారు. గవర్నర్‌గా రాజ్యాంగ విలువలకు కట్టుబడి, పారదర్శకంగా విధులు నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు.

## అసెంబ్లీ మీడియా పాయింట్ ..

### సిఎం రేవంత్‌రెడ్డికి మహిళలంటే గౌరవం లేదు : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



ముఖ్యమంత్రికి రేవంత్ రెడ్డి కి మహిళలంటే గౌరవం లేదని బిఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈమేరకు బుధవారం అసెంబ్లీ వాయిదా పడ్డ అనం తరం మీడియా పాయింట్ వరకు నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈసందర్భంగా అక్కడ మీడియాతో మాట్లాడుతూ అక్కలను నమ్ముకుంటే బతుకు జూబ్లీ బస్టాండ్ అవుతుం దంటూ మహిళలను అవమనించే విధంగా సిఎం మాట్లాడారు. సిఎంకు మహిళ లంటే గౌరవం లేదు. గౌరవం ఉంటే వెంటనే రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి అని సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు.

**సభలో సబితను అవమానించారు : సునీతాలక్ష్మారెడ్డి**

ఆరోజు నిండుసభలో ద్రౌపదని అవమానించారని..ఈరోజు సభలో సబితను అవమానించారని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు.

**కండకావరంతో ఆడబిడ్డలను అవమానించారు సిఎం రేవంత్‌రెడ్డిపై కెటిఆర్ మండిపాటు**

నోరు జారితే ఎవరైనా తమ వ్యాఖ్యలు వెనక్కి తీసకుంటారని కానీ కండకావరంతో ఆడబిడ్డలను అవమానించారంటూ సిఎం రేవంత్‌రెడ్డిపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వ కుంట్ల రామారావు మండిపడ్డారు.

### సభలో మహిళలకు అవమానం జరగలేదు

**బిఆర్ఎస్ నేతలు వక్రీకరించి సభను తప్పుదోవ పట్టిస్తున్నారు**

**కాంగ్రెస్ మహిళా ఎమ్మెల్యేలు యశస్వినిరెడ్డి, పరిణితారెడ్డి, మట్ట రాగమయి**

ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి రెడ్డి ఆరోపిస్తున్నట్లుగా అసెంబ్లీలో మహిళలకు ఎక్కడా అమానం జరగలేదని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. ఈమేరకు బుధవారం అసెంబ్లీ మీడియాపాయింట్ వద్ద మహిళా ఎమ్మెల్యేలు పరిణితారెడ్డి, మట్ట రాగమయిలతో కలిసి మాట్లాడారు.

**ఇంకా తామే అధికారంలో ఉన్నట్లు ప్రవర్తిస్తున్నారు : ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య**

ద్రవ్యబిల్లును అమోదించే సమయంలో బిఆర్ఎస్‌వాళ్లు ఇంకా తామే అధికారంలో ఉన్నట్లు ప్రవరిస్తున్నారు. తెలంగాణ సభ్యసమాజం తలదించుకునే విధంగా ఉంది. ఏదో రకంగా ప్రభుత్వాన్ని బద్నాంచేయాలని చూస్తున్నారని బీర్ల ఐలయ్య మండిపడ్డారు. స్పీకర్, సిఎం మాట్లాడుతున్న సమయంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అప్రజాస్వామికంగా వ్యవహరించారని కాంగ్రెస్ ఎమ్మెల్యే మధసూధన రెడ్డి అన్నారు. రేవంత్‌రెడ్డి సిఎంగా కూర్చోవడం ఓర్వలేకపోతున్నారని కాంగ్రెస్ ఎమ్మె ల్యే శంకరయ్య పేర్కొన్నారు.

# బతుకమ్మ చీరెల పథకంలో అవినీతి

### కెసిఆర్ చీల్చి చెండాడుతా అంటే బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ వేసుకొచ్చా

### కెటిఆర్‌పై సిఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై31:** సభను తప్పుదోవ పట్టించడానికి కెటిఆర్‌కు ఇచ్చిన సమయాన్ని వినియోగించుకోవడానికి చూస్తున్నారని,సూచన అనే ముసుగులో మోసం అనే ప్రణాళికను ప్రజల మెదళ్లలో చొప్పిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దుయ్యబట్టారు. పదేళ్ల పాలన చేసినవారు పది నెలలు పూర్తిచేసుకోని ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని దుయ్యబట్టారు. విపక్ష నేతలు అనుభవంతో ఏవైనా సూచనలు చేస్తారని ఎదురు చూశానని, కెసిఆర్ చీల్చి చెండాడుతా అంటే బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ వేసుకొని వచ్చానని, అదేందో చేద్దామని, మంత్రి వెంకట్‌రెడ్డి అసెంబ్లీకి ఉదయం 9.30 గంటలకే వచ్చి సభలో కూర్చున్నారని పేర్కొన్నారు. ఎన్నికలైపోయాయి ప్రతిపక్షంగా మీ పాత్ర పోషించండి అని చెప్పారు, అసెంబ్లీలో కెటిఆర్ వ్యాఖ్యలకు సిఎం రేవంత్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు. బతుకమ్మ చీరల పథకంలో అవినీతి జరిగిందని, నేత కార్మికులక పని కల్పించామంటూ అబద్దాలు చెప్పారన్నారు. బతుకమ్మ చీరల డబ్బులు బకాయి పెడితే మేం చెల్లించామన్నారు. బతుకమ్మ చీరల కాంట్రాక్ట్ బినామీలకు అప్పగించారని, సూరత్ నుంచి కిలోల చొప్పున చీరలు తెచ్చి కమిషన్ కొట్టేశారన్నారు. ఎంఎంటిఎస్‌ను విమానాశ్రయం వరకు వేస్తామంటే అనుమతి ఎందుకివ్వలేదన్నారు.దీని వెనుక ఆర్థిక కుట్ర ఏంటో అందరికీ తెలియాలన్నారు. మేమెప్పుడు మీలాగా పాతబస్తీని ఇస్తాం బుల్ చేస్తామని చెప్పలేదని, హుస్సేన్‌సాగర్ నీళ్లను కొబ్బరి నీళ్లలాగా మార్చుతామనలేదన్నారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని, టూరిజం హబ్ క్రియేట్ చేస్తామంటున్నాం, స్కిల్ యూనివర్సిటీ నిర్మాణానికి గురువారం శంకుస్థాపన చేస్తున్నామన్నారు..

## ఎల్ఐసి జోనల్ మేనేజర్‌గా రిటైర్ అయిన ఎల్‌కె శ్యామ్‌సుందర్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై31:** లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ జోనల్ మేనేజర్ ఎల్.కె. శ్యామ్‌సుందర్ సర్వీస్ నుంచి రిటైర్ అయ్యారు. ఎల్ఐసిలో ఆయన 36 ఏండ్లుగా సర్వీస్ అందించారు. దేశంలో ఆయన వివద హోదాల్లో ఆయన ఎల్ఐసికి సేవలందించారు. బెహ్రెయిన్ దేశంలో ఎల్ఐసి ఇంటర్నేషనల్ జిఎంగా పనిచేశారు. ఆయన స్థానంలో పునీత్‌కుమార్ బాధ్యతలు తీసుకున్నారు. ఆయన ముంబాయి సెంట్రల్ ఆఫీస్‌లో పి అండ్ జిఎస్ చీఫ్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఆయన థానె,డెహరాడూన్ డివిజనల్ మేనేజర్‌గా పనిచేశారు. ఆయన పలు ఫీల్డ్‌లలో ఎంతో అనుభవం సాధించారు.

# 156 మంది సబ్ రిజిస్ట్రార్లు, 8 జిల్లా రిజిస్ట్రార్లు బదలీ

### తెలంగాణలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో బదలీలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై31:** తెలంగాణలో స్టాంపులు,రిజిస్ట్రేషన్ల శాఖలో పలువురు అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. 156 మంది సబ్ రిజిస్ట్రార్లను, 8 జిల్లాలకు చెందిన రిజిస్ట్రార్లను బదిలీ చేస్తూ బుధవారం సాయంత్రం ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఖమ్మం జిల్లా రిజిస్ట్రార్ సిహెచ్ అశోక్‌కుమార్ ఆదిలాబాద్‌కు,వరంగల్ రిజిస్ట్రార్ హెచ్‌రవి హైదరాబాద్ ఆడిట్‌కు,ఆదిలాబాద్ జిల్లా రిజిస్ట్రార్ ఫణిందర్ వరంగల్ ఆడిట్‌కు బదిలీ అయ్యారు. పటాన్‌చెరు రిజిస్ట్రార్ ఎం.రవీందర్‌రావు హైదరాబాద్ సౌత్‌కు,హైదరాబాద్ రిజిస్ట్రార్ వల్లి సుబ్బలక్ష్మీ పటాన్‌చెరు రిజిస్ట్రార్‌గా బదిలీపై వెళ్లారు. రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ స్థితప్రజ్ఞ మేడ్చల్ మల్కాజ్‌గిరికి,మేడ్చల్ మల్కాజ్‌గిరి రిజి స్ట్రార్ ఎం సంతోష్ రంగారెడ్డికి,మేడ్చల్ మల్కాజ్‌గిరి ఆడిట్ జిల్లా రిజిస్ట్రార్ ఖమ్మం రిజిస్ట్రార్‌గా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# సింగరేణిని ప్రైవేటీకరించే ప్రసక్తే లేదు

### ఎంపి అసదుద్దీన్ ప్రశ్నకు పార్లమెంటు వేదికగా మరోసారి స్పష్టం చేసిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్,నజూలై 31 ప్రభాతవార్త:** సింగరేణిని ప్రైవేటీకరించే ఆలోచనేది ప్రభుత్వానికి లేదని పార్లమెంటు వేదికగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. జూలై 24 పార్లమెంటు వేదికగా ఓ ప్రశ్నకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మౌఖింగా సమాధానం ఇచ్చారు. సింగరేణిని ప్రైవేటీకరించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. రాష్ట్రన ప్రభుత్వం 51శాతం కేంద్ర ప్రభుత్వ వాటా 49శాతం ఉండగా కేంద్రం సింగరేణిని ఎలా ప్రైవేటీకరి స్తుందన్నారు. ఇదే ప్రశ్నకు బుధవారం ఎంపి అసదుద్దీన్ ఓవైసి అడడగా, దీనికి కేంద్ర మంత్రి లిఖిత పూర్వకంగా సమాధానం ఇస్తూ మరోసారి ప్రైవేటీకరణపై స్పష్టత ఇచ్చారు. గనుల కేటాయింపులో పాదర్శకత ఉండేందుకు వేల ప్రక్రియను చేపడుతున్నామని, ఇందులో ప్రభుత్వంతో పాటు ప్రైవేటు సంస్థలు పాల్గొంటాయన్నారు.

## పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఇంట్లో సిఎం రేవంత్‌రెడ్డి డిన్నర్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై31:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం రాత్రి మాజీ స్పీకర్ బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి నివాసానికి వెళ్లారు. ఆయన ఇంట్లోనే డిన్నర్ చేశారు. రాజకీయ అంశాలపై వారిద్దరు చర్చించినట్లు సమాచారం. ఇటీవల బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి మారిన ఎమ్మెల్యేలు సిఎంతో పాటు డిన్నర్‌లో పాల్గొన్నారు. సుమారు రెండున్నర గంటల పాటు డిన్నర్ భేటీ సాగింది.

# తెలంగాణ రైతు రుణవిముక్తి చేసిన కాంగ్రెస్ సర్కార్

### సోదర రైతులకు అభినందనలు: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్

**హైదరాబాద్, జులై 31, ప్రభాతవార్త:** తెలంగాణలో రైతును కాంగ్రెస్ సర్కార్ రుణవిముక్తి చేసిందని బిజెపి మాత్రం దేశంలోని రైతులను అప్పుల ఉబిలోకి నెట్టిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ ఎక్స్ వేదికపై ట్వీట్‌చేశారు. తొలివిడుతలో రూ. 6098కోట్లు, రెండోవిడుతలో రూ, 6190కోట్లు తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిందని మొత్తంగా రెండు విడుతల్లో 17లక్షల 75వేల మంది రైతుల ఖాతా లలో12వేల 224కోట్లు జమచేసిందని ఆయన పేర్కొన్నారు.


**తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ**
**స్పెషల్ ఈ-వేలం ప్రకటన**

No.PSO©-II/e-auction/1/2024-25, తేది: 26.07.2024

ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే అనే ప్రాతిపదికన పనికిరాని వాహనాలు/బస్ బాడీలు/టైర్లు/మెటీరియల్ మొదలగు వాటి ఈ-వేలం M/s. NCDEX e-Markets Ltd., Hyd వారిచే నిర్వహించబడును. (Phone No. 8121156977 & 7569819838. 1) కరీంనగర్ (KRMR) 13.08.2024, 2) ఉప్పల్ (HZ/UPL) 20.08.2024. రిజిస్ట్రేషన్, ఇతర వివరములకు www.neml.in మరియు TGSRTC యొక్క https://tgsrtc.telangana.gov.in (Tenders) ను చూడగలరు.

సం/- చీఫ్ కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్

DIPR.No.2322-PP/CL/Advt/1/2024-25, తేది: 31.07.2024

BAJAJ FINSERV

**బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన**
**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యూవెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;

(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;

(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;

(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు

(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.

(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.

(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(10-08-24) భోంగీర్ - హైదరాబాద్ రోడ్; PCW1SGL7835104, 7954123, 8106662, 8115321. మణుగూరు - అశోక్ నగర్; P21QSGL7178873, 7655390, 7784549, 7802834. మెదక్ - టీఐ బ్రాహ్మణ్ స్ట్రీట్; PCX2SGL7879633, 8076332, 8133240, 8158049, 8168740. నిజామాబాద్ - కపిల హోటెల్ రోడ్; PB94SGL7927486, 7927656, 8011837, 8107702, 8137880, 8136639, 8159125. సిరిసిల్ల - మైన్ రోడ్; PB66SGL8036720, 8089364, 8093574, 8108446, 8119134, 8169396. (12-08-24) ఆదిలాబాద్ - ద్వారకా నగర్; PV97SGL7830716, 7844024, 7918636, 8121108, 8143786, 8168857. జగ్త్యాల్ - ధర్మపురి రోడ్; PCW6SGL7760044, 7856127, 8006460, 8029460, 8028857, 8035867, 8054537, 8152275. కొత్తగూడెం - మధుర బస్తి; P7B6SGL7019689, 7720544, 7784931, 7875000, 7892407. నాగర్‌కర్నూల్; P21DGOL7843629, 7977530, 8082449, 8093020, 8167735, 8168971. సిద్ధిపేట్ - మెదక్ రోడ్; PU57SGL7829646, 7858674, 7913829, 8022593, 8048970. (13-08-24) ఆర్మూర్ - అంబేడ్కర్ చౌరాస్తా; PB56SGL7789017, 7818362, 7819194, 7879902, 7880300, 7899944, 7904213, 7930362, 8104513, 8133302. గజ్వేల్ - పిడ్చేడ్; PEJ6SGL7789804, 7817440, 7876034, 7969653, 7966059, 7966346, 8001016, 8000941, 8011098, 8028205, 8021061, 8025939, 8039321. హాలియా - దేవరకొండ మైన్ రోడ్; P96USGL7807254, 7807904, 7978217, 8052736, 8132492, 8130902, 8135408, 8135845, 8150533, 8169088. ఇబ్రాహింపట్నం; P19WSGL7634325, 7756901, 7833607, 7832832, 7832203, 7880884, 7879435, 7965885, 7968800, 8000492, 8017339, 8144784. కాగజ్‌నగర్ - పటేల్ రోడ్; P71MSGL7757864, 7879937, 7892848, 7928719, 7925397, 7954221, 8030542, 8120373, 8120142, 8138788, 8132646. మంచిర్యాల - హైదరాబాద్ రోడ్; P544SGL7829081, 7958900, 7991419, 7989833, 8029678, 8107578, 8157254, 8156245, 8173703. వనపర్తి - రాజీవ్ చౌక్; PU55SGL7790214, 7784497, 7793626, 7872088, 7887324, 7969545, 8028932, 8069018, 8103450, 8117578, 8133790. వరంగల్ - సూబేదారీ; PB55SGL7830379, 7844661, 7926557, 7938475, 7953340, 7977433, 7981959, 8014079, 8014519, 8050924. యెల్లందు - బుగ్గవాగు; P20QSGL7768517, 7807711, 7874399, 8100734, 8102292, 8167620. (14-08-24) బాన్స్వాడా - బస్ స్టాండ్; PCV9SGL7791917, 7814660, 7872033, 7966836, 8004169, 8012373, 8051918, 8091622, 8088366, 8093491. భోధన్ - నాందేడ్ మైన్ రోడ్; PEJ7SGL7818648, 7832213, 7860188, 7904086, 7927217, 7936586, 7969344, 8022124, 8068623, 8077733, 8078023, 8107129, 8131550, 8151538. భూపాలపల్లి - మైన్ రోడ్; PZ34SGL7799420, 7830670, 7828540, 7880649, 7893633, 7913019, 7994033, 7989961, 8056910, 8091147, 8133612, 8145430, 8167915. హుస్నాబాద్ - అక్కన్నపేట్ చౌరాస్తా; P59MSGL7819943, 7996197, 7991932, 8003161, 8025232, 8039945, 8039608, 8079564, 8091906, 8108017, 8121326, 8115717, 8133505, 8144655, 8159003. ఖమ్మం - గాంధి చౌక్; PB54SGL7454818, 7730073, 7764396, 7836612, 7829201, 7842993, 7879311, 7952629, 8042341, 8042605, 8145201. కోరుట్ల; PV44SGL7830604, 7860980, 7858376, 7954527, 7959859, 7971382, 8068546, 8082340, 8089818, 8136457, 8175394. వరంగల్ - కేయూ క్రాస్ రోడ్; P592SGL7386276, 7627902, 7728444, 7875105, 7888726, 7957534, 7956787, 7980232, 8070185, 8104591, 8118793, 8130782, 8164641, 8170487. (16-08-24) గోదావరిఖని - కళ్యాణ్ నగర్; P6W4SGL7754413, 7828142, 7849431, 7890797, 7892001, 7901718, 7902029, 7918132, 8001639, 8093701, 8108068, 8143416, 8156477. నిజామాబాద్ - వినాయక్ నగర్; P561SGL7790744, 7799424, 7804547, 7799895, 7877572, 7914335, 7928575, 7943043, 7980519, 7977830, 8024378, 8030986, 8037449, 8096042, 8104226, 8130759, 8172494, 8168452, 8168718. పెద్దపల్లి - సుభాష్ నగర్; PZ33SGL7771312, 7801211, 7803713, 7814839, 7862151, 7899733, 7938729, 7977839, 7977592, 8027090, 8087953, 8118293, 8171303. సతుపల్లి - సూపర్ మార్కెట్; P94HSGL7776395, 7771433, 7777030, 7776070, 7777515, 7775785, 7914499, 7914682, 7980999, 8012771, 8012512, 8104047, 8172925. (17-08-24) గద్వాల్ - రాజీవ్ మార్గ్; P4J7SGL7464924, 7540154, 7626975, 7659936, 7731185, 7794375, 7862791, 7969240, 8022736, 8055454, 8103368, 8105516, 8158862, 8174848. కరీంనగర్ - సీపీఆర్ఎస్ రోడ్; P565SGL7789178, 7794330, 7878331, 7880587, 7937235, 7969366, 8010188, 8010639, 8010283, 8035119, 8055331, 8082121, 8119693. మిర్యాలగూడ; P7B7SGL7643994, 7772667, 7798953, 7916768, 7919121, 7938653, 7967624, 8015988, 8011278, 8024693, 8024527, 8051112, 8101264, 8158431, 8158580, 8169972. (20-08-24) ఖమ్మం - జమ్మిబండ రోడ్; P546SGL6155840, 7789210, 7815280, 7857033, 7857280, 7860620, 7899125, 7925467, 7940575, 7960961, 7958172, 7990195, 8035214, 8094040, 8129035, 8142917, 8150583, 8149998, 8160722, 8167487, 8168437. (21-08-24) కామారెడ్డి - నిజామ్‌సాగర్ రోడ్; P86QSGL7758658, 7760655, 7757271, 7803716, 7806220, 7798244, 7815924, 7813889, 7836364, 7835621, 7832938, 7860884, 7860327, 7856252, 7881760, 7872904, 7874934, 7876943, 7905476, 7901484, 7901171, 7914243, 7926710, 7926984, 7927115, 7927113, 7927269, 7943099, 7957452, 7958160, 7953738, 7977522, 7979728, 7983165, 7980024, 7994897, 7993294, 7994584, 8000906, 8004692, 8009675, 8028799, 8025009, 8028386, 8027777, 8040188, 8036530, 8037388, 8071396, 8063171, 8082506, 8075971, 8096445, 8095388, 8095024, 8092521, 8095190, 8095005, 8094823, 8095468, 8106991, 8124086, 8124110, 8118194, 8117551, 8122678, 8131873, 8135307, 8135484, 8135986, 8130358, 8148361, 8149540, 8147276, 8151301, 8147687, 8147939, 8161844, 8161411, 8175826. నర్సంపేట్ - జయ్ శ్రీ థియేటర్; P23DSGL7864235, 8057014, 8156410. పట్టన్‌చెరు; PY29SGL7813602, 7902693, 7966269. తాండూర్ - ఇందిరా చౌక్; PDA6SGL8089813. (22-08-24) జనగాం - బాలాజీ నగర్; PZ29SGL7758464, 7775218, 7771483, 7786115, 7829631, 7844158, 7903867, 7970356, 8078390, 8081287, 8135241. నల్గొండ; P558SGL7754923, 7848728, 8078902. సదాశివపేట్ - రాచయ్య నగర్; P91HSGL7784039, 7799337, 7820096, 7829129, 7872964, 7888320, 7958793, 7952365, 8043012, 8080720. శంషాబాద్; PY30GOL7850875, 7978084, 8091654, 8147947. (23 08-24) భద్రాచలం - ఆర్‌టీసీ బస్ స్టాండ్; PEK5SGL7769546, 7829476, 7836994, 7846752, 7863003, 7918404, 7927091, 7981577, 7990570, 8030695, 8027209, 8030883, 8068124, 8091029, 8120995, 8138422, 8148220, 8175892. నిర్మల్ - గంగా కాంప్లెక్; PU60SGL7756052, 7760590, 7761054, 7836087, 7842309, 7849803, 7908046, 7905000, 7967904, 7994628, 8002435, 8015465, 8027491, 8078423, 8091705, 8124139, 8116138, 8157895, 8156411, 8167678. సహద్‌నగర్ - వెంకటేశ్వర కాలోనీ; P22DGOL5973848, 7772248, 7770803, 7794617, 7792703, 7806925, 7798099, 7805921, 7800774, 7815458, 7855633, 7902064, 8000048, 8015135, 8028159, 8040362, 8053572, 8052906, 8081880, 8092536, 8109420, 8131750, 8134584. సంగారెడ్డి; P4D3SGL7757177, 7775907, 7832404, 7915210, 7926923, 7938771, 7939334, 7954068, 7976988, 7991338, 8010286, 8021622, 8025088, 8067429, 8062278, 8074940, 8091104, 8130277, 8143258, 8168454. వరంగల్ - స్టేషన్ రోడ్; P04ISGL7831740, 7829994, 7855845, 7855436, 7855975, 7855673, 7874929, 7899576, 7929539, 7937883, 7936780, 7968134, 7995857, 8011428, 8021532, 8146769, 8148276, 8146139, 8173765, 8173583, 8173193, 8174062.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

# 'యావరేజ్ స్టూడెంట్ నాని' ప్రి రిలీజ్

మెరిసె మెరిసే సినిమాతో దర్శకుడిగా సక్సెస్ అందుకున్న పవన్‌కుమార్ కొత్తూరి ఈ సారి 'యావరేజ్ స్టూడెంట్ నాని' అంటూ దర్శకుడిగా, హీరోగా ఆడియెన్స్ ముందుకురాబోతున్నారు. శ్రీ నీలకంఠ మహదేవ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎల్ఎల్‌పి బ్యానర్‌పై పవన్‌కుమార్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమా ఆగస్ట్ 2న విడుదల కాబోతోంది. పీవీఆర్ ఐనాక్స్ పిక్చర్స్ ద్వారా ఈ చిత్రం థియేటర్లోకి రానుంది. ఈ క్రమంలో ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో.. పవన్‌కుమార్ మాట్లాడుతూ, రెండేళ్లుగా ఈకథతో ప్రయాణం చేశాను. కాలేజ్ అంటే రకరకాల క్యారెక్టర్లు కనిపిస్తాయి. నాని పాత్రలో జెన్యూటీ ఉంటుంది. కాలేజీ కుర్రాడంటే జాలీగా వుంటాడని అనుకుంటారు. కానీ అదేఛాలెంజింగ్ ఫేజ్, పిల్లలు, తల్లిదండ్రుల పడే బాధ, ఆవేదన ఇలా అన్నీ చూపించాను. ఫాదర్ అండ్ సన్ రిలేషన్ షిప్ చూపించాను. ఆడియెన్స్‌ను ఎంటర్టైన్ చేసేందుకు ఆగస్టు2న రాబోతున్నాం. అందరూ చూసి సక్సెస్ చేయండి అని అన్నారు. హీరోయిన్ సాహిబ భాసిన్ మాట్లాడుతూ, ఈ చిత్రం టాలీవుడ్‌లో మొదటి చిత్రం నన్ను నమ్మి ఇంతమంచి అవకాశం ఇచ్చి పవన్‌కి థాంక్స్. ఆగస్టు 2న రాబోతోంది. అందరూ చూసి సక్సెస్ చేయండని అన్నారు. హీరోయిన్ స్నేహా మాల్వియ మాట్లాడుతూ, ఈ చిత్రంలో నాకు మంచి పాత్ర ఇచ్చిన హీరో, డైరెక్టర్, నిర్మాత పవన్‌కి థాంక్స్ సినిమా పని చేసిన ప్రతి ఒక్కరికీ, సపోర్ట్‌గా నిలిచిన అందరికీ థాంక్స్. అందరికీ ఈ మూవీ నచ్చుతుందనే భావిస్తున్నాను. ఆగస్టు 2న చిత్రంరాబోతోందనిఅన్నారు. నటి ఝాన్సీ మాట్లాడుతూ, 'యావరేజ్ స్టూడెంట్ నాని' పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను. సినిమా చూసిన తరువాత నాని కథ, పవన్ గురించి అందరికీ అర్థ అవుతుంది. ఆగస్ట్ 2న ఈ చిత్రం రాబోతోంది అందరూ చూడండి అని అన్నారు. మ్యూజిక్‌డైరెక్టర్ కార్తీక్ బి కొండకండ్ల మాట్లాడుతూ, 'వప్ ఇదివరకు నేను మెరిసే మెరిసే చిత్రానికి పనిచేశాను. అందరూ అద్భుతంగా నటిం చారు. సినిమా పెద్ద విజయం అవుతుందని ఆశిస్తున్నాను' అని అన్నారు. ఎడిటర్ ఉద్ధవ్ మాట్లాడుతూ, విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. హీరో, హీరోయిన్లు అద్భుతంగా నటించేశారు. సాంగ్స్ బాగా వచ్చాయి.



# 'కాలం రాసిన కథలు' రిలీజ్ డేట్ పోస్టర్

యమ్ ఎన్ వి సాగర్ స్వీయ దర్శకత్వంలో నిర్మించిన ఆసక్తికరమైన చిత్రం కాలం రాసిన కథలు. ఈ చిత్రం రిలీజ్ డేట్ పోస్టర్ని హీరో శివాజీ విడుదల చేశారు. పోస్టర్ విడుదల చేసిన అనంతరం, శివాజీ మాట్లాడుతూ, ఈ చిత్రం టైటిల్, కాన్సెప్ట్ చాలా బాగున్నాయి. ఈచిత్రం ఘనవిజయం సాధిస్తుంది అని అభిలాషిస్తూ టామ్ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. దర్శక నిర్మాతలు ఎమ్ఎన్‌వి సాగర్ మాట్లాడుతూ, మచిలీపట్నం పెడన పరిసర ప్రాంతాల్లో ఈ చిత్ర సింహ భాగం షూటింగ్ జరిగిది. యూత్ ఫుల్ లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన మా చిత్రం ద్వారా నూతన నటీనటులు చిత్ర పరిశ్రమకు పరిచయం అవుతున్నారు. ముఖ్యంగా ఐదు జంటల మధ్య జరిగే అద్భుతమైన సంఘర్షణలతో అన్ని వర్గాల ప్రేక్షకుల్ని మెప్పించే ట్విస్టులు ఈ సినిమాలో ఉన్నాయి.అంతేకాకుండా, సెకర్ హాఫ్‌లో శివుడి మీద ఉండే సన్నివేశాలు ప్రేక్షకులని రక్తి కట్టిస్తాయి. ఇప్పటికే రిలీజ్ అయిన టీజర్, సాంగ్స్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ చిత్రం ఆగస్టు 29న థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు వస్తుంది అని తెలిపారు. తారాగణం: యమ్ఎన్‌వి సాగర్, శృతి శంకర్,




వికాస్, విహారికా చౌదరి, అభిలాష్ గోగుబోయిన, ఉమా రేచర్ల, రోహిత్ కొండ, హాస్విక శ్రీనివాస్, రవితేజ బోనాల, పల్లవి రాథోడ్, రేష్మ, బ్యానర్: యస్‌యమ్ 4 ఫిలిమ్స్, నిర్మాత-రచయిత -దర్శకుడు: యమ్‌యన్‌వి సాగర్, సినిమాటోగ్రఫి: ఎస్.ప్రసాద్. ఎడిటింగ్: ప్రదీప్.జె, సంగీతం: మేరుగు అరమాన్, మోషన్ గ్రాఫిక్స్: శరత్ జోస్యభట్ల, డి.ఐ: పివిబి భూషణ్, పబ్లిసిటీ డిజైనింగ్: ఎం.పి.ఆర్ సినిమా స్టూడియో, యమ్ కె యస్ మనోజ్, పిఆర్ఒ: బి.వీరబాబు, ధీరజ్: ప్రసాద్ లింగం.

# 'బడ్డీ' ప్రి రిలీజ్ ప్రెస్‌మీట్

అల్లు శిరీష్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'బడ్డీ'. గాయత్రి భరద్వాజ్, ప్రిషా రాజేశ్ సింగ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్‌పై కేఈ జ్ఞానవేల్ రాజా, అధన జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. శామ్ ఆంటోన్ దర్శకత్వం వహిస్తున్నారు. నేహ జ్ఞానవేల్ రాజా కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. అడ్వెంచరస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా తెరకెక్కింది. ఆగస్టు 2న బడ్డీ సినిమాగ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. బుధవారం ప్రిరిలీజ్ ప్రెస్‌మీట్‌ను నిర్వహించారు. ఈకార్యక్రమంలో నటుడు గోకుల్ మాట్లాడుతూ బడ్డీ సినిమాలో నటించే అవకాశం ఇచ్చిన దర్శకుడు శామ్‌కి థాంక్స్. టెడ్డీ బేర్ క్యారెక్టర్ చాలా వపర్‌ఫుల్‌గా ఉంటుంది. టీమ్ అంతా నాకు బాగా సపోర్ట్‌చేశారు అన్నారు. దర్శకుడు శామ్ ఆంటోన్ మాట్లాడుతూ, బడ్డీ సినిమా ఆగస్టు 2న థియేటర్స్‌లోకి వస్తోంది. ఈ సినిమా రిలీజ్‌కు సంబంధించిన పనులన్నీ పూర్తయ్యాయి. మేము చేసే మూవీస్‌కు మీడియా సపోర్ట్ ఎంత అవసరమో నాకు తెలుసు అన్నారు. హీరోయిన్ గాయత్రిభరద్వాజ్ మాట్లాడుతూ, బడ్డీ సినిమా తక్కువ టిక్కెట్ రేట్లతో మీ ముందుకు ఆగస్టు 2న వస్తోందిఅన్నారు. హీరోయిన్ ప్రిషా రాజేశ్ సింగ్ మాట్లాడుతూ, బడ్డీ రిలీజ్ కోసం మేమంతా వన్ ఇయర్ నుంచి వెయిట్ చేస్తున్నాం. రిలీజ్ ఎప్పుడు అని నేను మా డైరెక్టర్‌ను రెగ్యులర్ అడిగేదాన్ని. ఆయన త్వరలోనే అంటూ రిప్లై ఇచ్చేవారు. బడ్డీ మీ అందరికీ నచ్చుతుంది అన్నారు. నటుడు అలీ మాట్లాడుతూ, లవ్, యాక్షన్, కామెడీ అన్నీ ఉన్న సినిమా బడ్డీ. ఈ చిత్రానికి తక్కువ టిక్కెట్ రేట్స్ పెట్టారు. రిలీజ్ ముందు విజయవాడ, వైజాగ్, హైదరాబాద్‌లో వేసిన మూడూ షోస్‌కు మంచిరెస్పాన్స్ వచ్చిందన్నారు. హీరో అల్లు శిరీష్ మాట్లాడుతూ, బడ్డీ సినిమా రిలీజ్ ముందు వేసిన షోస్‌కు అన్నివర్గాల ఆడియెన్స్ నుంచి పిల్లలు, పెద్దలు అందరి దగ్గర నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది.





శ్రియ శరన్ న్యూ లుక్

# అన్ని తరాలకు నచ్చే మూవీ 'శివం భజే'

గంగా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ మీద అప్సర్ దర్శకత్వంలో అశ్విన్‌బాబు హీరోగా, దిగంగనా సూర్యవంశీ హీరోయిన్‌గా నటించిన చిత్రం 'శివం భజే.' ఈ చిత్రం నేడు ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ అయింది. ఈ క్రమంలో ప్రమోషన్స్ స్పీడ్ పెంచారు. ఇప్పటికే రిలీజ్ చేసిన ట్రైలర్ అందరిలోనూ అంచనాలను పెంచేసింది. తాజాగా చిత్ర నిర్మాత మహేశ్వర్ రెడ్డి నిర్మాత మూలి మీడియాతో ముచ్చటిస్తూ ఎన్నో విషయాలను పంచుకున్నారు. ఆయన చెప్పిన చిత్ర సంగతులివి..



నిర్మాత మహేశ్వర్ రెడ్డి

హీరో అశ్విన్‌బాబు పుట్టిన రోజు, నా పుట్టినరోజు ఒక రోజు అదే ఆగస్టు 1. కానీ ఆ కారణం వల్ల అదే రోజు రిలీజ్ చేయడం లేదు. అన్నిరకాలుగా ఆ రోజు అనుకూలంగా ఉంది. అనిపించడం వల్లే నిర్ణయించుకున్నాం. కథను పూర్తిగా రివీల్ చేయలేను. చాలా లేయర్స్ ఉంటాయి. ఇది ఒక జానర్ మాత్రమే పరిమితం అవుతుందని కూడా చెప్పలేను. ఐదారు జానర్లు కలిపి ఉంటుంది. అందరినీ ఆకట్టుకునేలా అంశాలు ఉంటాయి. ట్విస్టులను అయితే ఇప్పుడు రివీవ్ చేయలేను. నేను శివుడి భక్తుడ్ని కాబట్టి ఈ సినిమా తీయలేదు, కథ చాలా బాగుంటుంది. శివం భజే చిత్ర విడుదలకు ఇదే సరైన సమయం అని భావించాను. డిస్ట్రిబ్యూటర్‌గానూ ఆలోచించాను. అందుకే ఈ డేట్‌ను ఫిక్స్ చేశాం. ఇక మున్ముందు పెద్ద సినిమాలు రాబోతోన్నాయి. క్వాలిటీ, కంటెంట్ కోసం అనుకున్న దాని కంటే కాస్త ఎక్కువే బడ్జెట్ పెట్టాను. మ్యూజిక్ డైరెక్టరే ఈ చిత్రానికి హీరో. హిండింబ చూశాక ఆయన్ను తీసుకోవాలని అనుకున్నాం. ఈ చిత్రానికి అద్భుతమైన పాటలు ఆర్ఆర్ ఇచ్చారు. ఈ మూవీ హైదరాబాద్ చుట్టూనే తీశాం. కథ కూడా పూర్తిగా ఇక్కడే తిరుగుతుంది. విక్టరీ వెంకటేష్ ట్రైలర్ చూసి మెచ్చుకున్నారు. ఇంత వరకు ఈ చిత్రాన్ని ఎవ్వరికీ చూపించలేదు. అశ్విన్‌కి, వెంకటేష్‌కి క్రికెట్ వల్ల మంచి రిలేషన్ ఉంది. ట్రైలర్ చూడడంతో ఆయనకి నచ్చి అభినందించారు. కంటెంట్ బాగుంటే ఆడియన్స్ సినిమా చూస్తారు. టికెట్ తక్కువ పెట్టినా, ఎక్కువ పెట్టినా కూడా సినిమా బాగుందనే మౌత్ టాక్ వస్తేనే సినిమాను చూస్తారు. ఐటీ కృష్ణమూర్తి టీంతో ఓ సినిమాను ప్లాన్ చేస్తున్నా. కార్తికేయతో ఓ సినిమా చేయాలను కుంటున్నాం. మంచి కథ కోసం ఎదురుచూస్తున్నాం. శివం భజే హిట్ అయితే ఈ చిత్రాన్ని తమిళంలో రీమేక్ చేస్తాం. ఆల్రెడీ హిందీ డబ్బింగ్ రైట్స్ కూడా అమ్ముడు పోయాయి. ఈ చిత్రం హిట్ అయితే రెండో పార్ట్‌ని కూడా ప్లాన్ చేస్తాం అన్నారు.

# 'సంతాన ప్రాప్తిరస్తు' స్పెషల్ పోస్టర్ విడుదల

విక్రాంత్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా సంతాన ప్రాప్తిరస్తు. ఈ సినిమాను మధుర ఎంటర్‌టైన్‌మెంట్, నిర్వి, ఆర్ట్స్ బ్యానర్స్‌పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. అల్లు శిరీష్ హీరోగా 'ఎబిసిడి' సినిమా, రాజ్ తరుణ్‌తో 'అహ నా పెళ్లంట' అనే వెబ్ సిరీస్ రూపొందించిన దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఆయన రీసెంట్‌గా మెగాస్టార్ చిరంజీవి నటించిన తెలంగాణ ప్రభుత్వ యాంటీ డ్రగ్ యాడ్‌ను రూపొందించి ప్రశంసలు అందుకున్నారు. వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ రాజా, ఏక్ మినీ కథ లాంటి చిత్రాలకు స్క్రీన్ ప్లే అందించిన రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే రాస్తున్నారు. మ్యూజికల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా సంతాన ప్రాప్తిరస్తు సినిమా తెరకెక్కుతోంది. యంగ్ హీరో విక్రాంత్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు బర్త్‌డే విశెస్ తెలియచేస్తూ సంతాన ప్రాప్తిరస్తు సినిమా నుంచి స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. స్పెర్మ్ కౌంట్ పెంచుకునేందుకు హెల్దీ డైట్, మెడిసిన్స్, వ్యాయామం, యోగా, స్ట్రెస్ తగ్గించుకోవడం, బుక్స్‌తో ఇన్ఫర్మేషన్ తెలుసుకోవడం ఇలా వివిధ రకాల ప్రయత్నాలు చేస్తున్న హీరో స్టిల్‌తో డిజైన్ చేసిన పోస్టర్ ఆకట్టుకుంటోంది. ఒక కాంటెంపరరీ ఇష్యూను కథలో చూపిస్తూ వినోదాత్మకంగా సంతాన ప్రాప్తిరస్తు సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు సంజీవ్ రెడ్డి. ప్రస్తుతం ఈ సినిమా రెగ్యులర్ చిత్రీకరణ జరుపుకుంటోంది.

నటీనటులు: విక్రాంత్, చాందినీ చౌదరి, వెన్నెల కిషోర్, అభినవ్ గోమటం, మురళీధర్ గౌడ్, జీవన్ కుమార్, తాగుబోతు రమేష్, రచ్చ రవి తదితరులు. టెక్నికల్ టీమ్: కాస్ట్యూమ్ డిజైనర్స్: అశ్వత్ భైరి, కె ప్రతిభ రెడ్డి, ప్రొడక్షన్ డిజైనర్ శివ కుమార్ మచ్చ, సినిమాటోగ్రఫి: మహి రెడ్డి పండుగుల, మ్యూజిక్ డైరెక్టర్: సునీల్ కశ్యప్, డైలాగ్స్: కల్యాణ్‌రాఘవ్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎ మధుసూదన్ రెడ్డి, స్టోరీ, స్క్రీన్ ప్లే: సంజీవ్ రెడ్డి, షేక్ దావూద్ జి, పబ్లిసిటీ డిజైన్: మాయాబజార్, పిఆర్ఒ: జీఎస్‌కె మీడియా, ప్రొడ్యూసర్స్: మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి, డైరెక్టర్: సంజీవ్ రెడ్డి.




# 'ఇండియా ఫైల్స్' సినిమాలో జై ఇండియా సాంగ్

హైదరాబాద్ బొమ్మకు మురళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఇండియా ఫైల్స్ అనే సినిమా నుండి జై ఇండియా సాంగ్ విడుదల చేస్తారు చిత్ర యూనిట్. ఈ సినిమాలో ప్రముఖ రాజకీయ నేత అద్దంకి దయాకర్, సితార, ఇంద్రజ, సుమన్. శుభలేఖ సుధాకర్, హిమజ, రవిప్రకాష్, జీవన్‌కుమార్ వంటి నటీనటులు నటిస్తుండగా బొమ్మకు క్రియేషన్స్ బ్యాగర్‌పై ఈ సినిమాను బొమ్మకు మురళి నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు ఆస్కార్ అవార్డు విన్నర్ ఎమ్ఎమ్ కీరవాణి సంగీతం అందిస్తుండగా, జై ఇండియా అనే సాంగ్‌కి మాత్రం ప్రముఖ సంగీత దర్శకుడు రాజ్ కిరణ్ సంగీతం అందించి స్వరాన్ని సమకూర్చారు. ఈ వేడుకకి హాజరయిన అతిరథ మహారధులు ఈ చిత్ర యూనిట్‌కి తమ బెస్ట్ విషెస్ తెలిపి, పాట ఎంత పెద్ద హిట్టు అయింది. ఈ సినిమా కూడా అంత పెద్ద ఘన విజయం సాధించాలి అని అన్నారు. ముందుగా ఈ సినిమా కార్యనిర్వాహక కనక దుర్గ నాగులపల్లి మాట్లాడుతూ, జై ఇండియా సాంగ్ వింటూంటే గూస్బూమ్స్ వస్తున్నాయి. మాకు ఈ అదృష్టం కల్పించిన రాజ్‌కిరణ్‌కి ప్రత్యేక ధన్యవాదాలు. ఈ సినిమా కథ గద్దర్ అన్న 70ఏళ్ల రీసెర్చ్. బొమ్మన మురళి సమాజ మార్పు కోసం కన్న కల ఈ సినిమా. చాలా గొప్పగా వచ్చింది. ప్రతి ఒక్కరికి నచ్చుతుందని అన్నారు. సినిమాహీరో అద్దంకి దయాకర్ మాట్లాడుతూ, ముందుగా ఈ ఈవెంట్‌ని ఇంతప్రశాంతంగా జరిగేలా చూసినందుకు అందరికి ధన్యవాదాలు. జై ఇండియా సాంగ్ యొక్క ఔన్నత్యం తెలివాలి అనుకోని ఇలా ఈవెంట్ ప్లాన్ చేస్తాం అని అన్నారు. ఈ సినిమా చూస్తే అందరికీ మనం తెలుసుకోవాల్సిన మన చరిత్ర తెలుస్తుంది. మానవీయకోణం అంటే చూపించాం అందరికీ తప్పకుండా నచ్చుతుందని అన్నారు. ఈ సినిమా దర్శక నిర్మాత బొమ్మ మురళి మాట్లాడుతూ ఈ సాంగ్ చేసి ప్రతాని రామకృష్ణ గౌడ్‌కిప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ జై ఇండియా సాంగ్. కథ మాత్రం ప్రస్తుత సమాజానికి మన చరిత్ర తెలిపేలా ఉంటుంది. అందరికీ బాగా నచ్చుతుందని అన్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు రాజ్ కిరణ్ మాట్లాడుతూ, ఈ సినిమాలో నాకు అవకాశం ఇచ్చి మరొక జన్మను ఇచ్చారు. ఈసినిమా రిలీజ్ తరువాత సూపర్‌హిట్టుగా నిలుస్తుంది అని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ సినిమా గేయరచయిత మౌనశ్రీ మల్లిక్ మాట్లాడుతూ, ఈ ఇండియా ఫైల్స్ సినిమాలో రాసిన పాటలు కీరవాణి సంగీత సారథ్యంలో ప్రాణం పోసుకోవడం నా జన్మను చరితార్థం చేసింది అని తెలిపారు. ఈ సినిమా గ్రాండ్ సక్సెస్ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మరొక నిర్మాత,నటుడు అల్లబక్షు మాట్లాడుతూ, ఈసినిమా హీరో అద్దంకి దయాకర్ నటన చాలా బాగుంది. ఈసినిమా గొప్ప విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు.



# 'మిస్టర్ బచ్చన్'లో భాగ్యశ్రీ బోర్సే డబ్బింగ్ కంప్లీట్

మాస్ మహారాజా రవితేజ, మాస్ డైరెక్టర్ హరీష్‌శంకర్ మాస్ బ్లాక్ బస్టర్ కాంబినేషన్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'మిస్టర్ బచ్చన్' ప్రేక్షకులని అల్టిమేట్ ఎంటర్‌టైన్మెంట్ అందించడానికి రెడీగా ఉంది. ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే విడుదల పాటలు, షో రీల్ టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. తాజాగా హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే డబ్బింగ్ కంప్లీట్ చేశారు. తన క్యారెక్టర్ సొంతంగా డబ్బింగ్ చెప్పారు. తెలుగు తన మాతృభాష కాకపోయినప్పటికీ కష్టపడి నేర్చుకొని తన పాత్రకు సొంతంగా డబ్బింగ్ చెప్పడం అందరినీ సర్‌ప్రైజ్ చేసింది. ఆమె డెడికేషన్, ప్రొఫెషనలిజం అందరూ ప్రశంసిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన సితార, రెప్పల్ డప్పుల్ సాంగ్స్, టీజర్‌లో తన బ్యూటీఫుల్ స్కీన్ ప్రజెన్స్‌తో ఆడియన్స్‌ని మెస్మరైజ్ చేశారు. భాగ్యశ్రీ ఇప్పుడు ఎక్కడ చూసిన భ్యాక్ష ఫొటోలే వైరల్ అవుతున్నాయి. ఆమె టాలీవుడ్ అప్ కమింగ్ క్రేజీ హీరోయిన్ అంటున్నారు. భాగ్యశ్రీ పెర్ఫార్మెన్స్‌ని బిగ్ స్కీన్‌పై చూడడానికి ఆడియన్స్ వెయిట్ చేస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. మిక్కీ జే మేయర్ మ్యూజిక్ అందిస్తున్న ఈ చిత్రానికి అయాంక బోస్ సినిమాటోగ్రాఫర్ ప్రొడక్షన్ డిజైన్ బ్రహ్మకడలి. ఉజ్వల్ కులకర్ణి ఎడిటర్. మిస్టర్ బచ్చన్ ఆగస్ట్ 15న గ్రాండ్ విడుదల కానుంది. నటీనటులు: రవితేజ, భాగ్యశ్రీ బోర్సే, జగపతిబాబు, సచిన్‌ఖేడేకర్, నైనాహర్ష, నెల్లూరు సుదర్శన్ తదితరులు. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: హరీష్‌శంకర్, నిర్మాత: టీజీ విశ్వప్రసాద్, సహ నిర్మాత: వివేక్ కూచిభొట్ల, బ్యానర్: పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, సమర్పణ: పనోరమ స్టూడియోస్ అండ్ టి - సిరీస్, సంగీతం: మిక్కీ జె మేయర్, డీవోపీ: అయనంక బోస్, ప్రొడక్షన్ డిజైనర్: బ్రహ్మకడలి, ఎడిటింగ్: ఉజ్వల్ కులకర్ణి, పీఆర్వో: వంశీ - శేఖర్, మార్కెటింగ్: ఫస్ట్ షో, మేకప్ చీఫ్: ఐ శ్రీనివాస రాజు తదితరులు.



# 'తిరగబడరసామీ' కంటెంట్ చాలా బావుంటుంది

యంగ్ అండ్ ప్రామెసింగ్ హీరో రాజ్ తరుణ్ హీరోగా, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ ఎఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతోన్న హోల్సమ్ ఎంటర్‌టైనర్ 'తిరగబడరసామీ'. మాల్వి మల్హోత్రా కథానాయికగా నటిస్తోంది. సురక్ష్ ఎంట్ టైన్‌మెంట్ మీడియా బ్యానర్‌పై మల్కాపురం శివకుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. యూత్‌ని ఆకట్టుకునే రొమాన్స్‌తోపాటు ఫ్యామిలీని ఆకర్షించే సెంటిమెంట్, మాస్‌ని అలరించే హై వోల్టేజ్ యాక్షన్, ఎమోషనల్ ఎలిమెంట్స్‌తో ఈ చిత్రాన్ని రూపొందించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలు మంచి బజ్ క్రియేట్ చేసిన సినిమాపై క్యూరియాటినీ పెంచాయి. ఈ చిత్రం ఆగస్టు 2న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్‌కానుంది. ఈ నేపథ్యంలో నిర్మాత మల్కాపురం శివకుమార్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.



నిర్మాత మల్కాపురం శివకుమార్

**'తిరగబడరసామీ' ప్రాజెక్ట్ ఎప్పుడు మొదలైంది?** ఈ ప్రాజెక్ట్ 2023లో స్టార్ట్ అయింది. డైరెక్టర్ ఎఎస్ రవికుమార్ కథ చెప్పగానే నచ్చింది. సింగిల్ సిట్టింగ్‌లో ఓకే చేశారు. **రాజ్‌తరుణ్ క్లాస్‌గా వుంటారు కదా.. ఇందులో వైలెన్స్ కనిపిస్తోంది?** ఎవరైనా సిట్యుయేషన్ బట్టే బిహేవ్ చేస్తారు. సైలెంట్‌గా వున్న పర్సన్‌ని వైలెంట్‌గా మార్చేది సిట్యుయేషనే. ఈ కథలో కూడా అలాంటి సిట్యుయేషన్ వుంటుంది. ఒక మామూలు మనిషిని తన లైఫ్‌లో వచ్చే సిట్యువేషన్స్ ఎలా మార్చాయనేది చాలా ఆసక్తికరంగా వుంటుంది. **మీ మూవీ జర్నీ గురించి?** శ్రీహరి ప్రోద్భలంతో భద్రాది సినిమాతో పరిశ్రమలోకి వచ్చాను. డైరెక్టర్ బాబీ కూడా ఆ సినిమాతోనే రైటర్‌గా ఇండస్ట్రీకి పరిచయం మయ్యారు. **'తిరగబడరాసామీ' ఎలా ఉండబోతుంది?** భార్యభర్తలు మూడు ముళ్ల బంధానికి ఏ విధంగా కట్టుబడి ఉండాలనడానికి నిదర్శనం ఈ సినిమా. **మన్నారా చోప్రా క్యారెక్టర్ ఎలా ఉంటుంది?** ఇందులో మన్నారా నెగటీవ్ ఫీమేల్ లీడ్ చేస్తుంది. సినిమా అంతా వుంటుంది. **'తిరగబడరసామీ' ఎలాంటి అనుభవాన్ని ఇచ్చింది?** ఈ సినిమా షూటింగ్ దాదాపు జహీరాబాద్‌లోనే చేశాం. అది నా నేటివ్ ప్లేస్. **డైరెక్టర్ ఎఎస్ రవికుమార్ వర్క్ చేయడం ఎలా అనిపించింది?** రవికుమార్ చాలా హార్డ్‌వర్క్ చేశారు. **సినిమా చాలా లావిష్‌గా తీసినట్లుగా కనిపిస్తోంది. బిజినెస్ పరంగా వర్క్ అవుట్ అయ్యిందా?** చాలా బాగా వర్క్ అవుట్ అయ్యింది. అందుకే చాలా హ్యాపీగా రిలీజ్ చేస్తున్నాం. **నిర్మాతగా మీ జర్నీ చూసుకుంటే ఎలా అనిపిస్తుంది?** శ్రీహరి ద్వారా సినిమా అంటే ఇష్టంతో వచ్చాను నిర్మాతగా ఇక్కడ సంపాదించింది ఏమీ లేదనే చెప్పాలి. అయితే మనం బ్రతుకుతూ పదిమందిని బ్రతికించే ఏకైక పరిశ్రమ ఇది చాలా ఎంప్లాయిమెంట్‌ని క్రియేట్ చేయొచ్చు. సినిమాకి బ్రేక్ ఈవెన్ వస్తే మరో నలుగురికి అవకాశం ఇవ్వొచ్చు. అందుకే బ్రేక్ ఈవెన్‌ని ఆశిస్తాం.

# సహజీవన కుంపట్లు



**ఈ మధ్యకాలంలో వరుసగా వెలుగు చూస్తున్న అకృత్యాలు చూస్తుంటే అవన్నీ మనిషి నైతిక పతనానికి నిదర్శనాలుగా కనిపిస్తున్నాయి.** మనిషి పేరులో ఉన్న పవిత్రత జీవితంలో కనిపించడం లేదు. పేరులో ఉన్న తేజస్సు, దివ్యత్వం బతుకులో ఉన్నట్లుగా అనిపించడం లేదు. నేటి సహజీవన విధానం కుటుంబాలను 'కొలిమి'గా మార్చేస్తున్నాయి. ప్రతి సమాజానికి కొన్ని నియమాలు, నిబంధనలు, ఆచారాలు, కట్టుబాట్లు, నీతి నియమాలు ఉంటాయి. సాంస్కృతిక వ్యవస్థలు, సామాజిక, రాజకీయ వ్యవహారాలు ఉంటాయి. వాటికి అనుగుణంగా ప్రజల జీవనం సాగాలి. అప్పుడే ఆ సమాజం సవ్యంగా ముందుకు వెళుతుంది. మన భారతీయ సమాజం విషయానికొస్తే, ఎప్పుడైతే సర్వోన్నత న్యాయస్థానం రకరకాలైన లైంగిక కార్యకలాపాలకు చట్టబద్ధత కల్పించిందో ఇక అప్పటి నుండి అంతవరకు చీకటి ముసుగులో సాగినవి, స్వేచ్ఛా సహజీవనానికి తెరతీసాయి. తద్వారా సంస్కృతి వెర్రితలలు వేయడం వేగవంతమైంది. ఈ సహజీవనం ముసుగులో ఎవరికి ఎంత లాభం ఒరిగిందో, ఒరుగుతుందో బేరీజు వేస్తే, ఏదో తాత్కాలిక శారీరక సుఖం, కొంత ఆర్థిక లాభం తప్ప ఒరిగేది ఏమీ లేదు. 'పవిత్ర జయరాం' సంఘటనలో చివరికి పవిత్ర పిల్లలకు తల్లి, చందు పిల్లలకు తండ్రి లేకుండా పోయారు. ఈ లోటు ఎవ్వరు కూడా పూడ్చలేనిది. ఇక ఆ పసిపిల్లల మానసిక సంఘర్షణ వర్ణనాతీతం, వెరసి ఇవన్నీ సుదీర్ఘకాలంలో సమాజంపై చెడు ప్రభావాన్ని చూపుతాయి అనడం కంటే విషాన్ని వెళ్లగక్కుతాయి అని నిస్సందేహంగా చెప్పొచ్చు. ఆ చీకటి పరిస్థితుల్లో వెలుగు చూసి బాల్య దశ ఏమౌతుంది. ఈ సర్ప పరిష్వంగాన్ని ఆరికట్టకపోతే సమాజంలో మరిన్ని అరాచకాలు, అకృత్యాలను మనమే పెంచి పోషించిన వారమౌతాము. ఈ మధ్య కాలంలో అన్న-చెలి, అక్క-తమ్ముడు, చుట్టాలమ్మాయి- చుట్టాలబ్బాయి, మా కజిన్ అనే పదాల పరదా వెనుక జరిగే వ్యభిచారానికి అంతే లేదు. ఆధునిక అనువాదకులు 'కజిన్' అనే పదానికి అర్థమేమిటో చెప్పండి నాయనా.. బాబూ అంటూ.. ఆంగ్లేజీ వాళ్ల దగ్గర అడిగే పరిస్థితి దాపురించింది. నిజానికి తెలుగు భాషలో బంధుత్వ సర్వనామాలు మెండుగా వున్నాయి. అవి వాడితే దొరికిపోయి, ఇరుక్కుపోతామని భావించే, సహజీవన జంటలు కజిన్ పేరుతో రెచ్చిపోయి, పుచ్చిపోతున్నారు. సభ్య సమాజాన్ని నమ్మబలకడం కోసం కులం, మతం, సమాజోద్ధారకులం, అత్యాధునికులం..

ఇలా రకరకాల ట్యాగ్‌లు వేసుకుని రొచ్చులో బతికేస్తున్నారు. ఈ రకమైన వ్యక్తులు ఆయా సందర్భాలలో పవిత్రమైన ఉపాధ్యాల వృత్తిలో ఉండడం శోచనీయం. ఒకవేళ వారి బండారం బయట పడితే, ఇక వాల్లు ఎదురుదాడిగా, తప్పేంటి? అయితే ఏంటి? అనే మాటలతో అందరి నోరు మూయించేస్తున్నారు. వారు తాము సమాజానికి, భావితరాలకు జవాబుదారులు అనే విషయం విస్మరించడం విస్మయానికి గురిచేస్తుంది. ప్రకృతి ధర్మానికి, సృష్టి క్రమానికి వ్యతిరేకంగా ఏదైనా జరుగుతున్నప్పుడు, సమాజం కచ్చితంగా దానిమీద ఒక కన్నేసి వుంచాల్సి సమయం వచ్చేసింది. మిగిలిన దేశాలతో పోలిస్తే, భారతదేశ కుటుంబ వ్యవస్థ చాలా పటిష్టమైనది. ఇప్పుడు ఈ వ్యవస్థకు రకరకాల పేర్లతో, తూట్లుపొడుస్తున్నారు. దీనికి నివారణ ఒక్కటే మార్గం. దీనికి అందరు ఎంతో కొంత బాధ్యత తీసుకోవాలి. ఇలాంటి సంఘటనలను ఖండించాలి. బాధ్యత కలిగిన పౌరులు, రచయితలు, కవులు, కళాకారులు దీనికి ఒకింత సీరియస్‌గా తీసుకోవలసిన ఘడియ వచ్చేసింది.

- డా.ఉడుము ఝాన్సీ

# తల్లిపాలు శిశువుకు అమృత తుల్యం



**తల్లిపాల వల్ల కల్గే ప్రయోజనాలపై అవగాహన కల్గించాలని మనం ప్రతి సంవత్సరం ఆగస్టు 1-7వరకు 120 దేశల్లో అంతర్జాతీయ వారోత్సవాలు జరుపుకుంటారు. అవగాహన రాహిత్యం వల్ల చాలామంది తల్లులు తల్లి పాల ప్రాముఖ్యతను గుర్తించలేకపోతున్నారు. దీనికి కుటుంబ సభ్యుల సహకారం, డాక్టర్ల సలహాలు, నర్సింగ్ కేర్ అవసరం. గర్భధారణ, ప్రసవ సమయంలో ఎదురయ్యే సమస్యలు రాకుండా ముందే ఆరోగ్య సంరక్షణకు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల, బ్రెస్ట్ ఫీడింగ్‌పైన ఉన్న అపోహల్ని దూరం చేయడమే ఈ రోజు ముఖ్య ఉద్దేశ్యం.**

సగానికి పైగా తల్లులు పిల్లలకి సరిగా పాలివ్వలేకపోతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 37% శిశువులే ఆరు నెలల వరకు పాలు త్రాగుతున్నారని అంచనా. డబ్ల్యుహెచ్ఓ ప్రకారం ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలి. అమెరికాలోని పిడియాట్రిక్స్ అకాడమీ, అమెరికన్ కాలేజ్ ఆఫ్ అబ్స్‌టెన్‌ట్రిషియన్స్ అండ్ గైనకాలజిస్ట్స్ సంవత్సరం వరకు వీలైతే 2 సంవత్సరాల వరకు పాలు ఇవ్వడం వల్ల ఆనందకరమైన అనుభూతి తల్లి బిడ్డల మధ్య పెరిగి సెక్యూరిటీ ఫీలింగ్ కల్గుతుందని తెల్పారు.




తల్లిపాలను సరిగా ఇవ్వగలిగితే ప్రతి సంవత్సరం 8-10 లక్షల మంది పిల్లల్ని 5 సంవత్సరాల లోపు స్త్రీలలో రొమ్ము కేన్సర్‌తో బాధపడే 20 వేల మందిని మరణించకుండా కాపాడవచ్చు. తల్లి పాలలో బిడ్డ ఎదుగుదలకు అవసరమైన, తేలికగా జీర్ణమయ్యే పోషకాలుండి వారి శారీరక, మానసిక అవసరాలకు తగినట్లుగా మారుతూ ఉంటుంది. బిడ్డకు అవసరమైన తొలి పోషణ, రక్షణ ఇవ్వాల్సిన తల్లి బాధ్యతని గుర్తు చేయడమే అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల ముఖ్య ఉద్దేశం. ఇది సహజంగా జరిగే ప్రక్రియ కాని కొందరిలో కొన్ని సమస్యలు ఎదురవుతాయి. తల్లి బిడ్డకు పాలిచ్చే ప్రక్రియ 1-7 రోజులు పట్టవచ్చు. కంగారు పడనక్కరలేదు. తల్లిలోని ఆక్సిటోసిన్ హార్మోన్స్ వల్ల క్షీర గ్రంథుల్లోని డక్ట్స్ తెరుచుకోవడం వల్ల ప్రొలాక్టిన్ హార్మోన్ వల్ల ప్రతి ఒక్కలిలో పాలు పడతాయి. అందుకే ప్రసవానికి 3 నెలల ముందే పుట్టబోయే శిశువుకు ఏ విధంగా, ఎన్నిసార్లు, ఎలా పాలు పట్టాలి? ఎన్ని సార్లు మల, మూత్ర విసర్జన చేస్తారు? ఎక్కువ సేపు నిద్రపోవడం, ఎలా త్రాగాలో శిశువుకు తెలియకపోవడం, ఎంతసేపు వీలైతే అంతసేపు స్టిములేషన్ ఇవ్వడం వంటి అనేక సమస్యల్ని ఎలా ఎదుర్కోవాలి అని కౌన్సిలింగ్ సెషన్ తీసుకోవడం అన్ని విధాలా మంచిది. బ్రెస్ట్ ఫీడింగ్ టెక్నిక్స్‌ని ఓర్పు, నేర్పుతో తెలుసుకోవడం చాలా అవసరం. దీని వల్ల తల్లి బిడ్డ అనుబంధం బాగుంటుంది. నార్మల్ డెలివరీ అయిన అరగంట గంట లోపు, సిజేరియన్ అయిన 4 గంటలు లోపు వీలైనంత త్వరగా బిడ్డకు తల్లిపాలని ఇవ్వడం ప్రారంభించాలి. చాలా మందిలో పుట్టిన వెంటనే కొన్ని చుక్కల నుండి 10మి.లీ పసుపుపచ్చవి ముర్రుపాలు పడతాయి. వీటిలో శిశువుకు కావలసిన ఇమ్యూనిటీని పెంపొందించే ఆంటిబాడీస్ ఉంటాయి. కాన్పు అయిన 2 నుంచి 4 రోజులకి 300-400 మి.లీ. 5వ రోజు నుంచి 500-800 మి.లీ పాలు ఉత్పత్తి అయి వేగంగా పెరిగే బిడ్డ శరీర అవసరాలకు తగినట్లుగా ఉండి శక్తిని అందిస్తాయి. వీటిలో లాక్టోజ్, క్రొవ్వు పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. 5-14వ రోజు వరకు వచ్చే పాల్ని ట్రాన్సిషనల్ మిల్క్ అంటారు. కాన్పు అయిన 4 వారాల తర్వాత వచ్చే పాలలో 90% నీరు, పిండి పదార్థాలు, విటమిన్స్, మినరల్స్ 2% ప్రోటీన్స్, 8% క్రొవ్వులు, షుగర్స్, ఎంజైమ్స్, హార్మోన్స్, గ్రోత్ ఫ్యాక్టర్స్ ఉండి బిడ్డ సంపూర్ణ ఎదుగుదలకు సాయం చేస్తాయి. చాలా మంది తల్లులు తమ పిల్లలకు సరిపోయేన్ని పాలు ఇవ్వలేకపోతున్నాయని మధన పడిపోతుంటారు. కారణం అనారోగ్య సమస్యలు, ఒత్తిడి, బాడీ డీ హైడ్రేషన్, ప్రసవం తర్వాత ఎక్కువగా నిద్రపోవడం సరైన ఆహారం తీసుకోకపోవడం, పథ్యం ఉండడం కారణం. తల్లిపాలు పడడానికి మాత్రలు, మందులు మ్రింగడం కంటే ఆరోగ్యకరమైన సమతుల్య ఆహారం తీసుకుంటే చాలు. తల్లిపాలు సమృద్ధిగా పడతాయి. ఒక రొటీన్‌లో పడేంత వరకు ప్రయత్న లోపం లేకుండా నర్సింగ్ డిమాండ్‌ని బట్టి రోజుకి 8-10 సార్లు తల్లిపాలు ఇవ్వవచ్చు. తల్లి పాలు తాజాయైన సమతుల్య ఆహారం తలిపాలు శిశువుకి సురక్షితం. తల్లిపాల ఉత్పత్తి సరఫరా ప్రక్రియను ఇంగ్లీష్‌లో టైలర్ మేడ్ అంటారు. ప్రకృతి సిద్ధమైన పాలని నవజాత శిశువులకు ఎప్పుడు ఏది అవసరమో అది తల్లుల ద్వారా అందించడం చాలా అవసరం. ఇలా చాలా అంశాలపై అవగాహన కల్పించటానికే తల్లి పాల వారోత్సవాల్ని వారం రోజులు (మొదటి వారం చాలా ముఖ్య' ఆరోగ్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, మహిళ సంఘలు కలిసికట్టుగా ప్రపంచవ్యాప్తంగా చేయడయే దీని ముఖ్య ఉద్దేశ్యం. మనం కూడా మన వంతు సాయంగా స్త్రీలలోనే అందరిలో అవగాహన కల్పిద్దాం.


డాక్టర్ కె.ఉమాదేవి

# అందమైన రాజ్వాదీ బ్యాంగిల్స్





మహిళల బీరువాలో నగలెన్ని ఉన్నా.. గాజులపై ఉండే మోజు మాత్రం ప్రత్యేకం. పండుగలూ, వేడుకలు ఉన్నాయంటే చాలు..కట్టే పట్టుచీరల అందాన్ని ఇవి రెట్టింపు చేస్తాయంటారు మహిళలు, అంతేనా, తమ అలంకరణ చేతికి గాజులు వేసుకోవడం అయ్యాకే పూర్తవుతుందని గొప్పగా చెబుతారు. వీటికి ఇంత ప్రాధాన్యం ఉండబట్టే ఎన్నెనో డిజైన్లు ఎప్పటికప్పుడు కొత్తందాలు చుట్టుకుని వచ్చేస్తుంటాయి. మరి ఇప్పుడేంటి అంటారా? అ రాయల్ 'రాజ్వాదీ కడా'లే హాటెస్ట్ ట్రెండ్. రాజస్థానీ హస్తకళా నైపుణ్యాన్ని ఇందులో ఇమిడ్చి చేస్తారు. సంప్రదాయ విధానాలకు ఆధునిక సొబగులు అద్ది వీటిని రూపొందిస్తారు. నక్షీ చిత్రణ, అక్కడక్కడా మెరిసే రాల్లూ, రత్నాలు, ముత్యాలు, పసిడి పూసలు.. ఒక వైపు మాత్రమే వేలాడుతూ మరింత వైభవంగా కనిపించేలా చేస్తాయి. ఈ రాజ్వాదీ బ్యాంగిల్స్‌ని వేరే వాటితో కలిపి వేసుకున్నా, ఇవొక్కటే ధరించినా ధగధగలాడిపోవడం ఖాయం. వాటినోసారి మీరూ చూసేయండి.







# క్యారెట్ రవ్వ లడ్డు



సాధారణ రవ్వలడ్డు, డ్రై ఫ్రైట్స్ లడ్డు చాలాసార్లే చేస్తుంటాం. ఈ రెంటినీ కలిపి చేస్తే.. అందులో క్యారెట్ కూడా జతచేస్తే.. భలే ఉంటుంది కదా అనిపించింది. ఎప్పుడూ పాతవే కాకుండా..కొంచెం ప్రయోగాలు చేసేనత ఇంట్లో అంతా ఇష్టంగా తింటారు. అందుకే ఇలా ప్రయత్నించాను. ఇంతకీ దీనెనెలా చేయాలంటే.. ముందుగా అర కప్పు జీడిపప్పు, ఇంకో అర కప్పు బాదం పప్పులను నేతిలో వేయించి పొడి చేయాలి. కడాయిలో తగినంత నెయ్యి వేసి ఒక కప్పు రవ్వను వేయించి, అందులో కప్పు క్యారెట్ తురుము వేసి వేయించాలి. పచ్చివాసన పోయాక.. అర కప్పు కొబ్బరి, ఒకటిన్నర కప్పు పంచార, అర చెంచా యాలకుల పొడి, గ్రైండ్ చేసిన జీడిపప్పు, బాదం పొడి, పిస్తా కిస్‌మిస్‌లు వేయాలి. బాగా కలిపి, పావు కప్పు కాచి చల్లార్చిన పాలు పోయాలి. మధ్య మధ్యలో కలియ తిప్పుతూ సన్నసెగ మీద ఉడికించాలి. ఈ మిశ్రమం కొంచెం వెచ్చగా ఉండగానే నిమ్మకాయంత పరిమాణంలో ఉండలు చుట్టుకోవాలి. అంతే పావు గంటలో డ్రై ఫ్రైట్స్ క్యారెట్ రవ్వ లడ్డు సిద్ధం. ఇది బలమూ, రుచేకాదు.. పిల్లలకు ఆకర్షణీయంగానూ కనిపిస్తుంది.

## చెలి చిట్కా

కొందరికి నోటికి ఇరు వైపులా చర్మం పగిలి ముడుతలుపడి అసహ్యంగా వుంటుంది. ప్రతిరోజూ ఉదయం సాయంత్రం రెండు వేళలా కొద్దిగా వెన్న లేకనెయ్యి ముఖానికి రాసి నెమ్మదిగా ఒత్తుతూ మర్ధించి కొంత సేపయ్యాక సున్నిపిండితో స్నానం చేయాలి.

# ఇల్లు మారుతున్నారా జాగ్రత్త !



**ఉద్యోగం కోసమో,** పిల్లలను మంచి స్కూల్లో వేయాలనో కారణాలేమైనా ఉన్న ఇంటిని వదిలేసి కొత ఇంట్లోకి మారే తల్లిదండ్రులు చాలామందే ఉన్నారు. అయితే, ఆ ఆలోచన మన పిల్లల మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపిస్తుందని తెలుసా! పిల్లల బాల్యంలో కనుక.. తరచూ ఇళ్లు మారుతోంటే పెద్దయ్యాక వాళ్లు కుంగుబాటు బారినపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తాజాగా యూనివర్సిటీ ఆఫ్ ప్లైమౌత్ చేసిన పరిశోధనలు చెబుతున్నాయి. ఇందులో భాగంగా డెన్మార్క్‌లో 1981 నుంచి 2001 వరకూ జన్మించిన పదిలక్షల మందిని ఎంపికచేసుకుని వారి మొదటి 15 ఏళ్ల జీవితాన్ని పరిశీలించారు. వారికే పెద్దయ్యాక తిరిగి పరీక్షిస్తే, అందులో 35వేల మందికి పైగా డిప్రెషన్ బారిన పడినట్లు గుర్తించారు. ముఖ్యంగా 10 నుంచి 15 ఏళ్ల మధ్యలో ఒక్కసారి నివాసం మారిన వారిలో 41 శాతం కుంగుబాటుకు గురవగా, రెండు లేదా అంతకంటే ఎక్కువసార్లు మారిన వారిలో ఆ రిస్క 61 శాతానికి పెరిగిదట. ఇది దుర్భర జీవన పరిస్థితులు ఎదుర్కొనే పిల్లల్లో ఉన్న కుంగుబాటు శాతం కంటే అధికమట. ఇక వృత్తిరీత్యా అనేక ప్రాంతాలు మారాల్సి వచ్చే మిలిటరీ తల్లిదండ్రులూ పిల్లల మీద అత్యంత శ్రద్ధ చూపించాలంటున్నారు పరిశోధకులు. నిజానికి మానసిక అనారోగ్యాలకు కారణాలు అనేకం ఉన్నప్పటికీ, పెరిగే వయసులో పదేపదే వాతావరణాన్ని మార్చడమూ ఒక కారణమవుతుందంటున్నారు పరిశోధకులు. ఆటలూ, రకరకాల యాక్టివిటీలతో అప్పుడప్పుడే స్కూల్లో తోటి విద్యార్థులతో స్నేహ బంధాలు ఏర్పరచుకోవడంతో పాటు చుట్టూ ఉండే వాతావణానికీ అలవాటు పడుతుంటారు. ఇలాంటప్పుడు మన తరచూ నివాస ప్రాంతాన్ని మారుస్తుంటే వాళ్ల ఎదుగుదలకు అంతరాయం కలుగుతుంటుంది. కాబట్టి, పిల్లలకు చిన్నతనంలో స్థిరమైన బాల్యాన్ని అందించాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు పరిశోధకులు.

# వాదన మాని ప్రేమను పంచండి

చెలి చిట్కా

వ్యధ




ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

**ప్రశ్న:** తరాలు మారినా ఆడవారి తలరాత మారలేదు అనిపిస్తోంది. డాలర్లు సంపాదించే భార్య అయినా భర్త కంటికి దాసీలాగా కనిపిస్తుంది. పురుషాహంకారం మహిళలకు శాపంగా మారుతున్నది. ఇది అందరికీ కాకున్నా కొందరి విషయంలో నిజమనిపిస్తుంది. అలాంటి దురదృష్టికర భార్యల్లో నేను ఒక దానిని. నేను బిటెక్ చదివాను. బెంగళూరులోని ఒక బహుళ జాతీయ కంపెనీలో ఉద్యోగం చేస్తున్న సమయంలో పెళ్లి చేసుకున్నాను. మా పెళ్లయి పదేళ్ళు కావస్తున్నది. నా భర్త కూడ ఒక పెద్ద కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగ చేస్తున్నారు. నెలకు రెండు లక్షలకు పైగా జీతం వస్తున్నది. నేను కూడ నెలకు లక్షకుపైగా జీతం సంపాదించేదానిని పెళ్లయిన ఏడాదికే ఒక పాప పుట్టింది. ఆమె కోసం ఉద్యోగం మానేశాను. మరో రెండేళ్ల తరవాత బాబు పుట్టాడు. దీనితో వారి పెంపకమే ప్రధానంగా భావించి ఇంటికే పరిమితం అయ్యాను. కొంత మంది పిల్లలను అత్త మామలు లేదా అమ్మ నాన్నలకు అప్పగించి ఉద్యోగం సాగిస్తుంటారు. అయితే నాకు ఆ అవకాశం లేదు. మా అమ్మ నాన్నలకు పొలం పనులు, ఆవుల పెంపకంతో సరిపోతుంది. మా అత్త గారికి నన్ను చూస్తేనే పడదు. అందరం ఒకే ఇంటిలో ఉంటే మాటా, మాటా అనుకోవడం వాదనలకు దిగడం తప్పడం లేదు. అందుకని స్వంతంగా ఒక ఇల్లు కొనుకుని ప్రత్యేకంగా కాపురం పెట్టాము. నేను ఎంత త్యాగం చేసినా నా భర్త దృష్టిలో పని పాట చేతకాని దానిని. ప్రతి చిన్న విషయానికి విమర్శించడం ఆయనకు అలవాటు ఒక వేళ నేను జవాబు చెప్పడానిక ప్రయత్నం చేస్తే అది వాదనకు దారితీస్తుంది. ఒక్కోసారి ఆయన చేతిలో దెబ్బలు తిని మూలకూర్చుని ఏడవవలసి వస్తోంది. ఆయన ఒత్తిడి నాపై చూపుతుంటారు. గత ఏడాది కాలంగా మా మధ్య శారీరక సంబంధాలు కూడ తగ్గిపోయాయి. ప్రేమ, అనురాగం, సుఖం, శాంతిని వెతుకుంటూ నిరాశ నిస్పృహ మధ్య బ్రతుకుతున్నాను. ఈ దశలో నా భర్తను మార్చుకునే మార్గం చెప్పండి. - ఒక సోదరి, నెల్లూరు.



**జబాబు :** అమ్మా మీ సమస్య అర్థం చేసుకున్నాను. మీరు ఇద్దరు కొంత ఆవేశపరులు అనిపిస్తోంది. మీ మధ్య సఖ్యత కొరవడినట్టు భావించాలి. ఆయన ఒత్తిడి మీ మీద చూపుతున్నారు. మీరు మీ అసహనాన్ని ఆయనపై చూపుతున్నారు సహనం, ఓర్పు వహించడం కంటే వాదించి, మాట నెగ్గించుకునే ప్రయత్నం చేస్తున్నారు అనిపిస్తోంది వాదనలో గెలిస్తే ఎదుటి వారిని కోల్పోతాము. అలా కాకుండా ఒకరిని ఒకరు అర్థం చేసుకుని చర్చించుకుంటే సఖ్యత పెరుగుతుంది. కాబట్టి వాదించడం మానండి. ఆయనలో మార్పు కోరుకోవడం కంటే ముందు మీరు మారండి. ఇద్దరు పిల్లలు ఉన్నారు కాబట్టి వారిపై దృష్టిపెట్టండి మీ వారు ఒత్తిడికి గురయ్యే అంశాలను గుర్తించండి. వాటి నుంచి ఉపశమనం కల్పించే మార్గాలు చూడండి. ఆయన నుంచి మీరు కోరుకునే ప్రేమ అనురాగం ప్రదర్శించండి. ఓర్పుతో నేర్పుగా ఆయన మనసు గెలవండి. ఇంటిని స్వర్గంగా మార్చుకోండి. ముందు ఆయన ప్రవర్తన, లక్ష్యాలు, దృక్పథం పట్ల అవగాహన పెంచుకోండి. ఆయన కోసం సమయం కేటాయించండి. సఖ్యతగా మాట్లాడండి. ఆదరించి అక్కున చేర్చుకోండి. ఆయన పిల్లలతో కలిసి గుళ్ళు, గోపురాలు, సినిమాలు, షికార్లుకు వెళ్ళడానికి ప్రయత్నించండి. ఆయనలో సరైనా లోపాలు ఉంటే క్షమించి, సహించండి. ఆయనలో తప్పక మార్పు వస్తుంది. అవిసరమైతే ఇద్దరు కలిసి కౌన్సెలింగ్ తీసుకోండి.

# ఇంటింటికి సాయి




**సాయి సచ్చరిత్ర** పారాయణంతోనే సాయి సాహిత్యం సంపూర్ణం కాదు. సాయిపై భక్తి భావాన్ని అంకురింప చేయాలని, విస్తరింప చేయాలని, ఏకత్వాన్ని గ్రహించాలని అనేక ప్రక్రియలు ముందుకు వచ్చాయి. అందులో ఒకటి 'సాయి లీల' పత్రిక. ఇది అనేక విధాలుగా సాయి భక్తిని పెంపొందింపచేసింది. అలనాటి నుండి ఎందరో సంపాదకులు ఆ పత్రికను నడిపారు. అయితే మరాఠీ వారికే గాక ఇతరులకు అంటే ఆంగ్లము వచ్చిన వారి కోసం కూడా ఆ పత్రికను ప్రత్యేకంగా నడిపించి విశ్వ విఖ్యాతిని తెచ్చిన సంపాదకుడు శ్రీ డి.డి. పరుచూరి. ఏప్రిల్ 1973 నుండి ఆంగ్ల, హిందీ సాయిలీలను ప్రచురించారు ఆయన విశేష శీర్షికలతో. వృత్తి రీత్యా ఆయన గణిత శాస్త్రంలో ఆచార్యుడు. ప్రవృత్తి రీత్యా అధ్యాత్మికుడు, సాయి భక్తుడు. అనేక భజన గీతాలను సాయిపై వ్రాసి విఖ్యాతుడైనాడు. వయసు వచ్చిన వారికి, వయోవృద్ధులకు మాత్రమే కాదు. చిన్న పిల్లల సైతం సాయి లీలా మహత్యాన్ని గ్రహించి ముగ్ధులవ్వాలని ఆయన తపన. అందుకే ఆయన మరాఠీలో మూలాంచే సాయిబాబా అనే గ్రంథాన్ని తన మాతృ భాషలో రచించటమే కాక, ఆంగ్లములో 'చిల్డ్రన్స్ సాయిబాబా' రచించారు. ఇది అనేక భాషలలో (తెలుగులో సైతం)నికి అనువాదమైంది. సాయిబాబాను ఈయన తనదైన అరుదైన కోణం నుండి చూపారు.

**ఉదాహరణ:** రామదాసు, మార్క్సుల బోధలు శివాజీ, లెనిన్‌లను ప్రభావితం చేశాయి. తద్వారా ప్రజల జీవిత విధానాల్లో ఎన్నో మార్పులు వచ్చాయి. ఒక విధంగా బాబా కూడా ప్రజలలో చైతన్యం తెచ్చిన వారే. ఎన్నో పూర్వపు తత్వాల సజీవరూపంగా బాబా అవతరించారు. అంటే తమ జీవితం ద్వారాకొన్ని ధర్మాలకు ఆయన దారి చూపారు. ఎవరికి వారుతమ ఆలోచనలను అటువైపు మళ్ళించి సాయి తత్వ బోధను మరింత విస్తృతం చేతురు గాక. సాయి బాబా ఎన్నడూ ఎవరికి బోధింప ప్రయత్నించలేదు. నీతులు, నియమాలు చెప్పలేదు. వేల పుస్తకాల్లోని తత్వం కన్నా బాబా జీవిత విధానం ఎందరెందరినో ప్రభావితం చేసిందని చెప్పవచ్చునని పరుచూరి గారి అభిప్రాయం. ఆయన జూన్1, 1973న సాయిలో ఐక్యం అయ్యారు. ఆ సంపాదకునికి వందనాలు.

- యం.పి.సాయినాథ్



ఆధ్యాత్మికం

# ఒలింపిక్స్‌లో భారత్ జోరు



## పతకానికి అడుగు దూరంలో బాక్సర్ లవ్లీనా
## బ్యాడ్మింటన్‌లో ప్రీక్వార్టర్స్‌కు సింధు, లక్ష్యసేన్
## టేబుల్ టెన్నిస్‌లో శ్రీజ సంచలనం
## ఎయిర్ రైఫిల్‌లో ఫైనల్‌కు స్వప్నిల్

**ఢిల్లీ:** ప్యారిస్ ఒలింపిక్స్-2024లో భారత్ అథ్లెట్లు విజృంభిస్తున్నారు. వివిధ విభాగాల్లో తమ సత్తా చాటుతూ ఒక్కో మెట్టు ఎక్కుతూ పతకాల సాధన దిశగా ముందుకు దూసుకు వెళుతున్నారు. ఒలింపిక్స్ 5వ రోజు బుధవారం నాడు వివిధ విభాగాల్లో జరిగిన పోటీల్లో భారత్ క్రీడాకారులు అదరగొట్టారు. ఇందులో భాగంగా భారత్ మహిళా బాక్సర్ లవ్లీనా బొర్గొహెయిన్ ప్రత్యర్థులను పంచ్‌లతో మట్టి కరిపిస్తోంది. మహిళల 75 కేజీల విభాగంలో తన నార్వేకు చెందిన ప్రత్యర్థిని ముష్టిఘాతాలతో ఉక్కిరిబిక్కిరి చేసి క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది. దీంతో రెండో విభాగంలో ఒలింపిక్ పతకానికి అడుగు దూరంలో నిలిచింది. రౌండ్ ఆఫ్‌లో భాగంగా బుధవారం నాటి మ్యాచ్‌లో లవ్లీనా నార్వే బాక్సర్ సునివ హాక్షప్సా టడ్‌తో తలపడింది. ఆది నుండి ప్రత్యర్థిపై పంచుల వర్షం కురిపించింది. ఐదు రౌండ్లలోనూ 10 కి 9 పాయింట్లు చొప్పున సంపాదించింది.

ఈ క్రమంలో 5-0తో సునివను చిత్తు చేసి క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. తదుపరి బౌట్‌లో లవ్లీనా చైనాకు చెందిన లీ కియాన్‌తో అగస్టు 4వ తేదీన పోటీ పడనుంది. ఇక ఈ బౌట్‌లో గెలిస్తే సెమీ ఫైనల్స్‌కు చేరుకుంటుంది. అయితే నిబంధనల ప్రకారం సెమీస్ చేరుకోవాలంటే చాలు లవ్లీనా కనీసం కాంస్య పతకం ఖాయమవుతుంది. సెమీస్ చేరిన ఇద్దరు బాక్సర్లకు మరో మ్యాచ్ ఫలితంతో సంబంధం లేకుండా పతకం ఖాయమవుతుంది. బాక్సింగ్‌లో మూడో స్థానం కోసం పోటీ పడితే ప్రాణాల మీదకు వచ్చే అవకాశం ఉందని భావించిన ఒలింపిక్స్ నిర్వహకులు ఆ పోటీని రద్దు చేసి సెమీస్ చేరిన ఇద్దరికి కాంస్యాలు ఇస్తారు. దీంతో లవ్లీనా క్వార్టర్ ఫైనల్స్‌లో గెలిస్తే పతకం సాధించిన బాక్సర్‌గా రికార్డు సృష్టిస్తుంది.

**బ్యాడ్మింటన్‌లో భారత్ అథ్లెట్ల దూకుడు**

బ్యాడ్మింటన్‌లో భారత్ అథ్లెట్లు దూకుడు ప్రదర్శిస్తున్నారు. బ్యాడ్మింటన్ మహిళల సింగిల్స్‌లో పివీ సింధు ప్రీక్వార్టర్స్‌కు చేరగా, పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్ సైతం రౌండ్ ఆఫ్ 16కు అర్హత సాధించాడు. బుధవారం నాటి మ్యాచ్‌లో మహిళల సింగిల్స్ విభాగంలో గ్రూప్ ఎమ్ టాపర్‌గా రౌండ్ ఆఫ్ 16లో అడుగుపెట్టింది. గ్రూప్ దశలో జరిగిన ఈ మ్యాచ్‌లో ఎస్టోనియాకు చెందిన షట్లర్ క్రిస్టిన్ కౌటాను 21-5, 21-10తో ఓడించి ప్రీక్వార్టర్స్‌కు అర్హత సాధించింది. తొలి నుండీ ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచుతూ ఆడుతూ పాడుతూ సింధు గెలుపొందింది ఏకపక్షంగా సాగిన ఈ మ్యాచ్ కేవలం 34 నిముషాల్లోనే ముగిసిపోవడం విశేషం. ఈ ప్రీక్వార్టర్స్‌లో గురువారం సింధు గ్రూప్ ఎన్ టాపర్, చైనాకు చెందిన హి బింగో జియావోను ఎదుర్కోనుంది. ఇక పురుషుల సింగిల్స్‌లో ఇండోనేషియా షట్లర్, మూడో సీడ్ జొనాథన్ క్రిస్టిని 21-18, 21-12తో ఓడించి లక్ష్యసేన్ ప్రీక్వార్టర్స్‌లో అడుగు పెట్టాడు. ఆరంభంలో క్రిస్టీ ఆధిపత్యం కనపరచినా, రెండో సెట్‌లో అన్‌సీడెడ్ లక్ష్యసేన్ ఊహించని రీతిలో తిరిగి పుంజుకున్నాడు. వరల్డ్ నంబర్ 3 క్రిస్టీపై పై చేయి సాధించిన 22 ఏళ్ల లక్ష్యసేన్‌కు ఇవే తొలి ఒలింపిక్స్ కావడం గమనార్హం.

**టేబుల్ టెన్నిస్‌లో చాటుతున్న శ్రీజ**

మరోవైపు ఉమెన్స్ టేబుల్ టెన్నిస్ సింగిల్స్ తెలుగు అమ్మాయి ఆకుల శ్రీజ సంచలనాలకు కేంద్ర బిందువు అవుతోంది. టేబుల్ టెన్నిస్ సింగిల్స్‌లో ప్రత్యర్థిని ముప్పుతిప్పలు పెట్టి రౌండ్ ఆఫ్ 16లోకి అడుగుపెట్టింది. విశ్వక్రీడల్లో పాల్గొన్న తొలి ప్రయత్నంలోనే ప్రీక్వార్టర్స్ చేరిన ప్లేయర్‌గా నిలిచింది. బుధవారం నాటి మ్యాచ్‌లో వరల్డ్ నంబర్ 16 శ్రీజ సింగపూర్‌కు చెందిన జియాన్ జెంగ్‌తో తలపడింది. తొలి గేమ్‌లో శ్రీజ వెనుకబడినా, ఆ తర్వాత అదరగొట్టింది ప్రత్యర్థిని 9-11, 12-10, 11-4, 11-5, 10-12,12-10తో ఓడించి ప్రీక్వార్టర్స్ ఫైనల్‌కు దూసుకువెళ్లింది ఇక భారత్ నుండి మరో టేబుల్ టెన్నిస్ ప్లేయర్ మనికా బత్రా ఇప్పటికే ప్రీక్వార్టర్స్‌కు చేరుకున్న విషయం తెలిసిందే.

**రైఫిల్‌లో ఫైనల్‌కు స్వప్నిల్**

ఎయిర్ రైఫిల్ పోటీల్లో భారత్ షూటర్ స్వప్నిల్ కుసాలే పతకం సాధించే పట్టుదలతో వ్యూహాత్మకంగా ముందుకు దూసుకెళుతున్నాడు. ఈ నేపథ్యంలోనే 50 మీటర్ల ఎయిర్ రైఫిల్ 3 పొజిషన్స్‌లో స్వప్నిల్ ఫైనల్‌కు చేరుకున్నాడు. టాప్-8లో స్థానం సంపాదించాడు. మొత్తంగా 590 పాయింట్లు స్కోరు చేసి ఏడో స్థానంలో నిలిచాడు. తద్వారా మెడల్ ఈవెంటకు అర్హత సాధించాడు. ఇదే ఈవెంట్లో మరో భారత్ షూటర్ ఐశ్వరీ ప్రతాప్ సింగ్ మాత్రం ఈ అడ్డంకిని అధిగమించలేక ఫైనల్ రేసు నుంది నిష్క్రమించాడు.

**వివిధ విభాగాల్లో ముందంజలో భారత్ అథ్లెట్లు**

కాగా హాకీ క్రీడల్లో భారత పురుషుల జట్టు క్వార్టర్ ఫైనల్స్‌కు చేరింది. బెల్జియంపై ఆస్ట్రేలియా విజయంతో భారత్ బెర్తు ఖరారు చేసుకుంది. ఇక ట్రాప్ షూటింగ్‌లో రాజేశ్వరీ కుమారి, శ్రేయాన్సి సింగ్ భారత్‌ను నిరాశ పరిచారు. సింగిల్స్ విభాగంలో క్వాలిఫికేషన్‌లో షూటర్లు విఫలం అయ్యారు. రాజేశ్వరీ 22వ స్థానానికి, శ్రేయాన్సి 23వ స్థానానికి పరిమితం అయ్యారు. అలాగే ఆర్చరీలో దిపికా కుమారికి వరుసగా రెండో విజయం దక్కింది. అర్చరీ సింగిల్స్‌లో రౌండ్ 16కు దూసుకెళ్లింది. రౌండ్ 32లో క్వింటీరోషిన్‌పై 6-2తో విజయం సాధించింది. దీపిక అగస్టు 3వ తేదీన రౌండ్ 16 ఆడనుంది.

## టాప్ ర్యాంకింగ్స్‌లో దీప్తి, స్మృతి



**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20కి సంబంధించిన బౌలర్ ర్యాంకింగ్స్‌లో దీప్తి శర్మ మూడో స్థానాన్ని నిలుపుకోగా, రేణుకా సింగ్ 722 పాయింట్లుతో నాలుగు స్థానాలు ఎగబాకి ఐదో స్థానానికి చేరుకుంది. ఈ జాబితాలో ఇంగ్లీష్ స్పిన్నర్ సోఫీ ఎక్లెస్టోన్ 772 పాయింట్లతో అగ్ర స్థానంలో ఉంది. ఇక టీ 20 టోర్నీ బ్యాటర్ ర్యాంకింగ్స్‌లో భారత్ మహిళా బ్యటర్ స్మృతి మంధాన టాప్‌లోకి దూసుకొచ్చింది. ర్యాంకింగ్స్ జాబితాలో టాప్-4లోకి చేరుకుంది. ఇటీవల జరిగిన మ్యాచ్‌ల్లో అద్భుత ప్రతిభను కనపరచినందుకు గాను బ్యాటర్స్ ర్యాంకింగ్స్ జాబితాలో 743 పాయింట్లతో నాలుగో స్థానంలో నిలిచింది. ఈ జాబితాలో ఆస్ట్రేలియా బ్యాటర్ బెత్ మూనీ 769 పాయింట్లతో అగ్ర స్థానంలో ఉండగా, అదే దేశానికి చెందిన తహ్లియా మెక్ గ్రాత్ 762 పాయింట్లతో రెండో స్థానంలోను, వెస్టిండీస్ బ్యాటర్ హేలీ మాథ్యూస్ 746 పాయింట్లతో మూడో స్థానంలో కొనసాగుతున్నారు. కాగా ఇటీవల ముగిసిన మహిళల ఆసియా కప్‌లో టీమిండియా టైటిల్ పోరులో పరాజయం పాలైనా, పలువురు తమ సత్తా చూపించారు. వీరిలో ఒకరైన మంధాన అద్భుతంగా రాణించింది. టోర్నీ మొత్తం 5 ఇన్నింగ్స్‌లలో 57.67 సగటు, 137.3 స్ట్రైక్ రేట్‌తో 173 పరుగులు చేసింది. తద్వారా ఒక స్థానం మెరుగు పరుచుకుని నాల్గవ స్థానానికి ఎగబాకింది. మరోవైపు వన్డే ర్యాంకింగ్స్‌లోనూ మంధాన నాలుగో స్థానంలో కొనసాగుతోంది.



# విక్టరీ ప్లేయర్లకు నో ఔట్
## బెంగళూరు టీమ్‌లో 5 గురు రిటైనర్లు
## వీరిపైనే రాయల్ ఛాలెంజర్స్ గురి

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025కు సంబంధించి త్వరలో వేలం జరిపేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇదే సమయంలో ఫ్రాంచైజీలు తమ టీమ్‌లో ఎవరిని వదులు కోవాలా లేక ఉంచుకోవాలనే దానిపై దృష్టిసారించాయి. మొదటి సీజను నుండి రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఫ్రాంచైజీ ఇండియన్ ప్రీమియర్ మెగా లీగ్‌లో భాగంగా ఉంది. కానీ ఇప్పటి వరకూ రాయల్ ఛాలెంజర్స్ జట్టు ఐపీఎల్ ట్రోఫీని మాత్రం సాధించ లేకపోయింది. అయినప్పటికీ ఈ జట్టుకు బలమై అభిమానుల సంఖ్య ఉంది. రానున్న ఐపీఎల్ 18వ సీజనుకు గాను మెగా వేలానికి సంబంధించి భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు కీలక నిర్ణయాలు తీసుకోనుంది. ఇందుకు అనుగుణంగానే ఈ వేలానికి ముందే ఫ్రాంచైజీలు తమ తమ జట్లలోని ఐదుగురు ప్లేయర్లను అంటిపెట్టుకునే ఛాన్స్ రానుంది. ఇందులో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ ఫ్రాంచైజీ తమ టీమ్‌లోని కీలక ప్లేయర్లను రిటైన్ (ఉంచుకోవడం) చేసేందుకు ఆలోచన చేస్తోంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఫ్రాంచైజీ తమ అత్యంత ముఖ్యమైన ఆటగాళ్లను నిలబెట్టుకునేందుకే ప్రాధాన్యతన నిస్తోంది. వీరిలో వెటరన్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ ఐపీఎల్ మొదటి సీజన్ నుండి రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుతో అనుబంధం కలిగి ఉన్నాడు. ఐపీఎల్-2025 మెగా వేలానికి ముందుకు అతనిని వదులుకునేందుకు ఏ మాత్రం ఇష్టపడడం లేదు. అతను ఐపీఎల్ చరిత్రలో పెద్ద ఆటగాళ్లలో ఒకడిగా పేరుగాంచాడు. అత్యధిక పరుగులు చేసిన పరంగా కూడా మొదటి స్థానంలో ఉన్నాడు. అలాగే ఈ జాబితాలో రెండో పేరు యువ తుఫాన్ బ్యాట్స్‌మ్దెన్ రజత్ పాటిదార్. ఐపీఎల్ చివరి సీజన్‌లో అతడు అదరగొట్టే ప్రదర్శన చేశాడు.రజత్ 15మ్యాచ్‌ల్లో 30.38 సగటుతో 395 పరుగులు చేశాడు. ఇందులో ఐదు అర్థ సెంచరీ ఇన్నింగ్స్‌లు ఉన్నాయి. రాబోయే సీజన్‌లో పాటిదార్ జట్టుకు ఉపయోగకరమైన బ్యాట్స్‌మెన్ పాత్రను పోషిస్తాడనే బలమైన నమ్మకంతో ఈ ఫ్రాంచైజీ ఉంది. ఇక మహ్మద్ సిరాజ్ 2018 నుండి రాయల్ ఛాలెంజర్స్ ఫ్రాంచైజీలో భాగమైన కీలక ఆటగాళ్లలో ఒకడిగా ఉన్నాడు. ఐపీఎల్ 2024 సీజన్‌లో సిరాజ్ తన జట్టు తరపున ఎక్కువ వికెట్లు తీయలేకపోయినప్పటికీ, అతని సామర్థ్యంపై ఫ్రాంచైజీ పూర్తి నమ్మకంతో ఉంది. దీంతో సిరాజ్ జట్టులోనే ఉంచాలని భావిస్తోంది. కాగా స్టార్ ఆల్ రౌండర్ విల్ జాక్వెస్ గత సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ తరపున ఐపీఎల్‌లో అరంగేట్రం చేశాడు. అతను తన అద్భుతమైన ఆల రౌండ్ ప్రదర్శన ద్వారా అందరి నమ్మకాలను నిలబెట్టాడు. బెంగుళూరు జట్టు ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించడంలోనూ జాక్వెస్ ముఖ్యమైన పాత్ర పోషించాడు. ఆర్సీబీ రిటైన్ చేసిన ఆటగాళ్ల జాబితాలో కచ్చితంగా జాక్వెస్ కూడా చేరనున్నాడు. ఇక ఆస్ట్రేలియాకు చెందిన ప్రముఖ ఆల్ రౌండర్ కామెరాన్ గ్రీన్‌ను వదులు కునే విషయంలో రాయల్ ఛాలెంజర్స్ తప్పు చేయదు. ఐపీఎల్ 2024 ప్రారంభానికి ముందు, ఫ్రాంచైజీ అతనిని ముంబై ఇండియన్స్‌కు భారీ మొత్తాన్ని ట్రేడ్ చేసింది. దీంతో అతడిని కూడా జట్టులో ఉంచుకునేందుకు రాయల్ ఛాలెంజర్స్ ఫ్రాంచైజీ ఆసక్తి కనపరుస్తోంది.

# వాణిజ్యం

## జీవిత, వైద్య బీమాలపై జిఎస్‌టిని ఎత్తివేయండి: గడ్కరీ

**న్యూఢిల్లీ, జులై 31:** జీవిత, వైద్య బీమా ప్రీమియంలపై 18 శాతం వస్తు సేవల పన్ను (జిఎస్‌టి)ని ఉపసంహరించుకోవాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కోరారు. నాగ్‌పూర్ డివిజనల్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ నుంచి గడ్కరీకి జిఎస్‌టికి సంబంధించి విజ్ఞప్తులు వచ్చాయి. కుటుంబానికి కొంత రక్షణ కల్పించడానికి ఉద్దేశించిన జీవిత బీమా ప్రీమియంలపై పన్ను విధించకూడదని యూనియన్ గడ్కరీని కోరింది. అదేవిధంగా వైద్య బీమా ప్రీమియంపై 18శాతం జిఎస్‌టి సామాజికంగా అవసరమైన ఈ విభాగం వ్యాపార వృద్ధికి ప్రతిబంధకంగా ఉంటుందని వారు అన్నారు. దీంతో ఈ సమస్యలను ప్రస్తావిస్తూ, నితిన్ గడ్కరీ ఆర్థిక మంత్రికి లేఖ రాశారు. తనను కలిసిన యూనియన్ నాయకులు సీనియర్ సిటిజన్లకు ఇబ్బందికరంగా మారిన కొన్ని నిబంధనలను కూడా మార్చాలని కోరినట్లు ఆయన తెలిపారు. జీవిత, వైద్య బీమా ప్రీమియంపై జిఎస్‌టి చెల్లించడం సీనియర్ సిటిజన్లకు సవాలుతో కూడుకున్నదని, జీవిత బీమా ద్వారా సేవింగ్స్‌కు డిఫరెన్షియల్ ట్రీట్‌మెంట్, హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియం కోసం ఐటి మినహాయింపును తిరిగి ప్రవేశపెట్టడంతో పాటు ప్రభుత్వ రంగ సాధారణ బీమా కంపెనీల ఏకీకరణ అంశాన్ని కూడా యూనియన్ లేవనెత్తిందని నితిన్ గడ్కరీ పేర్కొన్నారు.



అయితే ఆరోగ్య బీమా ప్రీమియంలపై జిఎస్‌టిని పునఃపరిశీలించాలని నిర్మలా సీతారామన్‌ను అభ్యర్థించడం ఇదే మొదటిసారి కాదు. వ్యక్తిగత ఆరోగ్య పాలసీలపై జిఎస్‌టిని 18శాతం నుంచి 5శాతానికి తగ్గించాలని ఈ యేడాది జూన్‌లో కాన్ఫెడరేషన్ ఆఫ్ జనరల్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. కానీ తాజాగా ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ఎలాంటి ఉపశమనం లభించలేదు.

## మంగళం ఇన్‌ఫ్రా లిస్టింగ్ జోష్

**ముంబై, జులై 31:** దేశీయ స్టాక్‌మార్కెట్లో మంగళం ఇన్‌ఫ్రా అండ్ ఇంజినీరింగ్ కంపెనీ ఐపిఒ ఇన్వెస్టర్ల ఆదరణతో బంపర్ లిస్టింగ్ నమోదు చేసింది. వాస్తవానికి చిన్న కంపెనీ అయినప్పటికీ, మార్కెట్లో బుధవారం గొప్ప లిస్టింగ్ నమోదు చేసింది. మంగళం ఇన్‌ఫ్రా అండ్ ఇంజినీరింగ్ షేర్లు 90శాతం ప్రీమియంతో రూ.106.40 వద్ద జాబితా అయ్యాయి. వాస్తవానికి కంపెనీ షేర్లను ఇష్యూసమయంలో ఒక్కోటి రూ.56 వద్ద లిస్టింగ్ చేసింది. రిటైల్ ఇన్వెస్టర్లు దరఖాస్తు చేసుకునేందుకు జులై 24, 2024 నుంచి తెరుచుకున్న ఐపిఒ జులై 26 వరకు సబ్‌స్క్రిప్షన్ కోసం తెరిచి ఉంది. మంగళంఇన్‌ఫ్రా అండ్ ఇంజినీరింగ్ పబ్లిక్ ఇష్యూ ప్రస్తుత ఐపిఒ ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.27.62 కోట్లను విజయవంతంగా సమీకరించింది. లిస్టింగ్ తర్వాత కంపెనీ షేర్లు 5శాతం అప్పర్ సర్క్యూట్ తాకడంతో షేర్లు రూ.111.70 ధరను అందుకున్నాయి. దీంతో ఇన్వెస్టర్ల సొమ్ము తొలిరోజే రెండింతలు అయింది. వాస్తవానికి 2010లో స్థాపించబడిన కంపెనీ దేశంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టలను నిర్వహించడానికి కంపెనీ సహాయం చేస్తుంది. అలాగే కంపెనీ డిజైన్, ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, నిర్మాణం అండ్ ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ సేవలను అందిస్తోంది. మంగళం ఇన్‌ఫ్రా అండ్ ఇంజినీరింగ్ ఐపిఒ మొత్తం 394.42 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఈ క్రమంలో



రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 371.72, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్ విభాగంలో 756.73 సార్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కొనుగోలుదారుల కోటా 163.04 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. ప్రస్తుతం కంపెనీకి యోగేంద్ర కుమార్ సింగ్, అజయ్ వర్మ, నిషా సింగ్, సీమా వర్మ ప్రమోటర్లుగా కొనసాగుతున్నారు. కంపెనీ తాజా ఐపిఒ నుంచి సేకరించిన నిధులను వర్కింగ్ కేపిటల్ అవసరాలతో పాటు సాధారణ కార్పొరేట్ ప్రయోజనాలకు వినియోగించాలని నిర్ణయించింది.

## వివో వాటా విక్రయానికి బ్రేక్!

**ముంబై, జులై 31:** దేశీయంగా తన వాటాను టాటా గ్రూపునకు విక్రయించాలని భావించిన చైనా మొబైల్ తయారీ కంపెనీ వివో ఆశలపై ఆపిల్ నీళ్లు చల్లింది. వాటాలు కొనుగోలుకు టాటా గ్రూప్ సుముఖత వ్యక్తం చేసినప్పటికీ, ఆ సంస్థ వ్యాపార భాగస్వామి ఆపిల్ మాత్రం సానుకూలంగా లేదు. దీంతో ఈ డీల్ నిలిచిపోయిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. దేశీయ కార్యకలాపాలను టాటాలకు అప్పగించి ప్రభుత్వ ఒత్తిళ్ల నుంచి బయటపడదామని భావించిన వివోకు ఆశాభంగం ఎదురైంది. చాలా యేళ్లుగా దేశీయంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న వివో, వీటిల్లో 51శాతం వాటాను టాటా గ్రూప్‌నకు విక్రయించాలని నిర్ణయించింది. తద్వారా తన కార్యకలాపాలకు దేశీ టచ్ ఇవ్వాలని భావించింది. ఇందులో భాగంగా టాటాగ్రూప్‌తో చర్చలు జరిపింది. ప్రస్తుతం ఐఫోన్లను తయారు చేస్తున్న టాటా గ్రూప్‌నకు ఆపిల్ వ్యాపార భాగస్వామిగా ఉంది. ఈ డీల్ పట్ల ఆ సంస్థ సానుకూలంగా లేకపోవడంతో టాటా గ్రూప్‌నకు తన ప్రయత్నాలను విరమించుకుందని సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ ఓ కథనం వెలువడింది. స్మార్ట్‌ఫోన్ మార్కెట్లో ఆపిల్‌కు వివో కూడా ఓ పోటీదారుగా ఉండడమే దీనికి కారణమని తెలుస్తోంది. ఇప్పటికైతే ఈ డీల్ ముందుకెళ్లే సూచనలేవీ కనిపించడం లేదని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. చైనా నుంచి వచ్చే పెట్టుబడులపై కేంద్రం నుంచి ఆంక్షలు ఉన్నాయి. భారత్‌లో కార్యకలాపాలు నిర్వహణలో నిర్వహించడంలో ఆ దేశ కంపెనీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. నియంత్రణ సంస్థల నుంచి విచారణల రూపంలో ఒత్తిళ్లు ఎదురవుతున్నాయి. దీంతో ఆయా కంపెనీలు దేశీయ సంస్థలకు తమ వాటాలను విక్రయించే యోచనలో ఉన్నాయి. తద్వారా 'మేకిన్ ఇండియా'లో భాగస్వామ్యం అవ్వడమే కాకుండా ఫండింగ్, వీసాలు పొందడమూ సులువు అవుతుంది. ఈ క్రమంలోనే ఎంజీ మోటార్ మాతృసంస్థ సియాక్ మోటార్ మెజారిటీ వాటాలను జెఎస్‌డబ్ల్యూ గ్రూపునకు విక్రయించాలని నిర్ణయించింది. వివో కూడా అదే తరహా ప్లాన్ చేసినప్పటికీ, ఆపిల్ రూపంలో బ్రేక్ పడింది. మరోవైపు తైవాన్‌కు చెందిన విస్ట్రన్ ఫ్యాక్టరీలను కొనుగోలు చేయడం ద్వారా దేశీయంగా ఐఫోన్ల తయారీతో పాటు ఆ ఫోన్లను విదేశాలకూ టాటా గ్రూప్ ఎగుమతి చేస్తోంది.



## శాంసంగ్ నికర లాభం 15% జంప్

**సియోల్, జులై 31:** ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) వేగంగా దూసుకొస్తుండడమే కాదు, ఆయా కంపెనీలకు కాసుల వర్షం కురిపిస్తోంది. అమెరికా చిప్ తయారీ కంపెనీ అయిన ఎన్విడియా దీనివల్ల భారీగా లబ్ధిపొందగా, ఇప్పుడు శాంసంగ్ వంతు వచ్చింది. దక్షిణ కొరియాకు చెందిన ఈ ఎలక్ట్రానిక్ దిగ్గజం ఈ యేడాది రెండో త్రైమాసికంలో ఏకంగా 15 రెట్ల (1500శాతం) లాభాన్ని నమోదు చేసింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ అంతకంతకూ విస్తరిస్తున్న నేపథ్యంలో మెమొరీ చిప్‌లకు ఏర్పడిన డిమాండే ఇందుకు కారణం. స్మార్ట్‌ఫోన్ తయారీతో పాటు సెమీకండక్టర్ తయారీ దిగ్గజమైన శాంసంగ్ ఏప్రిల్-జూన్ త్రైమాసికానికి 10.4 లక్షల కోట్ల వోన్ల (దక్షిణ కొరియా కరెన్సీ) ఆపరేటింగ్ లాభాలను ప్రకటించింది. అమెరికా కరెన్సీలో 7.5 బిలియన్ డాలర్లు, మన దేశీయ కరెన్సీ విలువ ప్రకారం సుమారు 62 వేల కోట్ల రూపాయలు అన్నమాట. ఇక కంపెనీ ఏకీకృత ఆదాయం



23శాతం వృద్ధితో 74 లక్షల కోట్ల వోన్లకు పెరిగి నట్లు కంపెనీ పేర్కొంది. అనుకూల మార్కెట్ పరిస్థితులు, ఓఎల్ఇడి ప్యానెల్స్ విక్రయాలు భారీ లాభాల ప్రకటనకు కారణమని శాంసంగ్ పేర్కొంది. దీంతోపాటు ఏఐ మీద పెట్టుబడులు పెరుగుతుండడంతో హై బ్యాండ్‌విడ్త్ మెమొరీ, సాలిడ్ స్టేట్ డ్రైవ్స్‌కు మంచి డిమాండ్ కూడా మెరుగైన త్రైమాసిక ఫలితాలకు కారణమని శాంసంగ్ తెలిపింది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 31:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. మారుతి సుజుకి, భారతీఎయిర్‌టెల్ వంటి షేర్ల అండతో సరికొత్త గరిష్టాల వద్ద స్థిరపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాలూ కలిసొచ్చాయి. బ్యాంకు ఆఫ్ జపాన్ వడ్డీరేట్లను పెంచగా, అమెరికా ఫెడ్ నిర్ణయాలు వెలువడనున్నాయి. సెన్సెక్స్ ఉదయం 81,655.90 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమై రోజంతా లాభాల్లోనే కొనసాగింది.



ఇంట్రాడేలో 81,828. 04 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరిన సూచి చివరికి 285.94 పాయింట్లు పెరిగి 81,741.34 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 93.85 పాయింట్లు పుంజుకొని 24,951.15 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.76గా ఉంది. ఎన్ఎస్ఇలో మారుతి సుజుకి, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, ఏసియన్ పెయింట్స్, ఎన్‌టిపిసి, ఎస్‌బిఐ లైఫ్, హిండాల్కో, అదానీ పోర్ట్స్, భారతీఎయిర్‌టెల్, హీరోమోటార్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, అదానీ ఎంటర్‌ప్రైజెస్, బజాజ్ ఆటో, ఐటిసి, సిప్లా, సన్‌ఫార్మా, టెక్ మహీంద్రా, ఒఎన్‌జిసి, టాటా స్టీల్, బిపిసిఎల్ వంటి కంపెనీల షేర్లు లాభాల్లో ముగిసాయి. బ్రిటానియా, డాక్టర్ రెడ్డీస్, అపోలో హాస్పిటల్స్, టాటా కన్స్యూమర్, రిలయన్స్ ఇండ స్ట్రీస్, గ్రాసిమ్ఇండియా, మహీంద్రాఅండ్‌మహీంద్రా, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్, బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎల్‌టిఐఎమ్, ఇండస్ ఇండ్ బ్యాంకు, విప్రో, టైటాన్ కంపెనీల షేర్లు నష్టాల్లో ముగిసాయి.

**ధర సవరింపు ప్రకటన**

బీడీల ఉత్పత్తి వ్యయం గణనీయంగా పెరగడం కారణంగా 01-08-2024 నుండి బీడీల రేట్లు సవరించక తప్పలేదని ఇందుమూలముగా తెలియజేస్తున్నాము. ఈ క్రింది విధంగా ఉంటాయి.

| బ్యాగ్ రేటు (46,000 బీడీలు) (23 బీడీలు X 20 = 460) (460 X 100 = 46,000) | రూ.50,000/- | |
|---|---|---|
| పరిమాణం | 920 బీడీలు | 460 బీడీలు |
| టోకు అమ్మకం రేటు | రూ.900/-* | రూ.450/-* |
| చిల్లర రేటు | రూ.1,000/-* | రూ.500/-* |
| 23 బీడీల కట్ట రేటు | రూ.25/-* | |

*28% GST కలుపుకొని

**మంగళూరు గణేష్ బీడీ వర్క్స్**
ప్రధాన కార్యాలయం, వినోబా రోడ్, మైసూర్ - 570 005
ఫోన్: 0821-2420241, 2427172
ఇ-మెయిల్: customercare@mgbw501.com

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.